



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM
నెల్లూరు fb.com/vaartha

PUBLISHED FROM NELLORE, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 332, పేజీలు : 10+4 వెల : 6.50



## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

విశ్వసనీయతకు అర్థం చెబుతూ, మానవత్వానికి ప్రతిరూపంగా.. పెన్షన్లను క్రమంగా రూ. 3,000ల వరకు పెంచుకుంటూ పోతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ.. అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములకు బాసటగా ప్రేమతో జగనన్న ప్రభుత్వం మరింత పెంచి ఇస్తున్న..



# వైఎస్సార్ పెన్షన్ కానుక

రంఛన్‌గా పెన్షన్




## ఇకపై ప్రతి నెలా రూ.3,000




### నెలకు పెన్షన్ (రూపాయల్లో)

| | గత పాలనలో.. | జగనన్న పాలనలో.. | | | |
|---|---|---|---|---|---|
| కాలం | 2014-19 | July-2019నుండి | Jan-2022నుండి | Jan-2023నుండి | Jan-2024నుండి |
| పెన్షన్ | రూ.1,000 | రూ.2,250 | రూ.2,500 | రూ.2,750 | రూ.3,000 |
| | అరకొర పెన్షన్ | చెప్పిన మాట మేరకు పెంచిన పెన్షన్ | చెప్పిన మాట మేరకు పెంచిన పెన్షన్ | చెప్పిన మాట మేరకు పెంచిన పెన్షన్ | చెప్పిన మాట మేరకు పెంచిన పెన్షన్ |
| | గత ప్రభుత్వంలో.. | జగనన్న ప్రభుత్వంలో.. | | | |

### పెన్షన్లపై నెలవారీ సగటు వ్యయం (రూ. కోట్లలో)

| | గత పాలనలో.. | జగనన్న పాలనలో.. | | | |
|---|---|---|---|---|---|
| కాలం | 2014-19 | July-2019నుండి | Jan-2022నుండి | Jan-2023నుండి | Jan-2024నుండి |
| వ్యయం | రూ. 400 కోట్లు | రూ.1,384 కోట్లు | రూ.1,570 కోట్లు | రూ.1,776 కోట్లు | రూ.1,968 కోట్లు |
| | అరకొర పెన్షన్లు | దాదాపు మూడున్నర రెట్లు పెంపు | దాదాపు నాలుగు రెట్లు పెంపు | దాదాపు నాలుగున్నర రెట్లు పెంపు | దాదాపు ఐదు రెట్లు పెంపు |
| | గత ప్రభుత్వంలో.. | జగనన్న ప్రభుత్వంలో.. | | | |

### పెన్షన్ లబ్ధిదారులు (లక్షల్లో)

| | గత పాలనలో.. | జగనన్న పాలనలో.. | | | |
|---|---|---|---|---|---|
| సంవత్సరం | 2014-19 | 2019 | 2022 | 2023 | 2024 |
| లబ్ధిదారులు | 39 లక్షలు | 52.17 లక్షలు | 62 లక్షలు | 64.45 లక్షలు | 66.34 లక్షలు |
| | అతి కొద్ది మందికి | అర్హులైన అందరికీ 100 % సంతృప్త స్థాయిలో.. | అర్హులైన అందరికీ 100 % సంతృప్త స్థాయిలో.. | అర్హులైన అందరికీ 100 % సంతృప్త స్థాయిలో.. | అర్హులైన అందరికీ 100 % సంతృప్త స్థాయిలో.. |
| | గత ప్రభుత్వంలో.. | జగనన్న ప్రభుత్వంలో.. | | | |

గత ప్రభుత్వం ఎన్నికలకు 2 నెలల ముందు వరకు కేవలం నెలకు రూ.1,000 చొప్పున ఎన్నికలకు 6 నెలల ముందు వరకు 39 లక్షల మందికి సగటున ఖర్చు చేసిన మొత్తం నెలకు రూ. 400 కోట్లు మాత్రమే.. 5 ఏళ్లలో (60 నెలల్లో) చేసిన వ్యయం కేవలం రూ. 27,687 కోట్లు

**ఇచ్చిన మాట ప్రకారం మనందరి ప్రభుత్వంలో నెలకు రూ. 3,000 చొప్పున 66.34 లక్షల మందికి నెలకు సగటున ఖర్చు చేస్తున్న మొత్తం రూ.1,968 కోట్లు.. గడచిన 55 నెలల్లో జగనన్న ప్రభుత్వం పెన్షన్లపై చేసిన ఖర్చు రూ. 83,526 కోట్లు..**

| గత పాలనలో.. | మన పాలనలో.. |
|---|---|
| • పెన్షన్ కోసం వృద్ధులు, వికలాంగులు చాంతాడంత క్యూలలో గంటల తరబడి వేచి ఉండే దుస్థితి.. | • మరి నేడు.. రాష్ట్ర వ్యాప్తంగా 2.60 లక్షల గ్రామ/వార్డు వాలంటీర్ల ద్వారా రంఛన్ గా ప్రతి నెలా 1వ తేదీ ప్రొద్దున్నే తలుపుతట్టి, గుడ్ మార్నింగ్ చెప్పి మరీ చిరునవ్వుతో లబ్ధిదారుల గడప వద్దనే పెన్షన్లు అందజేత.. అది ఆదివారమైనా, సెలవు రోజైనా సరే.. |
| • పెన్షన్ల మంజూరులో లంచాలు, వివక్ష.. వీలైనంత మందికి లబ్ధి ఎలా ఎగ్గొట్టాలా అన్న కుతంత్రాలు.. గ్రామానికి ఇంతమందికే లబ్ధి అనే కోటాలు, కోతలు.. ఎవరైనా చనిపోతేనే కొత్తవారికి అవకాశం.. తమ వర్గం, తమ పార్టీ, తమ వారికే పెన్షన్లు.. అందులోనూ జన్మభూమి కమిటీలకు లంచాలు ఇస్తేనే.. వృద్ధులు, వికలాంగులు అన్న కనికరం కూడా లేకుండా వారి పెన్షన్లలో వాటా కొట్టేసిన వైనం.. | • నేడు కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా లంచాలు, వివక్ష, ఆశ్రిత పక్షపాతానికి తావు లేకుండా అర్హులందరికీ సంతృప్త స్థాయిలో పెన్షన్ల మంజూరు.. అర్హులై ఉండి ఒకవేళ ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశాన్ని కూడా ఇస్తూ, ప్రతి ఏటా జూన్, డిసెంబర్ లలో బై యాన్యువల్ శాంక్షన్స్‌తో లబ్ధి అందజేత.. పెన్షన్ల మంజూరు కోసం మధ్య దళారీలు, పైరవీకారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.. ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పని లేదు. గ్రామ/ వార్డు సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాలు ప్రదర్శించి మరీ, సోషల్ ఆడిట్ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక.. అవ్వాతాతలు, అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు చేదోడు వాదోడుగా వాలంటీర్, సచివాలయ సిబ్బంది సేవలు..! లబ్ధిదారుల ఆత్మాభిమానం నిలబడేలా..!! |
| • 2014 -19 మధ్య వృద్ధాప్య, వితంతు మరియు ఒంటరి మహిళల పెన్షన్ కేటగిరిలో ఒక్కో లబ్ధిదారుడు పొందిన మొత్తం రూ. 58,000.. | • వృద్ధాప్య, వితంతు మరియు ఒంటరి మహిళల పెన్షన్ కేటగిరిలో ఒక్కో లబ్ధిదారునికి 2019-24 మధ్య అందించిన, అందిస్తున్న మొత్తం రూ.1,47,500.. గతం కంటే ఇది రూ. 89,500 అదనం.. |
| • దివ్యాంగుల పెన్షన్ అందుకున్న ఒక్కో లబ్ధిదారుడికి 5 ఏళ్లలో అందిన లబ్ధి కేవలం రూ. 58,500.. | • దివ్యాంగుల పెన్షన్ అందుకున్న ఒక్కో లబ్ధిదారునికి 2019-24 మధ్య అందించిన, అందిస్తున్న లబ్ధి రూ.1,82,000.. గతం కంటే ఇది రూ. 1,23,500 అదనం.. |




డా॥ ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నెల్లూరు fb.com/vaartha
PUBLISHED FROM NELLORE, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
1-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 332, పేజీలు : 10+4 వెల : 6.50

పిఎస్ఎల్‌వి సి-58కు మొదలైన కౌంటడౌన్ 5లో

వేర్పాటువాద సంస్థ తెహ్రీక్-ఇ-హురియత్‌పై వేటు



## 2024 శుభాకాంక్షలు

కొత్త సంవత్సరం 2024 సందర్భంగా 'వార్త' పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్



సిడ్నీలో కొత్త సంవత్సర వేడుకల దృశ్యం

# వెలుగులు చిమ్ముతూ నవోదయం

## ప్రపంచ వ్యాప్తంగా అంబరాన్నంటిన కొత్త సంవత్సర సంబరాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** కొత్తసంవత్సరానికి స్వాగతం పలుకుతున్నామంటే ప్రజలందరిలోను ఎంతో ఉత్సాహం నెలకొంటుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు, యువత, చిన్నారులు అన్ని వర్గాల్లోను కొత్తసంవత్సరజోష్ రగులుతుంది. కొత్తకొత్త ఆశలతోప్రపంచ మానవాళి మొత్తం 2024 సంవంత్సరంలోనికి ప్రవేశించింది. గతసంవత్సర అనుభవాలను నెమరువేసుకుంటూ కొత్త సంవత్సరంలో మరింతగా ముందుకు కదిలివెళ్లాలన్న లక్ష్యాలతో యువత, మహిళ, అన్ని వర్గాలు కొత్తసంవత్సర వేడుకల్లో పాలుపంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా యువత, చిన్నారులు అన్నివర్గాలుకొత్త సంవత్సర జోష్‌లో నిండిపోయారు. మొట్టమొదటిసారిగా పసిఫిక్ దీవుల్లోని న్యూజిలాండ్‌కుసమీపంలోనే ఉన్న కిరిబాటి దీవుల్లోప్రారంభం అయినప్పటికీ న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో కొత్త సంవత్సర సంబరాలు అంబరాన్ని తాకాయి.ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, యూరోప్ దేశాల్లో అన్ని చోట్లా కొత్తసంవత్సర సంబరాలు ఆకాశాన్ని అంటాయి. క్రాకర్స్ పేల్చి కొందరు, మిఠాయిలు, చాక్లెట్లు పంచుకుంటూ మరికొందరు వీధుల్లోకి వచ్చి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజలందరూ వీధుల్లోకి వచ్చి ఒకరినొకరు పలకరించుకునినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాంటిది భారత్‌కంటే ≫7

# అన్ని ప్రధాన నగరాల్లో హెల్త్ హబ్‌లు



## ● ఆస్పత్రులలో ఆధునిక వైద్య సేవలు ● హెల్త్ హబ్‌లలో 100 పడకల ఆస్పత్రులు నిర్మించేవారికి 5 ఎకరాల భూమి ఉచితం ● అంకాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ ఆస్పత్రుల ఏర్పాటుకు సహకారం: సిఎం జగన్

**విజయవాడ, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని హెల్త్ హబ్‌లో 100పడకల ఆస్పత్రులు నిర్మించే వారికి ఉచితంగా 5 ఎకరాల భూమి ఉచితంగా అందిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావాలన్న ఉద్దేశంతో రాష్ట్రంలో 16 హెల్త్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కనీసం రూ.100కోట్లు పెట్టుబడితో 100 పడకల మల్టీ/సూపర్ స్పెషాలిటి ఆస్పత్రిని 3 ఏళ్లలో పూర్తి చేసే విధంగా ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చే వారికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. ప్రభుత్వం తరపున మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 5 ఎకరాలు వరకు భూమిని ఉచితంగా మార్గదర్శక పద్ధతిలో కేటాయిస్తామన్నారు. వైద్య ఆరోగ్యరంగంపై సిఎం జగన్ అధికారుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నారు.ఈ క్రమంలో గ్రామీణ స్థాయిలో తీసుకుని వచ్చిన వైద్య సేవలతో పాటు అన్ని నగరాల్లో అందుబాటులోకి హెల్త్ క్లబ్బులఏర్పాటుకు సంబంధించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంలో సిఎం జగన్ ఇకపై ఆధునీక వైద్యం,సూపర్ స్పెషాలిటీ సేవల కోసం ఇక జిల్లా,రాష్ట్రం దాటి పోనవసరంలేదన్నారు.
క్యాన్సర్,గుండె సంబంధిత చికిత్సలు,నెఫ్రాలాజీ, యురాలజీ, ఆర్థోపెడిక్ చికిత్సలతో సహా అన్ని ఇతర వ్యాధులకు సూపార్ స్పెషాలిటీ వైద్య చికిత్సలు మన రాష్ట్రంలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుదారులకు 50శాతం బెడ్లు కేటాయించడం ద్వారా అంకాలజీ, కార్డియాలజీ, న్యూరాలాజీ వంటి ప్రత్యేక వైద్య సేవలు ఇంటి దగ్గరల్లో లభ్యమగుతాయన్నారు. అవినీతి నిరోధానికి తీసుకున్న చర్యలపై 14400 కాల్ సెంటర్, కేబినెట్ సబ్‌కమిటీ నివేదిక, ఐఐఎమ్ అహ్మదాబాద్ నివేదిక, రివర్స్‌టెండరింగ్, జ్యుడీషియల్ ప్రివ్యూ తదతర అంశాలపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు.అవినీతికి సంబంధించిన అంశాలపై గత ఏడాది నవంబర్‌లో 14400 కాల్‌సెంటర్‌ను ప్రారంభించగా ఇప్పటి వరకు 44,999 కాల్స్ వచ్చాయని ముఖ్యమంత్రి జగన్‌కు ఎసిబి అధికారులు వివరించారు. ఇందులో అవినీతికి సంబంధించిన అంశాలు 2000 వరకు ఉండగా వీటిలో 1900లకు పైగా అంశాలను పరిష్కరించామన్నారు. 200 కాల్స్ విషయంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. 35 కాల్స్ పెండింగ్‌లో ఉన్నాయని ఎసిబి అధి ≫7

## వికసిత్ భారత్ స్ఫూర్తితో

# కొత్త యేడాదిలోకి..



23లో సాధించిన విజయాలు అనేకం..
మహిళా బిల్లు ఆమోదించాం..
జి-20ని ఘనంగా నిర్వహించాం..
'చంద్రయానం' చేశాం..
మన్ కి బాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** భారత్ ఈ యేడాదికాలంలో ఎన్నో ఘనతలు సాధించిందని, 2023లో దేశప్రజల్లో వికసిత్ భారత్ స్ఫూర్తి రగిలిందనిప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఈ ఏడాదిచిట్టచివరి మన్‌కీబాత్‌లో దేశప్రజలనుద్దేశించి ఆకాశవాణి ప్రసంగంచేసారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మహిళా బిల్లుకు ఈ యేడాదిలోనే ఆమోదంలభించిందని, భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అన్నారు. దీనిపై దేశప్రజలు సంతోషం వ్యక్తంచేస్తూ లేఖలు రాస్తున్నారని గుర్తుచేసారు. ప్రతిష్టాత్మక జి20 సదస్సును విజయవంతంగా నిర్వహించామని ప్రస్తుతం భారత్‌లోని ప్రతి ప్రాంతం ఎంతో ఆత్మవిశ్వాసంతో నండి ఉందని అన్నారు. దేశప్రజల్లో వికాస, స్వయం సమృద్ధి భారత్‌స్ఫూర్తి రగిలిందని చెప్పారు. 2024లోనూ దాన్ని కొనసాగించాలని పిలుపుని ≫7



## 16వ ఆర్థికసంఘం చైర్మన్‌గా

# పనగారియా

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** నీతి ఆయోగ్ మాజీ వైస్‌ఛైర్మన్ అరవింద్ పనగారియాను 16వ ఆర్థికసంఘం ఛైర్మన్‌గా కేంద్రం నియమించింది. ఆయనతోపాటు రిత్విక్‌రంజనం పాండేను కమిషన్ కార్యదర్శిగా నియమించింది. 16వ ఆర్థికసంఘం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలోని కేంద్ర కేబినెట్ గతనెలలో ఆమోదించింది. ఐదేళ్లకాలానికి అంటే 2026-27నుంచి 2030-31వరకూ ఉన్న కాలానికి సంబంధించిననివేదికను 2025 అక్టోబరు 31వ తేదీలోగా రాష్ట్రపతికి కమిషన్ అందచేయాల్సి ఉంటుంది. కేంద్రం రాష్ట్రాలమధ్య పనున్నల పంపిణీ, ఆదాయం పెంపుదలకు సంబంధించిన చర్యలను ఆర్థిక సంఘం సూచిస్తుంది. ఫైనాన్సింగ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కోసం ప్రస్తుతం ఉన్న ఏర్పాట్లపై కూడా సమీక్ష జరుపుతుంది. కేంద్ర రాష్ట్ర ఆర్థికసంబంధాలపై సలహాలు ఇచ్చే రాజ్యాంగ వనయవస్థగా ఫైనాన్స్ కమిషన్ ఉంటుంది. కాగాప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో ≫7

## పవన్‌కు రాష్ట్రంలో

# ఓటు హక్కేలేదు..

### సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన ఆయనకు ఏం ఉంది?

### పేదలకు చంద్రబాబు చేసిందేమిటి?: మంత్రి జోగి రమేశ్



**విజయవాడ,డిసెంబరు 31, ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఆంధ్రప్రదేశ్‌లో ఓటు హక్కేలేదని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్ ఆరోపించారు. పవన్‌ను చూస్తుంటే ఆయనకు ఏ సంక్షేమ కార్యక్రమంపై అవగాహన లేదన్నారు.చంద్రబాబు,ఆ పార్టీ నేతలు ఫీడ్ చేస్తే తాను చేసే ఆరోపణలో నిజం ఉంది లేనిది తెలుసుకోరన్నారు.తన అయిదేళ్ల పాలనలో పేదలకు గజం భూమికూడా ఇచ్చిన చరిత్ర చంద్రబాబుకు లేదన్నారు.సిఎం జగన్ 32లక్ష మంది పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చారు.15లక్షల ఇళ్లు జగనన్న కాలనీలో ఇచ్చారన్నారు.ఇవి ఏమీ పట్టవన్నారు, ఆయనకు రాష్ట్రంలో ఆధార్ కూడా లేదన్నారు. చంద్రబాబుకు ఆయన తాబేదారుగా పనిచేస్తున్నారంటూ మండిపడ్డారు. అభివృద్ధి కార్యక్రమాలపై పవన్‌కు కనీస జ్ఞానం కూడా లేదని, అందుకే ప్రధానికి లేఖ రాశారని చెప్పారు. ఈమేరకు మంత్రి జోగి రమేశ్ ఆదివారం తాడేపల్లిలోని వైఎస్సార్సీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎపిలో జరిగిన అభివృద్ధి దేశంలోని మరే రాష్ట్రంలోనూ జరగలేదని మంత్రి జోగి రమేశ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మందికి పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చినా చంద్రబాబుకు, పవన్ కల్యాణ్‌కు కనిపించలేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు కోసం పవన్ ఏ గడ్డయినా తింటారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అక్కాచెల్లెమ్మల సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం తమదని, 21 లక్షల మందికి ఇళ్లు కట్టించి ఇస్తున్నామని చెప్పారు. పవన్‌కు బుర్ర లేదని, కనీస జ్ఞానం లేదని మండిపడ్డారు. అదే ఉండుంటే స్కిల్ డెవలప్ మెంట్ స్కాంపై ప్రధానికి లేఖ రాసేవాడాని మంత్రి జోగి రమేశ్‌చెప్పారు. పద్నాలుగేళ్ల పాలనలో చంద్రబాబు ఏం చేశారో ప్రశ్నించావా అంటూ నిలదీశారు.



## రాష్ట్ర దశ, దిశ మార్చే సమగ్ర మేనిఫెస్టో

# త్వరలో వెల్లడి

### - చంద్రబాబు నాయుడు

**అమరావతి, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు ప్రజలకు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఆశతో, కొత్త సంకల్పంతో, కొత్త విశ్వాసంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదామని పేర్కొన్నారు. గతించిన కాలం దుర్భరంగా ఉన్నపుడు ఆ చేదు జ్ఞపకాలు త్వరగా మరచిపోవాలని, అలాంటి రోజులు మళ్లీ వెంటాడకుండా జాగ్రత్త పడాలని, మంచి ర్జోఉల కోసం మంచి నిర్ణయాలు తీసుకోవాలని నూతన సంవత్సర ఆరంభంలో సంకల్పిస్తామ న్నారు.. నాలుగున్నరేళ్ల నరకానికి పరాకాష్ట 2023లో ప్రత్యక్షంగా అనుభవించామని, భరించామని తెలిపారు. 'ఒక్క అవకాశం' అని ప్రాధేయపడితే నమ్మి, అర్హతలేని వారిని అందలమెక్కిస్తే జరిగిన నష్టాన్ని మనమందరం కళ్లారాచూశామని, అందుకే ఒక కొత్త ఆశతో, కొత్త సంకల్పంతో కొత్త ≫7

# భారీగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు

### రాష్ట్రంలో యేటేటా పెరుగుతున్న ఉద్యోగాల కల్పన

### ఎంఎస్ఎంఇల ద్వారా 12.29 లక్షల మందికి ఉపాధి

### కేంద్ర మంత్రి భానుప్రతాప్ సింగ్ వర్మ

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి కల్పించే సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ) ఏర్పాటుకు సిఎం వైఎస్ జగన్ తీసుకున్న చర్యలు కార్యాచరణలో మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ఎంఎస్ఎంఇల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగాల కల్పన ఏటేటా భారీగా పెరుగుతోందని కేంద్ర ఎంఎస్ఎంఇల శాఖ సహాయ మంత్రి భానుప్రతాప్ సింగ్‌వర్మ ఇటీవల రాజ్యసభలో వెల్లడించారు. 2021-22వ ఆర్థిక సంవత్సరంలో ఎపిలో ఎంఎస్ఎంఇల ద్వారా 12,29,335 మందికి ఉద్యోగాలను కల్పించగా. 2022-23లో ఏకంగా 27,27,273 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు కేంద్ర మంత్రి భానుప్రతాప్‌సింగ్ తెలిపారు. ఎంఎస్ఎంఇల ద్వారా అత్యధిక ఉద్యోగాల కల్పనలో దేశంలోనే ఎపి 7వ స్థానంలో నిలిచిందని ఆయన వెల్లడించారు. వైఎస్ జగన్ పాలనలోని ఈ నాలుగున్న రేళ్లలో రాష్ట్రంలో కొత్తగా 5.06 లక్షల ఎంఎస్ఎంఇలు ఏర్పాటయ్యాయి. గత చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రంలో 1,93,530 ఎంఎస్ఎంఇలు మాత్రమే ఉన్నాయి. ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఈ సంఖ్య 6,99,881కు పెరిగిందని కేంద్ర మంత్రి భానుప్రతాప్‌సింగ్ తెలిపారు. దేశంలో 2021-22లో 6,222 ఎంఎస్ఎంఇలు మూతపడగా. ఎపిలో 113 మాత్రమే మూతపడ్డాయని చెప్పారు. 2022-23లో దేశంలో 13,290 ఎంఎస్ఎంఇలు మూతపడగా ఎపిలో 261 మాత్రమే మూతపడ్డాయని వివరించారు. కోవిడ్ కష్ట సమయంలో సైతం ఎంఎస్ఎంఇల కార్యకలాపాలు నిలిచిపోకుండా సిఎం జగన్ రీస్టార్ట్ ప్యాకేజీ, వైఎస్సార్ నవోదయం తదితర పథకాలతో చేదోడువాదోడుగా నిలిచారు. అలాగే చంద్రబాబు హయాంలో ఎంఎస్ఎంఇలు, స్పిన్నింగ్ మిల్లులకు ప్రోత్సాహకాలు విడుదల చేయకుండా బకాయి పెట్టిన రూ.1,588 కోట్లను కూడా సిఎం జగన్ చెల్లించారు. మరో రూ.2,087 కోట్ల ప్రోత్సాహకాలనూ విడుదల చేశారు. సిఎం జగన్ అందిస్తున్న ప్రోత్సాహంతో భారీగా ఎంఎస్ఎంఇలు ఏర్పాటవుతున్నాయి. స్థానికులకు భారీగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయి.

## బాలకృష్ణ గుడివాడనుంచి పోటీ?

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణను గుడివాడ నుంచి బరిలోకి దించాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. నిత్యం చంద్రబాబుపై విరుచుకుపడే కొడాలి నానిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఓడించి తీరాలని ఆ పార్టీ కృతనిశ్చయంతో ఉంది. ఈ నేపథ్యంలోనే కొడాలి నానిపై బాలకృష్ణను పోటీకి దించుతారని తెలుస్తోంది. అయితే గుడివాడ ఎన్టీఆర్ కుటుంబానికి అచ్చి వచ్చిన నియోజకవర్గం 2009 నాటికి ముందు పరిస్థితి. గుడివాడ ముదినేపల్లి నియోజకవర్గాలు విలీనం కావడంతో గుడివాడలో సామాజిక వర్గ సమీకరణలు పూర్తిగా మారాయి.ఆ పరిస్థితే ఇప్పటి వరకు నానికి కలిసివస్తోంది.ఆయన తన సొంత సామాజిక వర్గంతో పాటు అక్కడి మేజార్టీ సామాజికవర్గాలో నాని గుర్తింపు ఉంది. ఇక్కడి పరిస్థితులను తట్టుకుని నిలబడాలంటే బాలకృష్ణే నానికి సరైన పోటీ అని భావిస్తున్నారు.

# ఆశల పల్లకిలో పార్టీల నేతలు



### ఎన్నికల్లో తలపడేందుకు పోటాపోటీగా యత్నాలు


### పలు స్థానాల్లో టిక్కెట్లపై వీడని టెన్షన్

### కొత్త సంవత్సరం 2024పై గంపెడు ఆశలు

**అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో :**2023 సంవత్సరంకు గుడ్‌బాయ్ 2024 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నేతల్లో ముఖ్యంగా నేతలు, అభ్యర్థులు ఆశల పల్లకిలో తేలియాడుతున్నారు. టికెట్లు సంపాదించుకుని ఎన్నికల గోదాములో దిగేందుకు నువ్వా నేనా అంటూ తలపడేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా వైసీపీ, టిడిపి పార్టీల్లో టికెట్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. కొత్త సంవత్సరంలో తమకు కలిసి రావాలని టికెట్లు సాధించుకుని ఎన్నికల్లో విజయం సాధించుకుని అభ్యర్థులు కొత్త సంవత్సరంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఎవరి ఆశలు ఏ మేరకు నెరవేరుతాయో.. ప్రజా నిర్ణయం.. ఆయా పార్టీల అభ్యర్థుల ఎంపికపై ఆధారపడి ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలతరుపున ప్రధానంగా టికెట్లు ఆశిస్తున్నవారు, టికెట్లు ఖరారైనవారి వివరాలను పరిశీలిద్దాం..
అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ విషయానికి వస్తే తాడిపత్రి శాసనసభ స్థానానికి టిడిపి టికెట్టు నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి దాదాపు ఖరారైనట్లే. గుంతకల్లు శాసనసభ స్థానానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈస్థానంలో టిడిపి నాయకులు ≫7

## నవ వసంతంపై సంతకం చేద్దాం

### - లోకేష్ ట్వీట్



**అమరావతి, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** నవ వసంతంపై జన సంతకం చేద్దామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు..రాష్ట్ర ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ ఆదివారం సాయంత్రం ఆయన ట్వీట్ చేశారు. నవశకం వైపు నడుదానదమని, 2023కి వీడ్కోలు గతం కాదు గుణపాఠం అని పేర్కొంటూ, 2024కి స్వాగతం అని పేర్కొన్నారు. కొత్త ఏడాది అందరి జీవితాల్లో ఆయురారోగ్య ఆనందాలు నింపాలని ఆకాంక్షిస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.

అత్యాశ దుర్గుణమే అయినప్పటికీ తరచుగా అది గొప్పతనానికి దోహదం చేస్తుంది.

-జోసెఫ్ కన్రాడ్

# ట్రంప్‌కు అన్నీ అడ్డంకులే..!

ఎన్నికల్లో ఘోరపరాభవం తర్వాత అగ్రరాజ్యం మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మళ్లీ అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్నారు.అయితే ఆయనకు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి.చివరకు న్యాయశాఖ నుంచి కూడా డొనాల్డ్ ట్రంప్‌కు కళ్లెంపడుతోంది. ప్రాథమిక బ్యాలట్‌ల నుంచి కూడా ట్రంప్ పోటీ చేసేందుకు వీలులేకుండా అడ్డంకులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ అధ్యక్ష ఎన్నికల ప్రాథమికస్థాయి బాలట్ నుంచే ట్రంప్‌ను తప్పిస్తున్నట్లు ప్రకటించడంతో ఇపుడు ఆయనకు ఎన్నికల్లో పోటీచేసేందుకు అన్ని అడ్డంకులు అధిగమించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయనే చెప్పాలి. అధికారంలో ఉన్నపుడు ఆయన చూపించిన దుందుడుకు తనం, కొన్ని దేశాలపట్ల వ్యవహరించిన తీరు, మరికొన్ని దేశాల్లో మొహరించిన సంకీర్ణ సేనలన్నింటినీ ఉపసంహరింప చేసుకోవడం వల్ల ప్రపంచ దేశాల్లో అగ్రరాజ్యం పట్ల చులకనభావం ఏర్పడిందనేది అమెరికా చట్టసభల ప్రతినిధుల ప్రధాన భావనగా ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే వచ్చే ఎన్నికల్లో మళ్లీ తానే పోటీ చేస్తానని, రిపబ్లికన్ అభ్యర్థిగా కూడా తానే పోటీ చేస్తానంటూ ట్రంప్ మళ్లీ తెరపైకి రావడం వెనువెంటనే ఆయనపై ఈ నిర్ణయాన్ని ప్రకటించడంతో ఆయన ఇప్పుడు పూర్తి నిరాశకు లోనయ్యారనే చెప్పాలి. రాజ్యాంగంలోని 14వ సవరణ సెక్షన్ మూడు ప్రకారం ప్రాథమిక స్థాయి బ్యాలట్ నుంచే ట్రంప్ అనర్హుడని తేల్చారు. అయితే పురాతన కాలంనాటి చట్టాన్ని అనుసరించి ట్రంప్ ఎన్నికల్లో పోటీచేసేందుకు వీలులేదన్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థిస్తుందా అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చ. అమెరికా సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇపుడు ట్రంప్ భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నది నిర్వివాదాంశం. రిపబ్లికన్లలోనే అత్యధికశాతం ట్రంప్‌ను వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ట్రంప్ హయాంలో జాతివివక్ష ఆందోళనలు, క్యాపిటల్ హిల్స్‌పై దాడులు విధ్వంసం వంటివాటితోపాటు బైడెన్ కుమారుడు హంటర్‌బైడెన్‌పై విచారణకు మిత్రదేశంపై ఒత్తిళ్లు తీసుకురావడం, పలుమార్లు అభిశంసన తీర్మానాలను ఎదుర్కోనడం వంటివి ఇప్పుడు ఎన్నికల్లో పోటీచేసేందుకు ట్రంప్‌కు ప్రతిబంధకాలుగా మారాయనే చెప్పాలి. ప్రత్యేకించి క్యాపిటల్ హిల్స్‌పై దాడికేసుకు సంబంధించి ఆయన రాజ్యాంగంలోని సెక్షన్ మూడును అతిక్రమించారన్న అభియోగాలు ఎదుర్కొంటున్నారు. అదే ఆయన మళ్లీ శ్వేతసౌధం అధిపతి అయ్యేందుకు అడ్డంకిగా మారింది. అమెరికా చరిత్రలోనే ఎవ్వరికీ ఇలాంటి నిర్ణయం ఎదురుకాలేదు. అధ్యక్ష అభ్యర్థిని ఎన్నికల్లో పోటీచేయకుండా సెక్షన్ మూడును ఉపయోగించడం అనేది ఎప్పుడూ జరగలేదు. ఇపుడు ట్రంప్ తరపున న్యాయవాదులు కూడా ఇదే ప్రస్తావించి సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అమెరికా చరిత్రలో మాజీ అధ్యక్షుడు మళ్లీ ఎన్నికల్లో పోటీచేయకుండా ఉండేందుకు రాజ్యాంగంలోని 14వ సవరణలోని సెక్షన్3ను ఎప్పుడూ ప్రయోగించలేదని చెపుతున్నారు. గత ఎన్నికల్లో మైనే ప్రాంతం నుంచి ట్రంప్‌కు మెజార్టీ లభించింది. కొలరాడోలో మాత్రం 13 పర్సంటేజి పాయింట్లు నష్టపోయారు. ఏది ఎలా ఉన్నా దేశవ్యాప్తంగా ట్రంప్‌కు వ్యతిరేకంగా కొన్ని డజ్జ వ్యాజ్యాలు దాఖలయ్యాయి. సెక్షన్3 కింద ఆయన్ను తొలగించాలన్న డిమాండ్లే ఎక్కువ వినిపించాయి. వాస్తవానికి ఈ క్లాజును 1868లోనే చేర్చారు. ఓటమి చెందిన అభ్యర్థులు మళ్లీ వారి వారి స్థానాలకు పోటీచేసేందుకు ఈ సవరణ వెసులుబాటు కల్పిస్తోంది. అయితే క్యాపిటల్ హిల్స్‌పై దాడి తర్వాత ఈ సెక్షన్ మళ్లీ తెరపైకి వచ్చింది. దీనికితోడు కొలరాడో సుప్రీంకోర్టు డొనాల్డ్‌ట్రంప్ మరోసారి శ్వేతసౌధం పదవి చేపట్టేందుకు అనర్హుడని తేల్చిచెప్పింది. ఆ తర్వాత ఇపుడు మైనే డెమొక్రటిక్ సెక్రటరీ అదేరీతిలో తీర్పుచెప్పారు. ఈ రెండింటితోనే ఇపుడు ట్రంప్ తన భవిష్యత్తు నిర్ణయించుకునేందుకు సుప్రీంకోర్టులో దావా వేసారు. దీని ప్రకారం ప్రస్తుతం ఈ రెండు ఉత్తర్వులు కూడా పెండింగ్‌లో ఉన్నట్లేనని చెప్పుకోవాలి. ఒకవేళ సుప్రీంకోర్టు ఈ కోర్టు తీర్పులనే సమర్థించినట్లయితే ట్రంప్ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హుడవుతారు. దీనికితోడు శతాధిక వర్ష పార్టీ అయిన రిపబ్లిక్ పార్టీ కూడా ట్రంప్ అభ్యర్థిత్వాన్ని పరిగణనలోనికి తీసుకోవడంలేదు. అయితే కోర్టు ఉత్తర్వులు లేకుండా ఏ రాష్ట్రాలనుంచయినా సరే ట్రంప్ ప్రాథమికస్థాయి బ్యాలట్ నుంచి తొలగించడానికి డెమొక్రటిక్ సెక్రటరీలకు అధికారాలు లేవు. ఇప్పుడు అదే అస్త్రంగా మలుచుకుని సుప్రీంలో ట్రంప్ పోరాటం చేస్తున్నారు. ఇప్పుడు ట్రంప్ తరపు న్యాయవాదులు సుప్రీంలో అధ్యక్షపదవి అభ్యర్థికి సెక్షన్3 అమలు కాదన్న వాదననే వినిపిస్తున్నారు. ఒకవేళ అన్వయింపచేస్తే అది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని చెపుతున్నారు. ఈ వాదన అంతా విచారణ కొలిక్కివచ్చేసరికి సుదీర్ఘ కాలవ్యవధిని తీసుకుంటుంది. అలాగే క్యాపిటల్ హిల్స్‌పై దాడి అన్న కేసులో ట్రంప్‌ను చేర్చినా రాజ్యాంగంలోని సెక్షన్ 3కిందకు రాదని చెపుతున్నారు. ప్రభుత్వం తరపున ప్రతినిధులు మాత్రం ట్రంప్ రెచ్చగొట్టడంవల్లనే క్యాపిటల్ హిల్స్‌పై దాడి జరిగిందన్న వాదననుతెచ్చారు. ఇప్పుడు ఒక్క కేసుతోనే ట్రంప్ రాజకీయ భవిష్యత్తు నిర్ధారణ అవుతుంది. మొత్తంగా పరికిస్తే అమెరికా చరిత్రలోనే ఒక మాజీ అధ్యక్షుడు మళ్లీ పోటీచేయకుండా ఉండేందుకు రాజ్యాంగంలోని ప్రత్యేక అధికరణాన్ని ప్రయోగించడం మొట్టమొదటిసారి అని చెప్పవచ్చు. సుప్రీం తీర్పు ట్రంప్‌కు ప్రతికూలం అయితే ఇక ఇక్కడితో ట్రంప్ రాజకీయ శకం ముగిసినట్లేనని చెప్పకతప్పదు.

అదృష్టం నుదుట లేదు మానవుడు చేసే కృషిలోనే ఉంది.



ఆస్కార్‌వైల్డ్

అధికారం నిలుపుకోలేని వారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యంకాదు.



జెఫర్‌సన్

# ప్రజావాక్కు



### ఇంత వివక్షా?

తెలంగాణలో ఉపాధ్యాయుల బదలీలు పదోన్నతులు ఊరించి ఊరించి ఎనిమిదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రారంభించారు.గెజిటెడ్‌హెడ్‌మాస్టర్‌ల బదలీలు పూర్తి చేసి పదోన్నతుల వరకు వచ్చేసరికి ప్రతిష్టంభన ఏర్పడింది. ప్రభుత్వ విభాగంలో జీహెచ్‌ఎమ్ ప్రమోషన్లు రెండు మల్టీజోన్‌లలో పూర్తిచేశారు. రెండో మల్టీ జోన్‌లో కోర్టుకేసు నెపంతో పక్కకు పెట్టారు.ఈలోపు పాత ప్రభుత్వం పోయి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కానీ రెండో మల్టీజోన్‌లో స్థానిక సంస్థల హైస్కూళ్లలో ఇంతవరకు ప్రమోషన్లు ఇవ్వలేదు. ఈ చర్య రెండో మల్టీజోన్‌లోని పాఠశాలల పట్ల, ఉపాధ్యాయుల పట్లవివక్ష చూపుతున్నారు. ఒకేరాష్ట్రంలో ఒకజోన్ వారికి ప్రమోషన్ ఇచ్చివేరొకజోన్ వారికి ఇవ్వకపోవడం రాజ్యాంగం కల్పించిన అవకాశాలను నిరాకరించడమే అవుతుంది.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

### త్వరగా పూర్తి చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్క,సారక్క మహా జాతర రెండు సంవత్సరాలకి ఒకసారి అంగరంగవైభవంగా జరుగుతుంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు.మన రాష్ట్రంలో జరిగే అతిపెద్ద జాతర మేడారం. అయితే మేడారం జాతరకి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం 75కోట్ల రూపాయలను కేటాయించింది. అయితే ఈ జాతర ప్రారంభం కావడానికి ఇంకా 55 రోజులు మాత్రమే ఉంది. కానీ ఇంకా పనులు ముందుకు సాగడం లేదు. రహదారుల నిర్మాణం, విద్యుత్ సౌకర్యాలు, మంచినీటి వసతుల పనులు పూర్తి కావాల్సి ఉంది.

-కె.శ్రావణ్,హైదరాబాద్

### ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు నిర్మూలించాలి

ఇటీవల కాలంలో ప్రపంచంలో ముఖ్యంగా మనదేశంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వలన పర్యావరణం దెబ్బతింటుంది. ప్లాస్టిక్‌కవర్లు, బాటిల్స్ వలన కలుషితం అయ్యే అవకాశం ఉంది. ప్లాస్టిక్ కవర్లలో తినుబండారాలు మిగిల్చి పారేయడం వలన అవి పశువులుతిని చనిపోతున్నాయి. అవిఅలాగే పేరుకొనిపోయి పర్యావరణం దెబ్బతింటుంది. కావునా ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, మునగాల, సూసూర్యాపేటజిల్లా

### అమలు చేయాలి

వివిధ నేరాలు చేసి కారాగారాల్లో శిక్షను అనుభవిస్తోన్న ఖైదీల పరిస్థితి ప్రస్తుతం చాలా దయనీయంగా మారింది.వీరికి కూడా బయట ఉంటున్న అందరిలాగే హక్కులు ఉంటాయి. కానీ ఇవేవి జైళ్లశాఖ అధికారులను పట్టించుకోవడం లేదు. ధనికులైన ఖైదీల అవసరాల విషయంలో అధికారులు వారికి అనుకూలంగా ఉంటూ, సాధారణ ఖైదీల విషయంలో అవమానీయంగా వ్యవహరిస్తున్నారని, అలాగే వీరికి ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు సరైన వైద్యం అందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.భారత న్యాయ కమిషన్ ఈవిధమైన పరిస్థితులను మెరుగుపరిచేందుకు2017వ సంవత్సరంలో పలు సూచనలను చేసింది. పోలీసు అధికారులు అనవసరంగా వ్యక్తులను అరెస్ట్ చేయరాదని,మేజిస్ట్రేట్లు, ప్రాథమిక విచారణ జరపకుండా రిమాండ్ విధించరాదని పేర్కొంది.కానీ ఇవేవి మనదేశంలో ఉన్న జైళ్లల్లో అమలు కావడం లేదు.ఖైదీల భద్రత విషయంలో, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి. అలాగే వీరు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంలో ఉపాధి కల్పించే అంశాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వడం, దూరవిద్య విధానంలో విద్యార్హతలు సాధించేలా ప్రోత్సహించడం జైలు అధికారుల బాధ్యత.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### ఉద్యమ కేసులు

మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో 250 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు ప్రకటించడం చాలా సంతోషకరం. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉద్యమకారుడిపై నమోదు అయిన కేసుల వివరాలు, బైండ్ ఓవర్ కేసులు. రైల్వే కేసులు, కోర్టు కేసులు, జైల్ బరో కేసుల వివరాలను ఉద్యమకారుల వివరాలను ప్రతి పోలీస్ స్టేషన్ ద్వారా ప్రభుత్వం సేకరించి వారికి న్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### విమర్శలు తగవు

అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పినవన్నీ చేయడం, ఇచ్చిన హామీలు నెరవేర్చటం ఎవరికి సాధ్యంకాదు.అందుకు సమయం పడుతుంది.ఆ తరువాత విమర్శలు చేయాలి.ప్రభుత్వాన్ని నిలదీయాలి.కాని అలా ఎప్పుడూ జరగడం లేదు. ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన పార్టీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

--ఎన్.శర్మ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# ఊహకందని భారత్ 2024 రాజకీయ చిత్రపటం

**ఇండియాలోని ఓటర్లు ఎక్కువగా ఆడవారికి కష్టకాలంలో సానుభూతి చూపిస్తారు. అలాంటి సానుభూతే రానున్నఎన్నికల్లో ఓటర్లు ప్రియాంకకు చూపిస్తే ఫలితాలు కాంగ్రెసుపార్టీకి అనుకూలంగా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. పార్లమెంట్ మీద దాడి, 370 ఆర్టికల్ తీర్పు మీద చెలరేగిన రాజకీయ దుమారం. ఫారిన్ పాలసీలో మనదేశం తప్పటడుగులు లాంటివి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. 2024 భారతదేశ రాజకీయ చిత్రపటం కొంచెం గజిబిజిగా ఊహకందని విధంగానే ఉంది. అందుకే వేచి చూడాలి.**



రావులపాటి సీతారాంరావు

భారతదేశ రాజకీయ ముఖచిత్రం 2024 సంవత్సరంలో ఏవిధంగా ఉండబోతున్నదన్న విశ్లేషణ తలబెట్టినప్పుడు ఇప్పుడున్న పరిస్థితులలో ఉత్తరభారతంలో బిజెపి గట్టిగానే, దాదాపు గెలుపు గుర్రం మీద స్వారీ చేస్తున్న దాఖలాలు మొన్నటి మూడు రాష్ట్రాలలోని విజయాలు తెలియచేస్తున్నాయి. అయితే రాబోయే సార్వత్రిక ఎన్నికలు, ముఖ్యంగా లోక్‌సభ ఫలితాలు, ఏవిధంగా ఉండబోతాయన్న దానికి సమగ్ర అవగాహనతో కూడుకున్న విశ్లేషణ తప్పకుండా అవసరం ఉంటుంది.ఎందుకంటే లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అదే మాదిరి ఉంటాయన్న అంచనాలు చాలాసార్లు తప్పిపోయిన చరిత్ర మనదేశ రాజకీయాలకు ఉంది. 2019 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రిపీట్ అవుతాయని బిజెపి మిత్రపక్షాలు ఆశాజనకంగా ఉన్నాయి.అయితే అప్పటి బిజెపికి ఉన్న మిత్రపక్షాలు కొన్ని దూరమయ్యాయి. కొన్ని సందిగ్ధంలో ఉన్నాయి. యాంటీ ఇన్‌కంబెన్సీ ఫాక్టర్ కూడా పరిగణనలోకి తీసుకున్నప్పుడు మిశ్రమ ఫలితాలు వస్తాయేమోనన్న భయం కూడా పాలకపక్షానికి ఉంది. మోడీ హవా ఉందా అంటే జవాబు చెప్పడం కష్టం. హవాలనేవి ఎన్నికల తర్వాతనే తేలుతాయి. ముందర 'హవా'ల అంచనా సాధ్యపడదేమో! కాంగ్రెసు పార్టీ 'ఇండియా' కూటమిని ఎంత వరకు విజయతీరాలకు తీసుకొనిపోతుందో చెప్పడం కష్టం! దక్షిణ భారతంలో మొన్నటి తెలంగాణా విజయంతో ఊపిరి పీల్చుకొనే అవకాశం రాజకీయంగా లభించినా, తన ఏలుబడిలోని రాష్ట్రాలు కోల్పోవటం తీవ్రమైన పరిణామంగానే భావించకతప్పదు. కర్ణాటక, తెలంగాణ కాంగ్రెసు ఖాతాలో పడ్డాయి. దక్షిణ భారతంలో అనుకూల పరిస్థితులు కనపడుతున్నాయి.కానీ తమిళనాడు,కేరళలో రాజకీయ పరిణామాలు సరిగ్గా అంచనా వేయడం కష్టం.సామ,దాన భేద దండోపాయాలు తన పార్టీ స్వలాభం కోసం ఉపయోగించుకోవడంలో మోడీ ఎవరికీ తీసిపోడు.నిజానికి ఒక ఆకు ఎక్కువే చదివిన రాజకీయ స్వలాభపేక్ష పరుడిగా లెక్కించక తప్పదు. సంకోచం లేకుండా ఇన్‌కంటాక్స్ సి.బి.ఐలతోపాటు ఇ.డీని ప్రతిపక్షాలను రానున్న ఎన్నికల దృష్ట్యా కట్టడి చేయడం బిజెపి పార్టీ ఎడతెరపి లేకుండా చేస్తూనే ఉంది. అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న కేంద్ర పాలకులు విభజించి, కొందరు బలమైన నాయకులను తమలో కలుపుకోవడానికి ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. తెలంగాణలో కెసిఆర్‌తో పిల్లీ-ఎలుక ఆట ఆడినా, ఫలితం దక్కకపోవడం పరిగణించాల్సిన విషయం. తమిళనాడులో మంత్రుల మీద రెయిడ్స్,అరెస్టులు, డి.యం.కే పార్టీని బలవంతుడైన స్టాలిన్‌ను గూడా భయపెట్టే పరిస్థితులు కల్పించబడుతున్నాయి. ఢిల్లీలో కేజ్రీవాల్ తన డిప్యూటీ సియం అరెస్టుతో బాటు రిలీఫ్ లేని జైలు నివాసంతో బెంబేలు ఎత్తే పరిస్థితి ఏర్పడింది.మహారాష్ట్రలో శివసేనను దాదాపు కాళ్ల బేరానికి తెచ్చే ఏర్పాటు అనేకరకాల వ్యూహాలతో చేసినా చీల్చబడ్డ శివసేనకు ప్రజల మద్దతు, సానుభూతి ఎంతవరకు లభ్యపడిందో ఎన్నికల తర్వాత గానీ తెలియదు. వెస్ట్ బెంగాల్ సి.యం మమతా బెనర్జీ, మోడీని ఎదిరించి పోరాడుతున్నది కానీ అక్కడ కూడా కేంద్ర ప్రభుత్వం సంస్థల వినియోగంతో ఆమె పోరాటపటిమ మోడీని ఎంతవరకు నిలవరిస్తుందో చెప్పడం కష్టం. అయితే ద్విపక్షాలు కలిసి పోరాడుతాం అని బయటకు చెబుతున్నా క్షేత్రస్థాయి నిర్ణయాలు అందుకుఅనుగుణంగా లేవు.ఎవరు అవునన్నా, కాదన్నా, నెహ్రూ కుటుంబానికి దేశ రాజకీయాల్లో ఒక ప్రత్యేక స్థానం ఉంది. అనేక



రకాల ఇబ్బందులు బిజెపి పార్టీ, అధికారం నిలుపుకోవడం కోసం తలపెటుడుతున్నప్పటికీ కాంగ్రెసు పార్టీ దాదాపు 20 శాతం ఓటు బ్యాంకు ఇంచుమించు కొన్ని రాష్ట్రాల్లో అన్ని ఎన్నికలలోనూ నిలబెట్టుకుంటూనే ఉంది. హెచ్చుతగ్గులు, గెలుపు ఓటములు పరిస్థితులకు అనుగుణంగా మారుతుండొచ్చు. కానీ ఇతర ప్రాంతీయ పార్టీలూ, విపక్షాలూ, కాంగ్రెసు నాయకత్వాన్ని బిజెపిని ఒకేసారి సవాలుచేసి విజయాన్ని సార్వత్రిక ఎన్నికలలో హస్తగతం చేసుకొనే అవకాశం ఏ మాత్రం లేదు. ఈచిన్నపాటి అంచనాను ప్రతిపక్షాలు పరిగణనలోకి తీసుకోకుండా విజయం కనుచూపుమేరలో కనపడకున్నా, తమ పక్షంనుంచే ప్రధానమంత్రి కావాలని బయటకు చెప్పకుండానే బేరసారాలు చేయడం, రాజకీయ అపరిపక్వతనూ, అవగాహనలేని ఆశనూ బహిర్గతం చేస్తున్నాయి. కొంత తగ్గి కాంగ్రెసు పార్టీ 'ఇండియా' కూటమి ఐక్యత కోసం మొదట్లో పనిచేసింది. కానీ పోను పోను స్వలాభ రాజకీయాలు కూటమిలో పెచ్చుమీరటంతోతాడోపేడో తేల్చుకోవాల్సిన పరిస్థితి తమ పార్టీ అస్తిత్వం కోసం ఏర్పడింది. ఎన్నాళ్ల నుంచో రాజకీయాలు చేస్తున్న మహారాష్ట్ర శరద్ పవార్, వెస్ట్‌బెంగాల్ మమత, ఢిల్లీ కేజ్రీవాల్ ప్రతిపక్షాల ఐక్యత విషయంలో ఒకడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు వేసి మరింత గజిబిజిని సృష్టిస్తున్నారు. వాళ్ల ప్రాంతీయంగా కొన్ని లాభాలు పొందినా కేంద్రంలో 2024లో బిజెపి మిగిలిన ఎన్డీయే పక్షాలు అధికారంలోకి వచ్చి మోడీ మూడోసారి ప్రధానమంత్రి అవుతే 2029 నాటికి వారి పార్టీలకు మరింత గడ్డుపరిస్థితులను కల్పించి రాజకీయ చిత్రపటంలో ఆ పార్టీలు కనుమరుగయ్యేలా చేసినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేనేలేదు. ఇహ నితీష్‌కుమార్ బీహార్‌కు వస్తే ఎంతో అనుభవం కలిగి సామర్థ్యం ప్రదర్శించిన నితీష్ ఇప్పుడు ఏంచేస్తున్నాడో, ఏం చేయబోతున్నాడో ఎవరికీ అర్థం కావడం లేదు. జనతాదళ్ పార్టీని నడిపించే తీరు విమర్శలకు దారితీస్తున్నది.ఈ మధ్యకాలంలో ఎక్కువగా కోపతాపాలు ప్రదర్శించడం, వెనువెంటనే క్షమాపణలు చెప్పడం, పాత, కొత్త రాజకీయ మిత్రులను తేడాలేకుండా దునుమాడటం నితీష్‌కు నిత్యకృత్యంగా మారింది. కొత్తగా ఆయన రాష్ట్రంలో ఇంగ్లీషు భాష పట్ల వ్యవహరించే తీరు పెక్కు విమర్శలకు దారితీస్తున్నది.ఇండియా కూటమి సమావేశంలో హిందీ ఉపన్యాసం తర్జుమా ఇంగ్లీషులో కావాలని తమిళనాడు ఎంపి బాలు అడిగినందుకు కుమార్ పెద్ద ఉపన్యాసమే ఇచ్చి జాతీయ భాషహిందీ కాబట్టి అందరూ నేర్చుకోవాలని చెప్పడం, దక్షిణ దేశం రాజకీయ నాయకులను ఇరుకున పెట్టింది.నితీష్ కావాలనే 'యాంటీ ఇంగ్లీషు స్టాండ్ తీసుకున్నట్లుగా కనపడుతున్నది. ఒక విధంగా బిజెపినుంచి విడిపోయిన తర్వాత ఆర్‌జెడి (రాష్ట్రీయ జనతాదళ్) సహకారంతో ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.ప్రస్తుతంముఖ్యమంత్రి పదవిని ఆర్నెళ్ల తర్వాత ఇస్తామని ఇవ్వకపోవడంతో ఆర్‌జెడి, డిప్యూటీ సియం తేజస్వీ యాదవ్ ఒత్తిడిని అధిగమించడానికి ఇలాంటి 'ట్రిక్స్' ప్రయోగిస్తున్నాడేమోనన్న సందేహం కూడా చాలా మంది రాజకీయపండితులకు కలుగుతున్నది. యాంటీ ఇంగ్లీష్ ప్లాంక్‌ను అప్పటి తమ నాయకుడు రామ్‌మనోహర్ లోహియా, కర్పూరీ ఠాకూర్ అవలంభించినట్లుగానే గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ విధంగా అవలంభిస్తున్నారా అన్న ఆలోచన కూడా చాలా మంది బీహారీలకు వస్తున్నది. ప్రధానమంత్రి అభ్యర్థిగా ముందువరసలో ఉన్న నితీష్ రాజకీయ పరిస్థితులను అదుపుచేయలేక బలహీనపడుతున్న విషయం స్పష్టంగా అవగతమవుతున్నది. ఇండియా రాజకీయ కూటమిలోని బలమైన నాయకులు ఏకతాటి మీద లేకుండా తలోమాట అనడం. వాస్తవానికి బిజెపి కూటమిని బలపరుస్తున్నదనే చెప్పవచ్చు. అయితే ప్రజలు ప్రజాస్వామ్య పరిధిలో అనూహ్యంగా ఎన్నికలలో స్పందించి అంచనాలను తలకిందులు చేయడం మన దేశంలో దాదాపు ప్రతిఎన్నికలలోనూ జరుగుతున్నది. తెలంగాణ ఫలితాలుఅందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.రాహుల్ గాంధీ జోడోపాదయాత్ర కొంతమేర అతని ఇమేజిని పెంచిన మాట వాస్తవం.మరో యాత్రకు సన్నద్ధుడవుతున్న తరుణంలో ఏమేర కాంగ్రెసు పార్టీ బలపడుతుందో చూడాల్సి ఉంది. అదే విధంగా ప్రియాంక గాంధీ కూడా ఎన్నికల సమయంలో ప్రముఖపాత్ర పోషించే అవకాశం ఉంది. ఆమె మీద బిజెపి పార్టీ వెనుక ఉండి కేసులు పెట్టిస్తున్నదనే ఆరోపణ కూడా వినిపిస్తున్నది. ఇండియాలోని ఓటర్లు ఎక్కువగా ఆడవారికి కష్టకాలంలో సానుభూతి చూపిస్తారు. అలాంటి సానుభూతే రానున్నఎన్నికల్లో ఓటర్లు ప్రియాంకకు చూపిస్తే ఫలితాలు కాంగ్రెసుపార్టీకి అనుకూలంగా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. పార్లమెంట్ మీద దాడి, 370 ఆర్టికల్ తీర్పు మీద చెలరేగిన రాజకీయ దుమారం. ఫారిన్ పాలసీలో మనదేశం తప్పటడుగులు లాంటివి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. 2024 భారతదేశ రాజకీయ చిత్రపటం కొంచెం గజిబిజిగా ఊహకందని విధంగానే ఉంది. అందుకే వేచి చూడాలి. •

# మత్తుమందులు జ్ఞానశూన్యానికి మూలమా?


కత్తి పద్మారావు

భారతదేశంలో నేడు మతం మత్తులో, మాదకద్రవ్యాల మత్తులో కులోన్మాద మత్తులో కునారిల్లుతుంది.దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన యువత మాదకద్రవ్యాలు స్వీకరించి మతిని పోగొట్టుకుంటున్నది. అంటే దాని మూలాన్ని మనం వెతకవలసిన అవసరం ఉంది. మాదకద్రవ్యాలు స్వీకరించి మత్తులో కొట్టుమిట్టాడుతూ కుటుంబానికి, సమాజానికి క్షోభ తెస్తున్నవారు కూడా స్వేచ్ఛగా ఈ కార్యక్రమాలను నిర్వహించడానికి కారణం.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి వల్లే ఇబ్బడిముబ్బడిగా నల్లధనం సంపాదించిన కుబేరుల పిల్లలు మత్తు మందులను స్వీకరిస్తున్నారు. తర్వాత మత్తుమందు వ్యాపారులుగా మారుతున్నారు. ఇకపోతే మయన్మార్ ప్రపంచంలో రెండో అతిపెద్ద నల్లమందు ఉత్పత్తిదారు. సింథటిక్ మత్తుమందులు అక్కడ భారీగా తయారవుతున్నాయి. థాయ్‌లాండ్, లావోస్, మయన్మార్‌లు మాదకద్రవ్య స్వర్ణ త్రిభుజిగా పేరు గాంచాయి.ఈశాన్య భారతంలోని మణిపూర్, మిజోరం, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్‌లకు మయన్మార్‌తో 1,648 కిలోమీటర్ల మేర సరిహద్దు ఉంది. సరైన పహరా లేని ఈ సరిహద్దు అక్రమ చొరబాట్లకు అనుకూలంగామారింది. భారత్, మయన్మార్‌ల మధ్య జరిగిన తెగలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించడానికి ఒప్పందం ఉంది. దానివల్ల మయన్మార్ తెగలు సరిహద్దు నుంచి 16 కిలోమీటర్ల దూరం వరకు భారత్‌లోకి వీసా లేకుండా స్వేచ్ఛగా ప్రయాణించగలుగుతుంది.మయన్మార్ సైనిక ప్రభుత్వంపై తిరుగుబాటు శక్తులు దాడులు చేస్తున్నాయి. దాంతో సరిహద్దుపై సైన్యం పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించలేకపోతోంది. మరిన్ని ప్రాంతాలకు తిరుగుబాటు విస్తరించడంతో సైన్యం దేశంలో తీవ్రనిర్బంధం అమలు చేస్తోంది. ఈ అస్థిర పరిస్థితులు భారత్‌కు సమస్యలు తెచ్చిపెడుతున్నాయి. తిరుగుబాటు అణచివేసే క్రమంలో మయన్మార్ సైన్యం పెద్ద ఎత్తున జనమరణాలకు దిగుతోంది. రోహింగ్యాల ఊచకోతకు పాల్పడుతోంది. నిజానికి భారతదేశంలో మత్తుమందులు, మాదకద్రవ్యాలు, మద్యం, సిగరెట్‌లు ఎంతోమంది యువకుల ఊపిరితిత్తులను మూత్రపిండాలను, గుండెను, రక్తనాళాలను ధ్వంసంచేస్తున్నాయి.ఇప్పటి యువకులకు ఒంటరితనం పెరిగింది.కారణం వారి తల్లిదండ్రులు వారికి సమయం ఇవ్వట్లేదు. ఎవరికోసం డబ్బు సంపాదించుకుంటున్నారో వారికోసమే సమయం ఇవ్వకపోవడం వల్ల వారు మత్తుమందులకు బానిసలై వారి ఆరోగ్యం శిథిలమవుతుంది. తల్లిదండ్రులు అంటే పిల్లలకు ఎంతో ప్రేమ.వారికి వీరు మొదటి టీచర్.అటువంటి తల్లిదండ్రులు ఎవరి వ్యాపకంలో వారు ఉండి, ధన సంపాదన కాంక్షతో పిల్లల్ని నిర్లక్ష్యం చేయడంవల్లే యువత మత్తు మందుల్లోకి జారబడుతున్నారు. అందుకే తల్లిదండ్రులు పిల్లలే ప్రధానమైన సంపద అనుకోవాలి.నిజానికి మత్తుమందులు, మద్యం ఒక అలవాటు మాత్రమే.ఈ అలవాట్లు మాన్పించగల శక్తి తల్లికే ఉంది.అందుకు తల్లి ఇప్పటి పిల్లల వ్యక్తిత్వం మీద దృష్టి పెట్టాలి.ఒక బిడ్డ పుట్టినప్పుడు ఆశిశువుని ఎలా రక్షించుకోవాలనే తపన ఆమెకు ఉంటుంది. పురుషులు ఎక్కువగా వైద్యశాస్త్రం రాయడంవల్ల స్త్రీలకు అన్యాయంజరిగింది.ముఖ్యంగా గ్రంథాలయాలు,సైన్స్ ల్యాబ్‌లు,విజ్ఞాన కేంద్రాలు,మ్యూజియంలు,పార్కులు,మొబైల్ గ్రంథాలయాలు,ప్లేగ్రౌండ్స్ వంటివి రూపొందించాలి.విజ్ఞాన శాస్త్రరంగం విస్తరిస్తే ఈ బలహీనతలు తగ్గుతాయి. నిజానికి విజ్ఞాన శాస్త్రరంగంలో మనకుతెలియని అంశాలెన్నో ఉంటాయి. ఆ తెలియని అంశాలను మన ఊహాగానాలతో పూరించుకొనటం వల్ల విజ్ఞాన పరిమితులు తొలగిపోవు.అయితే 19వ శతాబ్ద మధ్య కాలం నాటికి పెంపొందిన శాస్త్ర సంచయస్థాయి ఈ ఊహాగాన పద్ధతిని సవాలు చేసింది. ప్రకృతి పరిణామాన్ని మానసిక అనుమానంద్వారా లేక తర్కం ఆధారంపై మాత్రమే వివరించే పాత విధానాన్ని శాస్త్రీయ విజ్ఞానం మార్చివేసింది.జ్ఞానసూరులు ఎక్కడో లేరు మనలోనే ఉన్నారు. మతం, మత్తు వ్యసనాన్ని అధిగమిద్దాం. •

# రాక్షస క్రీడ ర్యాగింగ్‌ను అరికట్టలేరా?

డి.జె. మోహన రావు

డిసెంబర్ 23వ తేదీన వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో ర్యాగింగ్ జరగడం చాలా దారుణమైన విషయం. ఈ ఘటనలో 81మంది విద్యార్థులు సస్పెన్షన్ అయ్యారు. ఆది మానవుడి నుండి నాగరికత సమాజంలోకి మనిషి అడుగు పెట్టినా బుర్రలో ఎక్కడో దాగి ఉన్న పైశాచిక బుద్ధి అనుకూల పరిస్థితులలో బయటకు వచ్చి బుసలు కొడుతుంది.ఎదుటివారి నిస్సహాయక పరిస్థితే ఇవతలి వాడికి అనుకూల పరిస్థితి.విద్యార్థుల స్థాయిలో ఇదిర్యాగింగ్ రూపంలో బయపడుతుంది. ర్యాగింగ్ ఓ పైశాచిక క్రీడ. సూక్ష్మంగా చెప్పాలంటే ర్యాగింగ్ అనేది ఎదుటివాడిని ఇబ్బంది పెట్టి దానినిచూసి ఆనందపడే ఒక పాశవిక చర్య. ర్యాగింగ్ అనగా కళాశాలల్లో సీనియర్ విద్యార్థులు కొత్తగా వచ్చిన విద్యార్థులకు మనస్థాపం కలిగించే రీతిలో ప్రవర్తించడం. మన దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలో ర్యాగింగ్ అనేది కలవరపెట్టేదనేది వాస్తవం. దీని వలన అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయి. వేలాది మంది తెలివైన విద్యార్థుల భవిష్యత్ నాశనం అవుతున్నాయి.లోతుగా చూస్తే ఇది జూనియర్లపై వివక్షత చూపడమే.ఈ వివక్షత అనేది రంగు, జాతి,మతం, కులం, లింగం,ప్రాంతీయత, పుట్టిన ప్రదేశం, నివాసస్థలం, ఆర్థిక నేపథ్యం వంటి అనేక రూపాలలో ఉంటుంది. జూనియర్ శారీరకంగా, సామాజికంగా, ఆర్థికంగా అన్ని విధాలుగా అధికస్థాయిలో ఉంటే ర్యాగింగ్ చేయడానికి భయపడతారు. ఏంత తెలివితేటలు ఉన్నా కూడా బలహీనులే బలవుతున్నారు.ఒక్కోసారి ఈ వేదనను భరించలేక తగు సమయంలో పరిష్కరించేవారు లేక ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. ఈ ర్యాగింగ్‌లో శారీరక హాని లేదా ఆరోగ్యానికి లేదా వ్యక్తికి ఏదైనా ఇతర ప్రమాదం కలిగించే చర్యలు ఉంటాయి. ఈ ర్యాగింగ్‌కు ఓ రిషితేశ్వరి, ప్రీతి లాంటి వారు ఎంతో మంది బలయ్యారు. ఏకే గంగూలీ నేతృత్వంలోని ధర్మాసనం 'అందరూ ఒకే విధమైన మనస్తత్వంలో ఉండరని, కొందరు అత్యంత సున్నిత మనస్కులై చిన్నపాటి విషయాలకే ఉద్రేకానికి గురవుతుంటారు'అని పేర్కొంది. డెబ్భైవ దశకం చివరిలో ఒకప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలో ఇద్దరు ప్రెషర్లు మరణించిన తరువాత భారత ప్రభుత్వం దేశంలో ర్యాగింగ్‌ను నిషేధిస్తూ మొదటి సారి నోటిఫికేషన్‌ను జారీచేసింది.ర్యాగింగ్‌ను అరికట్టేందుకు విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకాలను జారీ చేయాలని విశ్వజాగృతి మిషన్ దాఖలు చేసిన పిల్‌పై గౌరవనీయులైన సుప్రీంకోర్టు 1999లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌ని



కోరడంతో న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కేపీఎస్‌ఉన్ని ఆధ్వర్యంలో ర్యాగింగ్‌పై పరిశీలించి నివేదిక సమర్పించేందుకు యూజీసీ నలుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది.ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా సున్నితత్వం కోసం చేపట్టాల్సిన పలు చర్యలు కమిటీ సిఫార్సు చేసింది.విద్యార్థులను ర్యాగింగ్ వ్యతిరేక కార్యకలాపాలకు ప్రోత్సహించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పింది. ర్యాగింగ్‌ను అరికట్టడంలో విఫలమైన సంస్థలను అడ్మిషన్లకు దూరంగా ఉంచాలని కూడా సూచించింది. విద్యార్థుల అడ్మిషన్ రద్దు నుంచి రూ.లక్ష వరకు జరిమానా విధించే వరకు శిక్షలు విధించాలని ఈ కమిటీ సూచించింది. తీవ్రతను బట్టి మూడు సంవత్సరాల వరకు కఠినకారాగార శిక్ష విధించవచ్చని తెలిపింది.2006లో గౌరవ సుప్రీంకోర్టు ర్యాగింగ్‌ను నిరోధించడానికి మార్గాలు, పద్ధతులను సూచించడానికి సి.బి.ఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె. రాఘవన్ ఆధ్వర్యంలో మరొక కమిటీని ఏర్పాటు చేసింది.కమిటీ పలు కీలక పరిశీలనలు చేసింది. పాఠశాల దశనుంచే మానవీయ విలు వలను పెంపొందించడంలో మన వైఫల్యం ర్యాగింగ్‌గా పరిగణించబడుతుంది.ర్యాగింగ్ జరిగినట్లయితే యాజమాన్యం, ప్రిన్సిపల్ బాధ్యతవహించాలని సుప్రీం కోర్టు ఆదేశాలున్నాయి. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు కమిటీ కొన్నిబలమైన సిఫార్సులు చేసింది.క్యాంపస్‌లలో ర్యాగింగ్ కేసుల పెరుగుదల సమస్యను పరిష్కరించడానికి, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యు.జి.సి)ఉన్నత విద్యాసంస్థలలో ర్యాగింగ్ ముప్పును అరికట్టడంపై నిబంధనలు 2009 పేరున తీసుకువచ్చింది. దీని ప్రకారం ర్యాగింగ్‌కి పాల్పడినవారికి సస్పెన్షన్లు విధించవచ్చుని,స్కాలర్‌షిప్, ఫెలోషిప్లు నిలిపివేయొచ్చు. పరీక్షలకు హాజరు కాకుండా డీబార్, పరీక్షల ఫలితాలను నిలుపుదల, హాస్టల్ నుండి బహిష్కరణ, అడ్మిషన్లు రద్దువంటివి చేయొచ్చు. ఇంకా ఏదైనా ఇతర సంస్థలో ప్రవేశం నుండి డిబార్ చేయొచ్చని తెలిపింది. వీటిని ఉన్నత విద్యాసంస్థలు తప్పని సరిగా పాటించాలని తెలిపింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం1997లో ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేధచట్టాన్ని ప్రవేశపెట్టింది. ర్యాగింగ్ అనేది కళాశాలలే కాకుండా విద్యను బోధించే ఏ సంస్థ అయినా,అనాథశరణాలయం,విద్యార్థి వసతిగృహం, ట్యూటోరియల్ వంటి విభాగాలన్నీ ఇదే కోవలోకి వస్తాయని ఇవీకాక ఈసంస్థల వెలుపల కూడా అనగా రోడ్లు, బస్సులు ఆగే ప్రాంతం, రైల్వే స్టేషన్లు, విమానశ్రయాలు,వైద్యశాల వంటి ప్రదేశాల న్నింటోనూ ర్యాగింగ్ జరపటం నేరం.ఒక విద్యార్థికి ర్యాగింగ్ ద్వారా అవమానం చేసి అతన్ని బాధించడం జరిగితే 6 నెలల వరకు జైలుశిక్ష 1000 రూపాయల వరకు జరిమానా విధంపబడుతుంది. ర్యాగింగ్ సందర్భంగా మరణించటం జరిగిన లేదా ఆవిద్యార్థి ఆత్మహత్యకులోనైనా నేరస్తునికి జీవిత ఖైదులేదా 10 సం॥ల వరకు జైలుశిక్ష, 50వేల రూపాయల వరకు జరిమాన విధింపబడతాయి. •

# కొత్త యేడాది.. సరికొత్త ప్రయోగం



ఖగోళ అధ్యయనం కోసం శాస్త్రవేత్తలు సిద్ధం చేస్తున్న ఎక్స్‌పో శాట్

## పిఎస్‌ఎల్‌వి సి-58కు మొదలైన కౌంట్‌డౌన్

### ఖగోళ అధ్యయనమే లక్ష్యంగా ఎక్స్‌పో శాట్ ఉపగ్రహం

### షార్‌లో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యాన ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 31 ప్రభాతవార్త:** 2024 నూతన సంవత్సరం తొలిరోజు భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఆవిర్భావం తర్వాత నూతన సంవత్సరం తొలిరోజున రాకెట్‌ను ప్రయోగించడం ఇదే తొలిసారి. గత ఏడాది వరుసగా ఎనిమిది రాకెట్ల ప్రయోగంతో ఘన విజయాలు సొంతం చేసుకున్న మన అంతరిక్ష శాస్త్రవేత్తలు 2024లోనూ అదే విజయాల బావుటా ఎగురవేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. 2023లో భారత్‌కు అన్నివిధాలా కలిసివచ్చే భారీ రాకెట్ బాహుబలి నుంచి అతి చిన్న రాకెట్ టెస్ట్ వెహికల్ డి1 దాకా ఇస్రో అన్ని తరహా రాకెట్లను మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి సక్సెస్ ఫుల్‌గా లాంచ్ చేశారు. సోమవారం ఉదయం 9.10 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఆదివారం ఉదయం 8.10 గంటలకు కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు.

ఈ రాకెట్ ద్వారా 469 కిలోల బరువు ఉన్న ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చనున్నారు. ఇది ఖగోళ అధ్యయనాన్ని జల్లెడ పట్టడానికి ఇస్రో రూపొందించింది. 2022లో నాసా ఇటువంటి ఉపగ్రహాన్ని ప్రయోగించి అంతరిక్షంలోని మార్పు చేర్పులను పసిగడుతోంది. ఆ కోవలో మన ఎక్స్‌పో శాట్ కూడా ఐదేళ్ల పాటు సేవలందిస్తుందని ఇస్రో శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అత్యంత సాంకేతిక ఉపకరణాలను ఈ శాటిలైట్‌లో అమర్చి పంపిస్తున్నారు. భూమి నుంచి 650 కిలోమీటర్ల దూరం అంతరిక్ష కక్ష్యలో పరిభ్రమిస్తూ ఈ రాకెట్ ఖగోళ అధ్యయనానికి ఉపయోగపడనుంది.

**అందరి కళ్లు నాలుగవ దశపైనే**

నాలుగు దశలతో నిర్మించిన పిఎస్‌ఎల్‌వి సి-58 రాకెట్‌లో చివరి దశ కీలకంగా మారింది. ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చిన తర్వాత ఈ నాలుగవ దశ కిందికి దిగుతూ వచ్చి పిఎస్‌ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్ 3 రూపంలో మరొక అంతరిక్ష కక్ష్యలో చేరి పనిచేయాల్సి ఉంది. ఇందులో ఏకంగా 10 పేలోడ్లను ఇస్రో పంపిస్తోంది.

ఈ రాకెట్‌లోని నాలుగవ దశ 2.5 మీటర్ల ఎత్తు, 1.34 మీటర్ల వెడల్పుతో 1.6 టన్నుల ద్రవ ఇంధనం నింపి ఉంటుంది. ఈ దశలో ఉన్న పోయం తాత్కాలిక కక్ష్య నుంచి వివిధ అంతరిక్ష సంస్థలు, ప్రైవేటు వారు రూపొందించిన ఉపకరణాలు పనిచేస్తాయి. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు చేశారు. షార్‌లో మొదటి సంవత్సరం తొలిరోజునే రాకెట్ ప్రయోగ వీక్షణకు వచ్చే సందర్శకుల కోలాహలం కనిపించనుంది.



# మళ్లీ ఉక్రెయిన్‌పై డ్రోన్లతో రష్యా దాడి

**కీవ్, డిసెంబరు 31:** రష్యా ఆదివారం మరోసారి ఉక్రెయిన్‌పై డ్రోన్లతో విరుచుకుపడింది. రాజధాని కీవ్, ఖర్కీవ్ నగరాల్లోని జనావాసాలపై భారీ స్థాయిలో డ్రోన్ల దాడులు జరిపాయి. రష్యాలోని సరిహద్దు నగరమైన బెల్గోరోడ్‌పై శుక్ర, శనివారాల్లో ఉక్రెయిన్ బలగాలు చేసిన దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే కీవ్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు కొన్ని డ్రోన్లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ చెబుతోంది. ఖర్కీవ్ నగరంలో కేఫ్‌లు, అపార్ట్‌మెంట్ భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విషయాన్ని అక్కడి నగర మేయర్ ధ్రువీకరించారు. శుక్రవారం రష్యా దళాలు కీవ్‌పై క్షిపణితో దాడిచేయడంతో 39 మంది మరణించిన విషయం విదితమే. 160 మంది గాయపడ్డారు. గత రెండురోజుల నుంచి రష్యాపై కీవ్ దళాలు కూడా వరుసగా దాడులు చేసిన విషయం తెలిసిందే. ఇక ఖర్కీవ్‌పై శనివారం జరిపిన దాడుల్లో 19 మంది గాయపడ్డారు.

రష్యాలోని సరిహద్దు నగరమైన బెల్గోరోడ్‌పై శుక్ర, శనివారాల్లో ఉక్రెయిన్ బలగాలు దాడులు చేశాయి. ఈ ఘటనల్లో 14 మంది మరణించారని, పలువురు గాయపడ్డారని ప్రాంతీయ గవర్నర్ వ్యాకెస్లావ్ గ్లాడ్‌కోవ్ తెలిపారు. పలుకార్లు మంటల్లో కాలిపోయాయని వివరించారు. సాధారణంగా ఈ ప్రాంతంలో ఉక్రెయిన్ దళాలు రాత్రి సమయంలో దాడులు చేస్తాయని, ఈసారి పగలే నగరం నడిబొడ్డున విరుచుకుపడ్డాయని గవర్నర్ తెలిపారు. 32 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చేశామని రష్యా అధికారులు ప్రకటించారు. మరోవైపు నల్ల సముద్రంలో రష్యాకు చెందిన ఓ భారీ సైనిక రవాణా నౌకను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ దాడి చేసింది. ఈ ఘటనలో నౌక ధ్వంసమైంది.

# సింగ్రౌలిలో భూ ప్రకంపనలు

### భయంతో పరుగులు పెట్టిన జనం

**భోపాల్, డిసెంబరు 31:** మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలీలో ఆదివారం భూకంపం సంభవించింది. మధ్యాహ్నం 2.33 గంటల సమయంలో రిక్టర్ స్కేల్‌పై 3.6 తీవ్రతతో భూ ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూమికి పది కి.మీ. లోతులో భూకంపం కేంద్రం గుర్తించినట్లు పేర్కొంది. మధ్యాహ్నం ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో జనం భయాందోళనకు గురై పరుగులుపెట్టారు. ఈ భూకంపంతో ఎలాంటి నష్టం జరిగిందని సమాచారం లేదని తెలిపారు. అయితే, సింగ్రౌలీలో భూకంపం సంభవించడం గత వారంలో ఇది రెండోసారి. ఇంతకుముందు ఈ నెల 26న తేలికపాటి ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై 3.3 తీవ్రతతో భూమి కంపించింది. వారంలో రెండోసారి భూకంపం రావడంతో జనం ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలాఉండగా.. ఆదివారం మూడు రాష్ట్రాల్లో భూకంపం సంభవించింది. హిమాచల్‌ప్రదేశ్‌లోని మూడు ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. వేకువజామున 1.36 గంటలకు కల్పాలో 3.4, సిమ్లాలో 1.53 గంటలకు 2.4, ఉదయం 3.05 కిన్నౌర్‌లో 2.5 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. మిజోరాంలోని కోలాసిబ్‌లో ఉదయం 4.17 గంటలకు రిక్టర్ స్కేల్ పై 3.6 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వివరించింది. భూ ప్రకంపనలు తక్కువ స్థాయిలో ఉండడంతో ఎలాంటి నష్టాలు జరుగలేదని అధికార వర్గాలు తెలిపాయి.

# కొరియా ద్వీపకల్పంలో యుద్ధం అనివార్యం!

### ఉత్తర కొరియా నియంత కిమ్ హెచ్చరిక



**ప్యాంగ్‌యాంగ్, డిసెంబరు 31:** కొత్త ఏడాది సందర్భంగా ఎవరైనా శుభాకాంక్షలు తెలపడమో లేదా శుభవార్తలు చెప్పడమో చేస్తారు. కానీ.. ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మాత్రం యుద్ధం అనివార్యమంటూ హెచ్చరికలు జారీ చేశాడు.అలాగే.. కొత్త ఏడాదిలో తన తదుపరి లక్ష్యాలను ప్రకటించాడు. అమెరికా, దక్షిణ కొరియా కలిసి సైనిక కార్యకలాపాలను విస్తరిస్తున్న తరుణంలో.. వాటిని ఎదుర్కోవడం కోసం యుద్ధ సంసిద్ధత కోసం ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఉత్తర కొరియా అధికారిక మీడియా కెసిఎన్ఎ వెల్లడించింది. '2023లో ప్రయోగించిన తొలి సైనిక నిఘా శాటిలైట్ విజయవంతం అయింది. దానిని ఆపరేషన్ చేసిన అనుభవం ఆధారంగా.. 2024లో మరో మూడు అదనపు సైనిక నిఘా శాటిలైట్స్‌ని పరీక్షిస్తాం. ఫలితంగా.. అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికత అభివృద్ధిని ప్రోత్సహించడానికి వీలవుతుంది' అని అధికార వర్కర్స్ పార్టీ సమావేశంలో కిమ్ జోంగ్ ఉన్ చెప్పినట్లు కెసిఎన్ఎ తెలిపింది. అలాగే.. మరికొన్ని అణ్వస్త్రాలనూ సమకూర్చుకుంటామని, మానవరహిత పరికరాలనూ ప్రవేశపెడతామని ఆయన వెల్లడించారు. అమెరికాతో దీర్ఘకాలికంగా కొనసాగుతున్న సవాళ్ల నేపథ్యంలో.. తమ ఆయుధ సంపత్తిని మరింత బలోపేతం చేసుకుంటామని కిమ్ పునరుద్ఘాటించారు. కొత్త ఆయుధాల ప్రయోగ పరీక్షల పరంపర కొత్త సంవత్సరంలోనూ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా అమెరికా, దాని మిత్రదేశాలు 2023లో అనూహ్య చర్యలు తీసుకున్నాయని.. తద్వారా కొరియా ద్వీపకల్పంలో ఎప్పుడైనా యుద్ధం చెలరేగే అవకాశం ఉందని కిమ్ జోంగ్ ఉన్ పేర్కొన్నాడు. కాబట్టి.. సామర్థ్యాలను సమకూర్చుకోవడం ఎంతో అవసరమని నొక్కి చెప్పాడు. శత్రువులు తమను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే.. వాటిని దీటుగా తిప్పికొట్టేందుకు సమగ్ర, పరిపూర్ణమైన సైనిక సంసిద్ధత అవసరమని తెలిపాడు. అవసరమైతే దక్షిణ కొరియా భూభాగాన్ని తుడిచిపెట్టేసేందుకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చాడు. దక్షిణ కొరియాతో ఐక్యమయ్యే అవకాశాన్ని ఉత్తర కొరియా తోసిపుచ్చిందన్న ఆయన.. ప్యాంగ్యాంగ్ తప్పనిసరిగా ప్రత్యర్థి దేశం వైపు తన దిశను ప్రాథమికంగా మార్చుకోవాలని చెప్పుకొచ్చాడు.

ఇదిలా ఉండగా.. 2019లో అప్పటి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో చర్చలు విఫలమయ్యాక కిమ్‌జోంగ్ తన ఆయుధ సంపత్తిని పెంచుకునే పనిలో పడ్డారు. ఒక్క గత యేడాదిలోనే 100కుపైగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఇందుకు దీటుగా అమెరికా, దక్షిణ కొరియా కలిసి తమ సైనిక కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి. అణ్వస్త్ర సామర్థ్యంతో కూడిన జలాంతర్గాములను సైతం రంగంలోకి దింపింది. ఈ నేపథ్యంలోనే.. వచ్చే యేడాది యుద్ధం సంసిద్ధతకు కిమ్‌జోంగ్ ఉన్ పిలుపునిచ్చాడు.



# కాలిఫోర్నియాలో రాకాసి అలల అలజడి


**కాలిఫోర్నియా, డిసెంబరు 31:** అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం తీరప్రాంతంలో రాకాసి అలలు ఎగిసిపడుతున్నాయి. మూడురోజులుగా తీరానికి సమీపంలోని నివాసాలపై విరుచుకుపడుతున్నాయి. వీటిప్రభావంతో చాలా వాహనాలు కొట్టుకుపోయాయి. పలువురు గాయాలపాలయ్యారు. అలలు సుమారు 20నుంచి 40 అడుగు లెత్తులో వస్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వెంచురాలో సముద్రపు అలలు దాదాపు పదిమందిని ఈడ్చుకువెళితే తాము కాపాడినట్లు అగ్నిమాపకశాఖ అధికారులు చెపుతున్నారు. అలల తాకిడికారణంగా ఎనిమిది మంది ఆసుపత్రి పాలయ్యారు. భారీ అలల ప్రభావంతో ఈరాష్ట్రంలోని చాలాతీరప్రాంతాలను మూసివేసారు. సముద్రపునీరు చొచ్చుకొస్తుండటంతో వ్యాపార సముదాయాలుకూడా దెబ్బతింటున్నాయి. వెంచురా కౌంటీతీరప్రాంతంలో రక్షణగోడను దాటి అలలు ఎగిసిపడుతున్నాయి. దీనితో రోడ్లపై నిలిపి ఉంచిన కార్లు కొట్టుకునిపోయాయి. ఇక్కడ చాలా ఇళ్ల గ్రౌండ్‌ఫ్లోర్లలోకి నీరువచ్చిందని ఫైర్‌కెప్టెన్ బ్రియన్ మెక్‌గ్రాత్ వెల్లడించారు. రెండురోజుల నుంచి తీరప్రాంతాల్లో చాలాచోట్ల పరిస్థితి ఇలాగే ఉందని ఫైర్ అధికారులు చెపుతున్నారు. ప్రజలు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరికలు జారీ అయ్యాయి. హర్మోస్, మనహట్టన్, ఫాలోస్ వెర్డోస్ బీచ్‌ల్లోకూడా ఇదేపరిస్థితినెలకొన్నది. కాలిఫోర్నియా తీరప్రాంతంలో తుపాను ప్రభావంతో భారీగా అలలు ఎగిసిపడుతున్నట్లు తెలుస్తోంది. కాలిఫోర్నియా, ఒరెగాన్ తీరప్రాంతాల్లోని దాదాపు 60 లక్షలమంది ఈఅలల ప్రభావాన్ని చవిచూస్తున్నారు.

# ప్రధాని మోడీ తమిళనాడు, లక్షద్వీప్‌ల పర్యటన



**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** ప్రధాని నరేంద్రమోడీ జనవరి రెండు, మూడు తేదీల్లో తమిళనాడు, కేంద్రపాలితప్రాంతం లక్షద్వీప్‌లోపర్యటిస్తారు. ఈ సందర్భంగా వేలకోట్ల అభివృద్ధిపనులకు శంకుస్థాపన, పూర్తయిన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు చేస్తారని పిఎంఒ అధికారిక ప్రకటన జారీచేసింది. రెండవ తేదీ మోడీ తిరుచిరాలపల్లిచేరుకుంటారు. అక్కడ భారతీదాసన్ యూనివర్సిటీ 38వ స్నాతకోత్సవంలో పాల్గొంటారు. అక్కడే ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనే ప్రధాని 190,850 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. ఈప్రాజెక్టులు వైమానిక, రైలు, రోడ్డు, చమురు గ్యాస్, షిప్పింగ్ ఉన్నత విద్యారంగాలకు సంబంధించినవిగా ఉన్నాయి. అక్కడినుంచి బయలుదేరి మోడీ లక్షద్వీప్‌లోని అగట్టికి చేరుకుని ఒక బహిరంగసభలోప్రసంగిస్తారు. మూడో తేదీ లక్షద్వీప్‌లోని కవరట్టికి చేరుకుని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. టెలికమ్యూనికేషన్లు, తాగునీరు. సౌరశక్తి, ఆరోగ్యరంగాలకు చెందినప్రాజెక్టులు వీటిలో ఉన్నాయి. తిరుచిరాపల్లిలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్‌భవనాన్ని ప్రారంభిస్తారు. 1100 కోట్లతో నిర్మించిన ఈ భవనం 44 లక్షలమంది ప్రయాణీకులకు సాలీనా సేవలందిస్తుంది. పీక్ అవర్స్‌లో 3500 మందిప్రయాణీకులవరకూ సేవలందిస్తుంది. అలాగే 160 కిలోమీటర్ల మధురై ట్యూటికోరిన్ రైల్వేలైన్, మరో మూడుప్రాజెక్టులకు విద్యుదీకరణ పథకాలనుప్రారంభిస్తారు. ఇక్కడే తొమ్మిదివేల కోట్ల విలువైన చమురుగ్యాస్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. పెట్రోలియం, సహజవాయురంగంలో ఈప్రాజెక్టులవల్ల పారిశ్రామిక, దేశీయ, వాణిజ్య అవసరాలకు సరిపడేవిధంగా ఈప్రాజెక్టులు ఉంటాయి. కల్పాక్కంలో ఇందిరాగాంధీ సెంటర్‌ఫర్ ఆటమిక్ రీసెర్చి కేంద్రంలో ఫ్యూయల్ రీప్రాసెసింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 400 కోట్లతో ఈ ప్లాంట్‌ను పూర్తిచేసారు. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఈ కేంద్రం రూపొందించారు. అలాగే తిరుచిరాపల్లిలో 500 పడకల బాయ్స్ హాస్టల్‌ను ప్రారంభిస్తారు. తిరుచిరాపల్లి నిట్ ఈ హాస్టల్ నిర్మించింది. లక్షద్వీప్‌లో 1150 కోట్లప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. కోచి లక్షద్వీప్ ఐలాండ్స్ సబ్‌మెరైన్ ఆప్టికల్‌ఫైబర్ కనెక్షన్ ప్రాజెక్టును కూడా మోడీ ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టులో లక్షద్వీప్ మొత్తం వేగవంతమైన ఇంటర్నెట్ లభిస్తుంది.

# జమ్ముకాశ్మీర్ వేర్పాటువాద సంస్థ తెహ్రీక్ -ఇ- హురియత్‌పై కేంద్రం వేటు



**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ అనుకూల వేర్పాటు వాద సంస్థ తెహ్రీక్ ఈ హురియత్(తేహ్)ను నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. జమ్ముకాశ్మీర్‌లో ఈ సంస్థ వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తూ పాకిస్థాన్‌కు అనుకూల వైఖరితో నడుస్తోందని కేంద్రం విచారణజరిపి నిర్ధారించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ ఈ గ్రూప్ మొత్తంగా భారత్ వ్యతిరేకప్రచారం నిర్వహిస్తోందని, వేర్పాటువాదాన్ని రెచ్చగొడుతూ ఉగ్రవాద కార్యకలాపాలకు ఊతం ఇస్తోందని ఆరోపించారు. ఉగ్రవాదాన్ని ఉపేక్షించేదిలేదని చెపుతున్న హోంమంత్రి ఏ వ్యక్తి అయినా సంస్థ అయినా ఈ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు నిర్ధారణ అయితే సరైన గుణపాఠం చెపుతామని అన్నారు. దెహ్రీక్ ఈ హురియత్ జెఅండ్‌కె (తేహ్)ను చట్టవ్యతిరేక సంఘంగా నిర్ణయించారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంపరిదిలో ఈసంస్థను నిషేధిస్తున్నట్లుప్రకటించారు. వేర్పాటువాదాన్ని ప్రోత్సహించి ఇస్లామిక్ పాలన రావాలంటూ విస్తృత ప్రచారంచేసిందని హోంమంత్రి పేర్కొన్నారు. పాకిస్థాన్ సానుకూల సంస్థగా నిలిచిన ఈ సంస్థ ముందు సయ్యద్ ఆలిషా గిలానీ అధ్యక్షతన పనిచేసేది. మసారత్ ఆలమ్‌భట్ పనిచేసిన ఈసంస్థలో భారత్‌కు వ్యతిరేకంగాను, పాకిస్థాన్‌కు అనుకూలంగాను ప్రచారం నిర్వహించిందన్న అభియోగాలున్నాయి. ప్రస్తుతం భట్ జైలులో ఉన్నాడు. ఆయన పార్టీ ముస్లింలీగ్‌ఆఫ్ జమ్ముకాశ్మీర్‌ను కూడా ఈనెల 27వ తేదీ కేంద్రహోంశాఖ నిషేధిత సంస్థగా ప్రకటించింది.

## అయోధ్య విరాళాలకోసం సైబర్ ముఠాల క్యూఆర్ కోడ్‌మోసం



**లక్నోడిసెంబరు 31:** అయోధ్య రామాలయానికి విరాళాలపేరుతోభక్తులను దోచుకునేందుకు కొన్ని ముఠాలు సైబర్ దాడులుచేస్తున్నాయి. సైబర్ నేరగాళ్లు సోషల్‌మీడియాలో క్యూఆర్‌కోడ్ ఇతర విధానాలను అనుసరిస్తున్నారని విశ్వహిందూ పరిషత్ హెచ్చరించింది. రామమందిరనిర్మాణ పనులను శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్టు పర్యవేక్షిస్తోంది.

విరాళాలు సేకరించేందుకు ఎవ్వరికీ అధికారం ఇవ్వలేదని విహెచ్‌పి ప్రతినిధి వినోద్ బన్సాల్ అన్నారు. సోషల్‌మీడియాలో మాత్రం రామాలయం పేరుతో తప్పుడు పేజీలు సృష్టిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఆలయ ప్రారంభోతనసవం పేరు చెప్పిప్రజలను లూటీచేసేందుకు సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. క్యూఆర్‌కోడ్, ఫోన్ యుపిఐలద్వారా ఆలయానికి విరాళాలు ఇవ్వాలని అడుగుతున్నట్లు తమదృష్టికి వచ్చిందన్నారు. ఈ తరహాలోనే ఓ మోసపూరితపేజీని చూపిస్తూ సోషల్‌మీడియా ఎక్స్ హ్యాండ్‌ల్‌లో పోస్టుచేసారు. ఇలాంటి వాటిపట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇదేవిషయమై ఉత్తరప్రదేశ్ ఢిల్లీ పోలీసులతోపాటు కేంద్ర హోంశాఖకు ఇటీవల లేఖరాసామని విహెచ్‌పి ప్రతినిధి వినోద్ బన్సాల్ పేర్కొన్నారు. ప్రజలు ఇటువంటిమోసాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ప్రజలుకూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఓ విడియో సందేశం విడుదలచేసారు. చారిత్రక అయోధ్య రామాలయ ప్రారంభోతనసవం ఎంతో సంతోషకరమైనదని ఈ సమయంలో అనేక మందికి ఆహ్వానాలు పంపుతున్నామని అన్నారు.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన

# అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు

### కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎ స్వాధీనం

### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు

**హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం వేడుకల్లో డ్రగ్స్ అమ్మేందుకు ప్రయత్నించిన ఇద్దరు అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్‌కు చిక్కారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఏడున్నర లక్షల రూపాయల విలువ చేసే కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి శ్రీబాల ఆదివారం మీడియాకు వెల్లడించారు. గుంటూరుకు చెందిన సూరిలీల నవీన్ సాయి (25) బిటెక్ వరకు చదివాడు. పంజాబ్‌లో బి టెక్ చదువు తున్న సమయంలోనే ఇతను డ్రగ్స్‌కు అలవాటు పడ్డా డు. దీని తరువాత ఈ వ్యసనం మరింత ముదిరి డ్రగ్ స్మగ్లర్‌గా మారాడు. కొంతకాలంగా ఇతను శివార్లలోని మణికొండలో వుంటూ డ్రగ్స్ దందా చేయసాగాడు, కాగా ఇతని మిత్రుడు గుంటూరుకే చెందిన బొర్ర వీరసాయి (25) కారు డ్రైవర్‌గా వుంటూనే డ్రగ్స్ దందా చేస్తున్నాడు. ఇతను కూడా మణికొండలోనే వుంటున్నాడు. ఇద్దరు కలిసి ఢిల్లీలో తమకు తెలిసిన మరో బడా డ్రగ్ స్మగ్లర్ నుంచి తరచు కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎ తక్కువ ధరకు కొని దానిని హైదరాబాద్‌లో గ్రాముల చొప్పున ఎక్కువ ధరకు అమ్ముతూ దండిగా సంపాదించసాగారు.

హైదరాబాద్‌లో నూతన సంవత్సర వేడుకల్లో కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎ అమ్మి మరింత సంపాదించాలని నిర్ణయించుకుని డిసెంబర్ 12వ తేదీన ఢిల్లీలో తమకు తెలిసిన స్మగ్లర్ నుంచి కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎను కొనుగోలు చేసి దానిని నగరానికి తరలించి తమ వద్ద వుంచుకున్నారు. కాగా ఆదివారం జూబ్లీహిల్స్‌లో తమకు నమ్మకంగా వుండే వారికి అమ్మేందుకు యత్నిస్తుండగా పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి ఇద్దరిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి వంద గ్రాముల ఎండిఎంఎ, 116 గ్రాముల బ్రౌన్ షుగర్, రెండు గ్రాముల కొకైన్‌ను, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ ఏడున్నర లక్షల రూపాయలు. పట్టుబడ్డ నిందితులను తదుపరి వి చారణ కోసం జూబ్లీహిల్స్ పోలీసులకు అప్పగించారు.

## జనవరి 22న మహారాష్ట్ర మొత్తం

# దీపావళే

### అయోధ్య రామమందిర ప్రారంభోత్సవంపై సిఎం షిండే

**ముంబయి, డిసెంబరు 31:** అయోధ్యలోని రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ముంబయి మహానగరంలోని దేవాలయాలన్నింటినీ విద్యుద్దీపాలతో అలంకరించాలని జనవరి 22వ తేదీ రెండోసారి దీపావళి జరుపుకోవాలని మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే పిలుపునిచ్చారు. ముంబయిలో పారిశుధ్యనిర్వహణ, స్వచ్ఛతా కార్యాచరణపై షిండే మాట్లాడుతూ రామ్ మందిరం వచ్చేనెల 22వ తేదీ ప్రారంభం అవుతుందని, అందువల్లనే బిఎంసి కమిషనర్‌ను దేవాలయాలన్నింటినీ అలంకరించి ఆరోజు దీపావళి పండుగ తరహాలో జరుపుకోవాలని ఆదేశించామన్నారు. ఆరోజు ముంబయిలోని అన్నిదేవాలయాలకు ఈ హంగులు సిద్ధంచేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే మహారాష్ట్రలోని అన్ని ప్రాంతాల్లోను దీపావళి పండుగ తరహాలో రామమందిరం ప్రారంభోత్సవ వేడుకలను జరుపుకుంటారన్నారు. దేశ ప్రజల కలలను ప్రధానిమోడీ సాకారంచేసారని, రైల్వేలు అయినా, ఎయిర్‌పోర్టులు అయినా ఆయన ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు.

# ఔరంగాబాద్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

### ఆరుగురు సజీవదహనం

**ఔరంగాబాద్(మహారాష్ట్ర) డిసెంబరు 31:** మహారాష్ట్రలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఔరంగాబాద్ సమీపంలోని వలూచ్‌ఛత్రపతి శంభాజీనగర్‌లో ఉన్న ఒక హ్యాండ్‌గ్లోవ్స్ తయారీ కంపెనీలో ఆదివారం తెల్లవారుఝామున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే సజీవదహనం అయ్యారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు.

ఈ అగ్నిప్రమాద ఘటనకు సంబంధించిన విషయాన్ని స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీనితో వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్‌సిబ్బంది తీవ్రంగా కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చారు. ఛత్రపతిశివాజీ ఎంఐడిసి ప్రాంతంలో ఉన్న ఈ గ్లోవ్స్ తయారీ కంపెనీ ఉంది. సుమారు 10 నుంచి 15 మంది నిద్రిస్తున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిలో కొందరు అప్రమత్తమై ప్రమాదం నుంచి తప్పించుకోగా ఆరుగురు మాత్రం అందులోనే చిక్కుకుని పోయి సజీవదహనం అయ్యారని తెలిపారు. ఈ ఘటనలో మరికొందరు గాయపడ్డారు.

ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్సపొందు తున్నారు. రాత్రిసమయంలో ప్రమాదంజరగడంతో గాఢనిద్రలో ఉన్న కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు.

# ఒక్కరోజులో కరోనా తాజా కేసులు 841

### మరో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబరు31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 841 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,13,272కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,75,602మంది కోలుకోగా 4,309 మంది చికిత్స పొందుతున్నారు.

# పౌరోహిత్యాన్ని కులవృత్తిగా గుర్తింపునకు కృషిచేస్తా: జివిఎల్



జివిఎల్ నరసింహారావుకు వినతిపత్రం అందచేస్తున్న ఏపి బ్రాహ్మణ వెల్ఫేర్ ప్రతినిధులు

**విజయవాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తింపుకు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహం భరోసా యిచ్చారు. ఆ క్రమంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సమాఖ్య నేతలు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన జివిఎల్ నరసింహారావును విశాఖలో ఏపి బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ విశ్రాంత డైరెక్టర్ యామిజాల, ఏపి దేవాదయ ధర్మాదయ శాఖ మాజీ సలహాదారు చెరువు రామకోటయ్యతో పాటు ఏపి పురోహిత బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, ప్రతినిధులు తెన్నేటి సునీల్ శర్మ, మేడవరపు లక్ష్మణరావు, శివగణేష్, రాజేష్ సాయి, కె సుబ్రహ్మణ్య శర్మలు కలుసుకుని వినతి పత్రం అందచేసి బ్రాహ్మణులు వేదవిద్య, పౌరోహిత్య కులవృతి తదితర సమస్యలను వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. వీరి వివరించిన ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల మంది పురోహితుల పరిస్థితి దయానీయంగా ఉందని, పౌరోహిత్యాన్ని కులవృత్తుల జాబితాలో చేర్చాలని కోరారు. పురోహితులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేక లక్షలాది మంది పరిస్థితి దయానీయంగా మారిందని, బ్రాహ్మణ సామాజిక వర్గంలోని పురోహితులు మాత్రం ఎలాంటి సంక్షేమం అందక అవస్థలకు గురవుతున్నారని వివరించారు. వైదిక వృత్తి పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితోనే ఈ దుర్భర పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. నవరత్నాల ద్వారా అరకొర సంక్షేమాన్ని మాత్రమే అందిస్తూ బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రధానంగా పురోహితులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కనీసం జీవించేందుకు తగిన సహకారం అందించడం లేదని, నవరత్నాలకు పురోహితులు పనికిరారా? వేదం నేర్చుకునే విద్యార్థుల వేదవ్యాస్ పథకం ఎందుకు ఆపేశారు? వేదం విద్యకాదా? వీరు అమ్మఒడికి అనర్హులా? అన్ని కులాలకు కమ్యూనిటీ భవనాలు కేటాయించి, బ్రాహ్మణులకు కమ్యూనిటీ భవనానికి కనీసం స్థలం కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ఈ విషయమై ఆయా సంఘాల వారీగా ప్రభుత్వానికి అనేకమార్లు వినతి పత్రాలు అందచేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో 38 లక్షల మంది బ్రాహ్మణులు నివసిస్తుండగా, వారిలో దాదాపు 32 లక్షల మంది ఓటు హక్కు కలిగియున్నారని, బ్రాహ్మణులు వంశపారంపర్యంగా గురువుల వద్ద వేదాలనభ్యసించి పౌరోహిత్యం, అర్చకత్వం కులవృత్తిగా జీవనం సాగిస్తున్నారని, ఏడాదికి దాదాపు రెండు వేల మంది వేద విద్యార్థులు వేదాభ్యాసం పూర్తి చేసుకుంటే, ఐదు శాతం మంది విద్యార్థులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించట్లేదని తెలిపారు. రాష్ట్రంలోని పురోహితుల భవన నిర్మాణ స్థల కేటాయింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం కనిపిస్తోందని, తక్షణమే 5వేల గజాల స్థలం కేటాయించి పురోహితులకు వేద భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి ప్రోత్సాహకాలు అందిస్తే, ఆత్మస్థైర్యం పెరుగుతుందని, తమరు ఈ విషయంపై తక్షణమే ప్రభుత్వం స్పందించి ఉత్తర్వులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని జివిఎల్ నరసింహారావుకు విజ్ఞప్తి చేశారు.

# అట్టహాసంగా సాగిన రాష్ట్ర స్థాయి రోల్ బాల్ స్కూల్ గేమ్స్

**తిరుపతి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ క్రీడా సముదాయంలో ఈ నెల 29, 30, 31వ తారీకు మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి రోల్ బాల్ స్కూల్ గేమ్స్ నిర్వహించారు. ఇందులో సుమారు పది జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులు వారి తల్లిదండ్రులతో క్రీడా సముదాయం కోలాహలంగా మారింది. బాల క్రీడలను తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ విజయ్ కుమారి లాంఛనంగా ప్రారంభించారు. క్రీడాకారులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి దోహదపడుతుందని క్రీడలు ఆడడం వల్ల క్రీడాకారులు మరింత దృఢంగా క్రమశిక్షణతో విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగలుగుతారని వక్తలు ప్రసంగించారు. మూడు రోజులు పాటు జరిగిన ఈ క్రీడల్లో అండర్ 17 బాలురు విభాగంలో మొదటి స్థానం లో విశాఖపట్నం నిలవగా రెండవ స్థానాన్ని ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా కావ్య సంఘం మూడవ స్థానంలో గుంటూరు నిలిచింది. అండర్ 14 విభాగంలో బాలుర విభాగం మొదటి స్థానంలో విశాఖపట్నం, రెండవ స్థానం అనంతపురం, మూడవ స్థానం, ఉమ్మడి చిత్తూరు జిల్లా కైవసం చేసుకుంది. మూడవ స్థానంను ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లా కైవసం చేసుకుంది. అండర్ 14, అండర్ 17 విభాగం బాలికల విభాగంలో మొదటి స్థానం కృష్ణా జిల్లా కైవసం చేసుకుంది. రెండవ స్థానంను ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా కైవసం చేసుకుంది. క్రీడాకారులు ఈ రోల్ బాల్ క్రీడలో తమ ఆట నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ క్రీడలకు రెఫరీలుగా వచ్చిన వాళ్ళు క్రీడాకారుల నైపుణ్యాన్ని అభినందించారు. ఆటలో మెలకువలను క్రీడాకారులకు నేర్పించారు. ఈ క్రీడలకు వచ్చిన ఇంటర్నేషనల్ ప్లే అండ్రెఫరీ అడాల్ఫ్ ముఖ్య అతిధులుగా విచ్చేసిన రోల్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి. ప్రతాప్, జాయింట్ సెక్రటరీ అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోల్ బాల్ ఆవిష్కర్త ఫౌండర్ విజి ప్రేమ్‌నాథ్, మాజీ స్కూల్ గేమ్ సెక్రటరీ బాబు, పిడిలు శ్రీమన్నారాయణ రెడ్డి, శ్రీధర్, సంతోష్, మధు, చంద్రావతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ కనపరిచిన క్రీడాకారిణిలకు కప్‌ను అందజేస్తున్న దృశ్యం



కళాశాల ప్రాంగణంలో చదును చేసిన స్థలం దృశ్యం

# కళాశాల స్థలంపై కబ్జాదారుల కన్ను

## కాపాడుకోలేక ప్రిన్సిపల్ ఇబ్బందులు

**తొట్టంబేడు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** పట్టణంలోని ఏరియా ఆస్పత్రి సమీపంలో ఏస్వీఏ కళాశాల సమీపంలో శ్రీవిద్యా ప్రకాశనంద బాలికల జూనియర్ కళాశాలకు 1995లో అప్పటి రెవెన్యూ అధికారులు అయ్యలనాడు చెరువులోని సర్వేనంబర్ 185/12లో 6.67 ఎకరాల స్థలాన్ని కళాశాలకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఇక్కడి ఆవరణలో బాలికల కోసం కళాశాలను నిర్మించారు. అయితే నాబార్డు నిధులతో కొత్త భవనాలు కూడా నిర్మించారు. ఇక్కడ స్థలంలో కొందరు కబ్జాదారులు గతంలో గోడను కట్టివేయడంతో ఆగ్రహించిన విద్యార్థినులు నిర్మించిన ప్రహరీగోడను కూల్చివేశారు. ఇక మరికొందరు నాయకుల పేర్లు చెప్పి దర్జాగా కబ్జా చేసుకోడం పరిపాటిగా మారిపోయింది. ఇక్కడ మరికొందరు కబ్జాదారులకు ఈస్థలం వరంగా మారడంతో రాత్రికి రాత్రే కట్టడాలు నిర్మించేస్తున్నారు. ఇక కొందరు సంఘం కోసం భవనాలు నిర్మించుకుంటామని తీరానిర్మించేశాక ఇంటిని చేసుకుంటున్నారు. తాజాగా బుధవారం రాత్రి కళాశాల ప్రాంగణంలో కొందరు కబ్జారాయుళ్ళు స్థలాన్ని చదును చేయడంతో గురువారం కళాశాలకు వచ్చిన ప్రిన్సిపల్ సుధాకర్ గమనించి రెవెన్యూ, పోలీసు అధికారులకు పిర్యాదుచేశారు. కళాశాల స్థలాన్ని కాపాడుకోవాలంటే ప్రహరీగోడ కట్టడం ఒక్కటేమార్గం. దీనికి నిధులు లక్షల్లో వెచ్చించాల్సి ఉంది. రెవెన్యూ అధికారులు కూడా తమ సర్వేయర్లతో సర్వేచేయించి పూర్తిస్థాయి కళాశాల విస్తీర్ణం ఇదేనంటూ స్కెచ్ ఇచ్చారు. కళాశాల స్థలాన్ని కాపాడుకోవాలంటే ఇక్కడి ప్రాంగణంలోనే విద్యార్థినులకు వసతిగృహాలు నిర్మించినట్లయితే బాగుంటుంది. ఈదిశగా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలి. ఉన్నస్థలాన్ని అయినా కాపాడుకోవాల్సిన అవసరం తమపై ఉందంటూ ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్ శతవిధాల ప్రయత్నిస్తున్నా కూడా కబ్జాదారులు రాత్రికి రాత్రే స్థలాన్ని కబ్జాచేసి కట్టడాలు నిర్మించుకుంటున్నారు. ఇది కబ్జాదారులకు వరంగా మారుతోంది. దీనిపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రైల్వేలో 2024లో సెలవులు

**గుంతకల్లు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఈ ఏడాది (2024 సంవత్సరం)లో పండుగలు, జాతీయ, సాధారణ, ఐచ్ఛిక సెలవులకు సంబంధించి రైల్వే సంబంధితఉన్నతాధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. **సాధారణ సెలవులు :** జనవరి 14 ఆదివారం భోగి, 15నసోమవారం మకర సంక్రాంతి (పొంగల్), 26న శుక్రవారం రిపబ్లిక్‌డే, మార్చి 8న శుక్రవారం మహాశివరాత్రి 29న శుక్రవారం గుడ్‌ఫ్రైడే, ఏప్రిల్ 09న మంగళవారం ఉగాది (తెలుగు నూతన సంవత్సరం ప్రారంభం), 11న గురువారం ఈద్ ఉల్‌ఫిత్ర్ (రంజాన్), 17న బుధవారం శ్రీరామనవమి, జూన్ 17న సోమవారం ఈద్ ఉల్ అధా (బక్రీద్), జులై 17న బుధవారం యౌ మే ఆషురా (మొహర్రం), ఆగస్టు 15నగురువారం స్వాతంత్ర్య దినోత్సవం, 16నశుక్రవారం వరలక్ష్మివ్రతం, 26న సోమవారం శ్రీకృష్ణాష్టమి, సెప్టెంబర్ 07న శనివారం వినాయకచవితి, అక్టోబర్ 02న బుధవారం మహాత్మాగాంధీ జయంతి, 11న శుక్రవారం మహర్ నవమి, 12న శనివారం విజయదశమి (దసరా), 31న గురువారం దీపావళి, డిసెంబర్ 25న బుధవారం క్రిష్టమస్,

**ఐచ్ఛిక సెలవులు :** జనవరి 01న సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం, 16న మంగళవారం కనుమ, 17న బుధవారం, గురుగోవింద్ సింగ్ జన్మదినం, 25న గురువారం హజరత్ అలీ (ర.అ) జన్మదినం, ఫిబ్రవరి 08న గురువారం షబ్ ఏ మెహరాజ్, 14న బుధవారం శ్రీపంచమి, 26న సోమవారం షబ్ ఏ బరాత్, మార్చి 25న సోమవారం హోలీ, 31న ఆదివారం షహాదత్ ఏ హజరత్ అలీ(ర.అ), ఏప్రిల్ 05న జమాతుల్ విధా (అల్ విధాయే జుమా), బాబుజగ్జీవన్‌రాంజయంతి, 7న ఆదివారం షబ్ ఏ ఖద్ర్, 21న ఆదివారం మహావీర్ జయంతి, మే 23న గురువారం బుద్ద పూర్ణిమ, జూన్ 25న మంగళవారం ఈద్ ఏ ఘదీర్, జులై 07న ఆదివారం రథయాత్ర 16న మంగళవారం మొహ్రం 9వ రోజు, ఆగస్టు 19న సోమవారం శ్రావణ పూర్ణిమ (రాఖీ పౌర్ణమి), 26న సోమవారం అర్బయీన్, సెప్టెంబర్ 16న సోమవారం ఈద్ ఏ మీలాద్ ఉన్ నబి, 19న ఆదివారం కార్వాకౌత్ కరాకే చతుర్థి, నవంబర్ 03న ఆదివారం భాయ్‌దూజ్, 16న శనివారం హజరత్ సయ్యద్ మొహ్మద్ జావన్పూరి మహదిమౌధ్, 30నబుధవారం నరక చతుర్ధశి, డిసెంబర్ 24న మంగళవారం క్రిష్టియన్ ఈవ్ సెలవు ఉంటాయి.

# నేటి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో న్యూ ఇయర్ సందర్భంగా సోమవారం మద్యం విక్రయాలకు ఏపీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఆ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ నిర్వహించే మద్యం దుకాణాల్లో విక్రయాల సమయాన్ని అర్ధరాత్రి 12 గంటల వరకు రెస్టారెంట్లు, హోటళ్ళు, ఈవెంట్లు, బార్లలో రాత్రి ఒంటి గంట వరకు అనుమతినిచ్చింది. ఆదివారంతో పాటుగా జనవరి1న కుడా రెండ్రోజుల పాటు మద్యం విక్రయ సమయాన్ని పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. ఇదే సమయంలో కొత్త సంవత్సరం వేడుకల్లో అక్రమ మద్యం, నాటుసారా విక్రయాలపై దృష్టి పెట్టాలని అబ్కారీ శాఖను ప్రభుత్వం ఆదేశించింది. ఇదే సందర్భంలో నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. రాత్రులు మద్యం తాగి రోడ్లపైకి వస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో నూతనవత్సర వేడుకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. విజయవాడ, విశాఖ, గుంటూరు. రాజమంత్రి, ఏలూరు, కాకినాడ వంటి నగరాలతో సహా అన్ని ప్రాంతాల్లో తప్పని సరిగా నిబంధనలను పాటించాలని స్పష్టం చేసింది. బహిరంగ ప్రదేశాల్లో అయిదుగురు/ అంతకు మించి జనం గుమికూడటాన్ని నిషేధించింది.

# సీఎం జగన్ ప్రభుత్వానికి మరో ఛాన్స్‌లేదు

## బిజెపి నేత లంక దినకర్



**విజయవాడ, డిసెంబరు31, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సీఎం జగన్ ప్రభుత్వానికి మరో ఛాన్స్ లేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కీలక నేత లంక దినకర్ వ్యాఖ్యానించారు. దాదాపు అయిదేళ్ళ జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా బలహీన పర్చిందన్నారు. రాష్ట్రానికి కేంద్రం ఏ విధంగా సహకరించడం లేదనే విమర్శల్లో నిజం లేదన్నారు. జగన్ ప్రభుత్వం కేంద్ర సహకారంతోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. విజయవాడలోని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో దినకరన్ మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వ విధానం చాలా అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో పొత్తులపై భారతీయ జనతాపార్టీ అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రస్తుతానికి తాము జనసేనతో పొత్తులో ఉన్నామన్నారు. టీడీపీపై పొత్తుపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడీ హ్యాట్రిక్ ప్రధానవుతారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ప్రజలు ఎప్పుడో తిరస్కరించారన్నారు. ఆపార్టీకి సమీపంలో భవిష్యత్తు లేదన్నారు.

# చీకటి వెలుగుల సమ్మిళతంగా సాగిన వత్సరం

## అంతా మనమంచికే అనుకుంటూ 2024లోకి అడుగులు

**ఘంటా విజయకుమార్/ విజయవాడ**

భవిష్యత్తుపై ఆశలను చేజార్చుకుంటే, వర్తమానంలో నిలవలేమనే సత్యం అనుభవం ద్వారానే మనిషి గ్రహిస్తాడు.. మనిషి ఆలోచనలు చిత్రంగా ఉంటాయి, వర్తమానం జారిపోయి, భవిత ముందుకు రావాలని, గతమంతా అనంతంలో ఆవిరి కావాలని ఆశిస్తాడు. నేత్రాలు సజలాలను రాల్చిన. భారంగా వర్షించినా ఎందుకో రేపటి కోసమే ఆశగా చూస్తాడు. ఆ అన్వేషణలో రివాజు తారీఖయిన సంవత్సరాదిని ఆనందంగా ఆహ్వానిస్తాడు. నిన్న నీరుగార్చిన అనేకానేక అంశాలు ఇక వద్దే, వద్దే అనుకుంటూ ఆనంద సాగరంలో ముదమారా పరవశించాలనుకుంటాడు. తన అదృష్టాన్ని పరీక్షించాలనుకుంటాడు, అలాగే 2023 అనుభూతులు, అనుభవాలను మిగిలుస్తూ జారీ పోయింది. ఎప్పుడు నవ్యతను ఆశించే మనస్సును కవ్విస్తూ పరుగులు తీస్తూ 2024 ముందుకు వస్తోంది, సార్వత్రిక ఎన్నికల సందడిని తెస్తోంది. ఏపీ సీఎం జగన్ మళ్ళీ తానే అధికారం చేపడతాననే నమ్మకంతో ఉన్నారు. చంద్రబాబు తన మళ్లీ భవిష్యత్తు ఉందనే ఆశతో ఉన్నారు. ఒకరకంగా ఆయనకు 2023 చేదు అనుభవాన్ని మిగిల్చి 52 రోజులు స్కిల్‌స్కామ్‌లో నిందితునిగా 52రోజులు జ్యూడిషయల్ కస్టడీలో ఉన్నారు. పవన్ కల్యాణ్‌తో ఆయనతో పొత్తు కలిసారు. అంతరిక్షరంగంలో చంద్రయాన్ ఒక అద్భుతంగా నిలిచింది. ప్రధాని దామోదర నరేంద్రమోడీ ప్రతిష్టను పెంచింది. జనం మహ్మామారి బాధతప్పిందనుకుంటే మరో వేరియంట్ సమాచారం భయపెడుతుంది. ఇలా అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ప్రపంచంలోనే మళయాళ నటుడు ప్రేమ్ నజీర్ మాదిరిగా 500లకుపైగా చిత్రాల్లో కథానాయకుని నటించిన చంద్రమోహన్ నిర్యాణం చెందారు. విఖ్యాత దర్శక నటుడు కళా తపస్వి కె. విశ్వనాథ్, మహానటి జమున, యంగ్‌హీరో తారకరత్న, అపూర్వ గాయని వాణి జయరామ్, తమిళ హీరో, రాజకీయనాయకుడు విజయకాంత్, దర్శకుడు సాగర్, డబ్బింగ్ ఆర్టిస్ట్ శ్రీనివాసమూర్తి, జూడో కేకే రత్నం తదితరులు పరమపదించారు. జాతీయ రాజకీయాల్లో వెనుకబడుతుందనుకున్న కాంగ్రెస్ క్రమంగా పుంజుకునే ప్రయత్నం చేస్తోంది. దక్షిణాదిలో కాంగ్రెస్ క్రమంగా పూర్వవైభవ దిశకు వస్తోంది. తెలంగాణా ఇచ్చినా ఆ రాష్ట్రంలో 10 ఏళ్ళు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఈ ఏడాది గద్దెను ఎక్కింది. కర్ణాటకలో అనుహ్య విజయం సాధించింది. ఉత్తరాదిలో బిజెపి బలీయంగా ఉన్నా, గట్టి పోటీనిచ్చే దిశలో కాంగ్రెస్ నిలబడింది. జనసేన నేత పవన్ కల్యాణ్ రాజకీయంగా దూకుడు పెంచారు. సీఎం జగన్ గడప, గడపకు కార్యక్రమాన్ని తమ ప్రజా ప్రతినిధులతో నడిపిస్తున్నారు. 175 అసెంబ్లీ స్థానాల్లో పార్టీని గెలుపించాలనే లక్ష్య నిర్దేశం చేసారు. జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్షలు ఏపీ ప్రభుత్వానికి గుర్తింపు తెచ్చాయి. ఏపీలో రాజకీయ వాతావరణం వెడెక్కింది. అంగన్‌వాడీ, పారిశుద్ధ కార్మికులు, సురక్ష అబియాన్ తదితర రంగాల ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. 2023లో రాష్ట్రంలో మహిళలపై నేరాలతోపాటు అన్ని రకాల నేరాలను గణనీయంగా తగ్గించడంలో పోలీసు యంత్రాంగం సమర్ధవంతమైన పాత్ర పోషించింది. క్షేత్రస్థాయి వరకు పోలీసింగ్ వ్యవస్థను విస్తృత పరచడం, సమర్ధ పర్యవేక్షణ, సున్నిత ప్రాంతాల జియో మ్యాపింగ్ వంటి విధానలతో మహిళలకు పటిష్ట భద్రత. 2022లో కంటే 2023లో మహిళలపై అత్యాచార కేసులు 28.57శాతం, వరకట్న కేసులు 11.76శాతం, మహిళలపై ఇతర నేరాలు 14శాతం తగ్గడమే అందుకు నిదర్శనం. సమర్ధ పోలీసింగ్ విధానలతో రాష్ట్రంలో అన్ని రకాల నేరాలు భారీగా తగ్గాయి. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను సమర్ధంగా కట్టడి చేస్తున్నాం. నాటుసారాపై ఉక్కుపాదం మోపాం. మూడేళ్లలో 5 లక్షల కేజీల గంజాయిని జప్తుచేశాం. గిరిజనులకు 2.52లక్షల ఎకరాల్లో ప్రత్యమ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నాంఇతెలంగాణా రాష్ట్రీయ సమితి జాతీయ పార్టీగా అవతరించింది. భారత రాష్ట్రీయ సమితిగా మారింది. మాదక ద్రవ్యాలు వినియోగం పెరిగింది. తెలుగురాష్ట్రాల కేంద్రంగా ఈ రాకెట్‌పై విచారణ జరుగుతుంది. లిక్కర్ స్కామ్ పరిస్థితి అదే!. అధిక వానలు వరదలు అనుహ్య ఘటనలకు దారి తీసాయి, ఈ ఏడాది భారీ వర్షాలు, సంవత్సరాంతంలో తీరని పంట నష్టం కలిగించాయి. రాష్ట్రమంతటా మహిళలపై నేరాలు అధికమయ్యాయి, నిర్దాక్షిణ్యంగా కామోన్మాదులు ఆరుగురు యువతులను బలితీసుకున్నారు. డ్రగ్స్ విషసంస్కృతి దేశంలో రాష్ట్రం విజృంభిస్తోంది. డ్రగ్స్ తీసుకున్న స్థితిలో ఒక యువతి పోలీసులపై దాడి చేస్తే, మాదక



ద్రవ్యాలకు బాలికలు అలవాటు పడుతున్నారు. ఇంగ్లీషుమీడియం విద్యను, పేదలకు భూముల పంపిణీ విషయంలో విపక్షాల ఎత్తుగడను ప్రభుత్వం తిప్పికొట్టింది. అనుకున్నట్లుగా గతఏడాది పూర్వ ప్రాథమిక విద్యనుంచి దశలవారి ఆంగ్లమాధ్యమాన్ని ప్రభుత్వం ప్రవేశపెడితే, ఈ ఏడాది ప్రాథమిక విద్యనుంచే టోఫెల్ పరీక్ష విధానం అందుబాటులోకి వచ్చింది. విద్యను .ఆరు కేటగిరిలుగా అమలయ్యే నూతన విద్యా విధానం అమలులోకి తీసుకుని వచ్చింది. పాఠ్యంశాల్లోను ద్విభాషా విధానం తీసుకుని వచ్చింది. ఒకే పాఠ్యపుస్తకంలో ఒక వైపు తెలుగులో, మరో వైపు ఇంగ్లీషులో పాఠాలుంటాయి. హైస్కూల్ విధానంలో సెమిష్టర్ విధానం తీసుకుని వచ్చింది. డిగ్రీ తరగతుల్లో ఇంటర్న్‌షిప్ తెచ్చింది. ఏపీ ప్రభుత్వ ఆరోగ్యశ్రీ పరిధిని ఉచిత వైద్యసేవలను రూ. 25లక్షలు పరిమితిని పెంచింది. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలులోకి వచ్చింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను ఇబ్బందులను అధిగమించి పూర్తి చేసారు. ఇక అమరావతి రాజధానికి సంబంధించి ప్రభుత్వం బాల్ కేంద్ర కోర్టులో ఉంది. విశాఖకు మజిలీ కార్యాలయాలు మార్చాలన్న సీఎం జగన్ ఆకాంక్షకు ఏపీ హైకోర్టు అడ్డకట్టవేసింది. అమరావతి రైతులు న్యాయపోరాంటం కొనసాగిస్తున్నారు. విపక్షం అధికార పక్షాన్ని ఉద్దేశపూర్వకంగా ఇరుకన పెడుతుందనే వాస్తవాన్ని ప్రజలకు అర్దమయ్యేరీతిలో ప్రభుత్వ వ్యూహాత్మకంగా వ్యవహారించింది. దిశ చట్టం స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అరికట్టడానికి ముందుకు వచ్చింది. అయినా ఆ నేరాలు తగ్గలేదు. రాష్ట్ర సంక్షేమ రంగంలో ప్రభుత్వం అనుహ్యామార్పులు తీసుకుని వచ్చింది. రైతు భరోసా, విద్యాకానుక, విద్యాదీవెన, అమ్మఒడి, బహుజన వృత్తులకు ఆర్ధిక చేయూత, వైఎస్సార్ చేయూత, ఆసరా, జగనన్నతోడు ఇలా ఎన్నో కార్యక్రమాలు అందుబాటులోకి వచ్చాయి, జాతీయస్థాయిలో గుర్తింపు పొందింది. రాష్ట్రంలో మెరుగైన పోలీసింగ్‌తో అన్ని రంగాల్లో నేరాల సంఖ్యలో గణనీయంగా తగ్గుముఖం పట్టిందని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.. మహిళలకు వ్యతిరేక నేరాలతో సహా క్రైమ్‌రేటు అదుపులో ఉందన్నారు. పోలీసు వ్యవస్థ రాష్ట్రంలో సమర్ధవంతంగా పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం నుండి పూర్తి సహకారం లభించడం, పోలీసింగ్‌లో వినూత్న ఒరవడిని సృష్టించడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. మరింత ద్విగుణీకృత ఉత్సాహంతో 2024లో మరింత మెరుగైన పోలీసింగ్‌ను అందిస్తామన్నారు. గణనీయంగా నేరాలు తగ్గుదల వెనుక పోలీసు సత్యాశోధకత, ఆధునీకత సాంకేతిక ఉన్నాయన్నారు. విజబుల్ పోలీసింగ్, అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, మహిళా పోలీసు సేవల సమర్ధవంత నిర్వాహణ, పీడీ యాక్ట్ ప్రయోగం, నాటు సారాపై ఉక్కు పాదం మోపడం తదితర చర్యల వల్ల నేరాలు తగ్గుముఖం పట్టాయని డీజీపీ తెలిపారు. విజబుల్ పోలిసిగ్ ,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సమర్ధ వినియోగం, వినూత్న విధానలతో నేరాల కట్టడి సాధ్యమైంది. 2022 కంటే 2023లో రాష్ట్రంలో నేరాలు 8.13 శాతం తగ్గాయి. 2022లో 1,75,612 కేసులు నమోదు కాగా 2023లో 1,61,334 కేసులకు తగ్గాయి. హత్యలు, దాడులు, దోపిడీలు, దొంగతనాలు, ఘర్షణలు, మహిళలపై నేరాలు, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు గణనియంగా తగ్గుముఖం పట్టాయి. హత్యలు, హత్యాయత్నం కేసులు 10శాతం, దోపిడీలు 28.57శాతం, దొంగతనాలు 37.24శాతం, పగటి దొంగతనాలు 13.41 శాతం, రాత్రి దొంగతనాలు 13.54 శాతం, రోడ్డు ప్రమాదాలు 7.83 శాతం ఎస్సీ, ఎస్టీలపై నేరాలు 15.20 శాతం, సైబర్ నేరాలు 25.52 శాతం తగ్గాయి. పోలీసు బీట్లు పునర్వ్యవస్థీకరించడం, నిరంతర పర్యవేక్షణ, అనుమానితుల వేలిముద్రల సేకరణ, పొరుగు రాష్ట్రాలతో సమన్వయం వంటి విధానాలను పటిష్టంగా అమలు చేశాం. మహిళా భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించి సత్ఫలితాలను సాధించాం. అసాంఘిక శక్తులపై నిఘా, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, మహిళా పోలీసుల సమర్ధ వినియోగం, పీడీ యాక్ట్ ప్రయోగం, కన్విక్షన్ బేస్డ్ విధానాలతో నేరాలను గణనీయంగా తగ్గించగలిగాం. పోలీసు శాఖకు చెందిన 4,92,142 కేసులను లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించాం. రౌడీల్లో వెయ్యి మంది జైళ్లలో ఉన్నారు.

ఈ ఏడాది 900మంది రౌడీలకు న్యాయస్థానాల ద్వారా శిక్షలు విధించగలిగాం. మరో 200 మందిపై పీడీ యాక్ట్ నమోదు చేశాం. 2023లో రాష్ట్రంలో మహిళలపై నేరాలతోపాటు అన్ని రకాల నేరాలను గణనీయంగా తగ్గించడంలో పోలీసు యంత్రాంగం సమర్ధవంతమైన పాత్ర పోషించింది. క్షేత్రస్థాయి వరకు పోలీసింగ్ వ్యవస్థను విస్తృత పరచడం, సమర్ధ పర్యవేక్షణ, సున్నిత ప్రాంతాల జియో మ్యాపింగ్ వంటి విధానలతో మహిళలకు పటిష్ట భద్రల. 2022లో కంటే 2023లో మహిళలపై అత్యాచార కేసులు 28.57శాతం, వరకట్న కేసులు 11.76శాతం, మహిళలపై ఇతర నేరాలు 14శాతం తగ్గడమే అందుకు నిదర్శనం. సమర్ధ పోలీసింగ్ విధానలతో రాష్ట్రంలో అన్ని రకాల నేరాలు భారీగా తగ్గాయి. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను సమర్ధంగా కట్టడి చేస్తున్నాం. నాటుసారాపై ఉక్కుపాదం మోపాం. మూడేళ్లలో 5 లక్షల కేజీల గంజాయిని జప్తుచేశాం. గిరిజనులకు 2.52లక్షల ఎకరాల్లో ప్రత్యమ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నాం. ఇక తెలంగాణా రాజకీయాల్లో అనుహ్యం కెసిఆర్ పదవిని కోల్పోయ్యారు. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇక్కడ జనసేన తొమ్మిది స్థానాల్లో పోటీ చేసి ఓటమి చెందింది. ప్రపంచ వ్యాప్తంగా యుద్దోన్మాద మెఘాలు అలుముకుంటున్నాయి. ఇశ్రాయిల్, పాలస్తీనాలమధ్య తీవ్ర యుద్దవాతావరణం ఉంది. వందల సంఖ్యలో పసిపిల్లలతో సహా అదిషత్య దాహని బలయ్యారు. చైనా థైవాన్‌పై కాలుదువ్వుతుంది.

రష్యా ఉక్రేయిన్‌పై యుద్దాన్ని కొనసాగిస్తుంది. చైనా బరితెగించి ఇండియా మీదకు కాలుదువ్వాలపి ప్రయత్నించి భంగపడింది. మణిపూర్‌లో రిజర్వేషన్‌ల నేపథ్యం మతాలు, జాతుల నడుమ వర్గపోరు సాగుతుంది. ఇక్కడ గిరిజన మహిళలను అత్యంత కిరాతకం నగ్నంగా ఊరేగించారు. దివంగత ప్రధానులు రాజీవ్‌గాంధీ. పివి నరసింహరావుల హయంలో కరసేవ, అనాధికారిక పూర్వనిర్మాణం ఏర్పరుచుకున్న అయోద్య రామాలయం నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమైంది. నూతన పార్లమెంటు భవనం ఈ ఏడాది ప్రారంభమయింది. సినిమా రంగంలో ఆర్‌ఆర్‌ఆర్ చిత్రానికి ఉత్తమ గేయం, నేపథ్యానికిగాను ఆస్కార్ అవార్డు లభించింది. ఈ చిత్ర దర్శకుడు రాజమౌళి, కథానాయకులు కొణిదెన రామ్‌చరణ్, నందమూరి తారకరామారావులకు వివిధ దేశాల్లోని చలనచిత్ర సంబంధిత సంస్థల నుంచి అవారులు లభించాయి. అల్లు అరవింద్ జాతీయ స్థాయిలో ఉత్తమనటుడు అవార్డు అందుకున్న తొలి తెలుగు కథానాయకునిగా నిలిచారు. పార్లమెంటు ఉభయసభలు అక్కడే జరుగుతున్నాయి. 2024 జాతీయ, రాష్ట్రీయ రాజకీయాల్లో నూతన పరిణామాలకు నాంది పలకనుంది. జోరువాన గుండెల్లో అలజడి సృష్టిస్తుంది. వర్షం జారుకున్నాక ప్రకృతి ప్రశాంతంగానే పలుకరిస్తోంది. ఇక్కట్లు వేరవకు, అవి శాశ్వతం కాదనే ఓ సందేశం ఇస్తూ కాలం ముందుకు జరుగుతుంది.



ఆదివారం సిమ్లాలో కొత్త సంవత్సర వేడుకల దృశ్యం

# యువతిపై సామూహిక అత్యాచారం

## నిందితులను అరెస్టుచేసే పనిలో పోలీసులు

**విశాఖ క్రైమ్, డిసెంబరు 31, ప్రభాత వార్త:** పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి స్వాగతం అందరు ఆత్రుతగా ఎదురు చూస్తున్న సమయంలో విశాఖలో ఓ దారుణ ఘటన వెలుగుచూసింది...ఓ యువతి సామూహిక అత్యాచారానికి గురైనట్టు ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెనువెంటనే రంగంలోకి దిగి బాధితురాలు స్టేట్మెంట్ ఆధారంగా నిందితుల వేట సాగించారు. పోలీసులు అందించిన వివరాల ఇలా ఉన్నాయి. నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన 17 ఏళ్ల యువతి 17 సాయంత్రం విశాఖలో అదృశ్యమైంది. దీంతో యువతి తండ్రి సురేష్ బెహ్రా ఫోర్త్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు. ఇలా ఉండగా అదృశ్యమైన యువతి తన సొంత రాష్ట్రం ఒడిశాలో పనిముద్ర గ్రామంలో డిసెంబర్ 23న గుర్తించబడింది. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని యువతి సురక్షితంగా డిసెంబర్ 25న విశాఖకు తీసుకొచ్చారు. యువతిని జ్యూవెల్ లోను, విశాఖలోను పలు సార్లు నిందితులు అత్యాచారం చేసినట్టు బాధితురాలు పోలీసులకు తెలిపింది.

**పలు చోట్ల గ్యాంగ్ రేప్...**

బాధిత యువతిని వారం రోజుల క్రితం ఓ యువకుడు ఫోర్త్ టౌన్ పీఎస్ పరిధిలో ఓ హోటల్ గదిలోకి తీసుకుని వెళ్లి అత్యాచారం చేసినట్టు అనంతరం అతని స్నేహితుడిని రప్పించి బెదిరించి అత్యాచారం చేసినట్టు తెలుస్తుంది.దీంతో ఆమె మనస్తాపనకు గురైన విశాఖ బీచ్‌కి బాధపడుతున్న సమయంలో కొందరు ఆమెను ఓదార్పు చేసినట్టు నమ్మించి ఓ గదిలో తీసుకెళ్లి బలవంతంగా రెండు రోజులపాటు అత్యాచారం చేసినట్టు తెలుస్తుంది. అలాగే విశాఖ నుండి యువతిని ఒడిశా తీసుకెళ్లి మరికొందరు అత్యాచారం చేయగా ఆమె తప్పించు కోవడంతో ఈగ్యాంగ్ రేప్ విషయం బయట కొచ్చింది. బాధితురాలి స్టేట్మెంట్ ఆధారంగా పోలీసులు నిందితులను అరెస్ట్ చేసే పనిలో పడ్డారు.

# అన్ని ప్రధాన నగరాల్లో హెల్త్ హబ్‌లు

≫ కారులు ముఖ్యమంత్రి జగన్‌ను వివరించారు.1902 నెంబర్‌ను ఎసిబితో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుండి అవినీతిపై వచ్చే ఫిర్యాదులను కూడా స్వీకరించాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను మానిటరింగ్ చేసే వ్యవస్థ బలంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు, 1902కు వచ్చే కాల్స్‌పై బలోపేతమైన అమలు విభాగం ఉండాలన్నారు., దీనికి కలెక్టర్ కార్యాలయాను కూడా అనుసంధానం చేయాలని సూచించారు. టౌన్‌ప్లానింగ్, సబ్‌రిజిస్ట్రార్, ఎమ్మార్వో, ఎమ్‌డిఓ, టౌన్‌ప్లానింగ్ కార్యాలయాల్లో అవినీతి మూలాలు ఉండకూడదని, దీనిపై ఫోకస్‌గా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి జగన్ సూచించారు. అవినీతికి ఆస్కారం లేని విధానాలతో మనం ముందుకు వెళ్లాలన్నారు. అవినీతి అంటే భయపడే స్థాయికి రావాలన్నారు. 14400 నెంబర్‌పై మరింత ప్రచారం నిర్వహించాలని, పర్మినెంట్ హోర్డింగ్స్ పెట్టాలన్నారు. రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన కేసుల్లో చర్యలు తీసుకోవడానికి సంవత్సరాల కాలం తీసుకుంటున్నారు. అవినీతికి పాల్పడుతూ, లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ కేసుల్లో కూడా దిశ చట్టం మాదిరిగానే నిర్దిష్ట సమయంలో చర్యలు తీసుకునేలా ఉండాలన్నారు. కొన్ని అవినీతి కేసుల విచారణ 25 ఏళ్ళుగా కొనసాగుతుండంటే అవినీతి నిరోధక విషయంలో సీరియస్‌గా లేమనే సంకేతాలు ప్రజల్లోకి వెడుతున్నాయన్నారు. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన తర్వాత వెంటనే చర్యలు తీసుకునేలా విధానాలు ఉండాలన్నారు. దీనికోసం అసెంబ్లీలో చట్టం తీసుకువచ్చేలా బిల్లును రూపొందించాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. ఎట్టి పరిస్థితిలోనూ అవినీతి ఉండకూడదని, అవినీతిని కూకటివేళ్లతో సహా పెకిలించాల్సిందేనన్నారు. పైస్థాయిలో ఉన్న 50% అవినీతిని నిర్మూలించామన్నారు. మిగిలిన 50% అవినీతిని కూడా నిర్మూలించాలన్నారు. విద్యావ్యవస్థలో విద్యార్థుల గోరుముద్ద,కంటివెలుగు,చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు.గోరుముద్ద ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ఆరోగ్య శ్రీ కార్యక్రమంలోకి క్యాన్సర్ వ్యాధిని తీసుకుని వచ్చి పరిమితి లేకుండా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.మూత్రపిండాల వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకాస్పత్రిని ఉత్తరాంధ్రలో తీసుకుని వచ్చామన్నారు.ప్రతి జిల్లా,పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.అందులో భాగంగా ఈఏడాది ఐదు వైద్యశాలలు ప్రారంభమయ్యాయన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మరో ఐదు కళాశాలల్లో తరగతులు ప్రారంభమవుతాయన్నారు. నేత,మత్స్యకార్మికుల కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు.వాహన మిత్ర తదితర పథకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. బలహీన వర్గాల కోసం చేదోడు కార్యక్రమాన్ని తీసుకుని వచ్చామన్నారు.ప్రజల మధ్యకు వెళ్ళి,వారి సమస్యలను నేరుగా గమనించిఉండిన వలనే అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశలో ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్యక్రమాలు అమలులోకి వచ్చాయన్నారు. 69 లక్షల మందికి ఇంటిదగ్గరే పెన్షన్లు అందించ గలుగుతున్నామన్నారు. జనవరి నుంచి పెన్షన్ మొత్తాన్ని రూ.3000లు అందిస్తున్నామన్నారు. ఉద్యోగాలు గణనీయంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.



ముంబయిలోని గేట్‌వే ఆఫ్ ఇండియా వద్ద ఆదివారం పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించిన బిఎంసి వర్కర్లు

# రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సిఎంల

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరం ప్రతి ఇంట శుభాలను అందించాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వారు తమ,తమ ప్రకటనల్లో ఆకాంక్షించారు. ఈ ఏడాది అనుభవాలను స్మరణకు తెచ్చుకుంటూ మంచి కార్యచరణతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశించారు. కరోనా వంటి వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు.జనసంచారం నడుమకు వెళ్లినా మాస్క్ ధరించి వెళ్లాలని కోరారు.మంచి ఆలోచనా విధానాలతో సాగుతున్న సంక్షేమ కార్యక్రమాలకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. నూతన సంవత్సర వేడుకలను ఇంటికే పరిమితం చేసుకోవాలని ఆదేశించారు. అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారామ్, శాసనమండలి ఛైర్మన్ మోషేన్‌రాజు, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెఎస్ జవహర్‌రెడ్డి తదితరులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# వికసిత్ భారత్ స్ఫూర్తితో కొత్త యేడాదిలోకి..

≫ చ్చారు. ఈ ఏడాది నాటునాటు పాటకు ఆస్కార్ అవార్డు దక్కడంతో దేశం మొత్తం ఉర్రూతలూగిందని మోదీ అన్నారు ఎలిఫెంట్ విస్పరర్స్‌కు సైతం ప్రతిష్ఠాత్మక అవార్డు రావడంతోభారతీయుల ప్రతిభ వెలుగుచూసిందని వ్యాఖ్యానించారు. 2023లో భారతీయుల సృజనాత్మకతను యావత్‌ప్రపంచం వీక్షించిందని తెలిపారు. ఈ యేడాదిలో మన క్రీడాకారులు అద్భుతప్రదర్శన చూపించారని మోదీ కొనియాడారు. ఆసియా క్రీడల్లో 107, పారాగేమ్స్‌లో 111 పతకాలతో సత్తా చాటారని గుర్తుచేశారు. వన్డేప్రపంచకప్‌లో భారత క్రికెట్‌జట్టు అందరి మనసులు గెలుచుకుందని కితాబునిచ్చారు. చంద్రయాన్3 విజయంతంపై చాలామంది తనకు సందేశాలు పంపించారన్నారు. శాస్త్రవేత్తల కృషితో ఈప్రయోగం విజయవంతమైందని అందరికీ గర్వకారణంగా ఉందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యప్రాముఖ్యతను ప్రధాని నొక్కిచెప్పారు. అదేశగా చేపట్టిన ఫిట్ ఇండియాలో భాగంగా తీసుకున్న కార్యాచరణను వివరించారు. ఈశ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీవాసుదేవ్, భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్, చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్, నటుడు అక్షయ్‌కుమార్ తమ ఫిట్‌నెస్ రహస్యాలను పంచుకున్నారు. అ యోధ్యలో రామమందిరంపై దేశం మొత్తం ఎంతో ఆసక్తితో ఉందని ప్రజలు రకరకాలుగా తమ భావాలను వ్యక్తంచేస్తున్నార న్నారు. గత కొన్నిరోజులుగా శ్రీరాముడు, అయోధ్యపై కొత్తపాటలు, భజనలు, కవితలు వెలుగులోకి వచ్చాయన్నారు. వాటిలో కొన్నింటిని తాను సోషల్‌మీడియాలో పంచుకున్నా నని వెల్లడాఇంచారు. ఈ చరిత్రాత్మక ఘట్టంలో కళాప్రపంచం తనదైన శైలిలో భాగస్వామ్యం అవుతోందని అన్నారు. అలాంటి సృజనాత్మకతను సోషల్‌మీడియాలో శ్రీరామభజన్‌తోపంచుకోవాలని పిలుపునిచ్చారు.

# సమగ్ర మేనిఫెస్టో త్వరలో వెల్లడి

≫ సంవత్సరానికి స్వాగతం పలుకుదామని అన్నారు. నూతన సంవత్సరంలో ఓ మంచిగా ఆదర్శంగా నిలిచేలా ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి పటిష్టమైన పునాదులు వేద్దామని ప్రతినపూనుదాం అని పేర్కొన్నారు. ప్రతి తెలుగువాడిని, నిపుణ తగల విశ్వమానవుడిగా తీర్చిదిద్దే బృహత్కార్యానికి నాంది పలుకుదామని, విశ్వ వినువీధుల్లో తెలుగు జాతి జయపతాకాన్ని రెపరెపలాడిద్దామని పిలుపు నిచ్చారు.సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలపై సాగే సుపరిపాలన కోసం పేదరికంలేని సమాజ నిర్మాణం కోసం మనం సమగ్ర పథక రచన చేస్తున్న సంగతి మీ అందరికీ తెలుసు అని తెలిపారు.

ఇందులో భాగంగా ఆరు గ్యారెంటీలతో తొలివిడత మ్యానిఫెస్టోను విడుదల చేశామని తెలిపారు. మలివిడతగా తెలుగుదేశం, జనసేన కలిసి దశ, దిశ మార్చివేసే సమగ్ర మ్యానిఫెస్టో త్వరలోనే ప్రకటించబోతున్నామని తెలిపారు.

# ఛైర్మన్‌గా పనగారియా

≫ తీసుకువచ్చిన నీతి ఆయోగ్‌కు తొలిఛైర్మన్‌గా అరవింద్ పనగారియాను 2015లో మోదీ సర్కారు నియమించింది. పనగారియా న్యూయార్క్‌లోని కొలంబియా వర్సిటీలో భారత ఆర్థిక శాఖ ఆచార్యులుగా పనిచేయడంతోపాటు ఆసియా అభివృద్ధిబ్యాంకు, ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, డబ్ల్యుటీఓవంటి అంతర్జాతీయ సంస్థల్లో వివిధ హోదాల్లో పనిచేసారు. ప్రస్తుత ఆర్థికసంఘం ఛైర్మన్‌సభ్యుల పదవీకాలం 2025 అక్టోబరు 31న ముగుస్తుంది. ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి ప్రతిగా నీతి ఆయోగ్‌కు తొలిఛైర్మన్‌గా పనగారియా పనిచేసారు. 1952 సెప్టెంబరు 30న జన్మించిన పనగారియా ఉన్నత విద్యాభ్యాసం అనంతరం న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీలో ఆర్థికశాస్త్రప్రొఫెసర్‌గా పనిచేసారు.ప్రతి ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వం ఆర్థిక కమిషన్‌ను ఏర్పాటుచేస్తే కేంద్రం, రాష్ట్రాలమధ్య పన్నుల వాటాలను కోరుతుంది. ప్రభుత్వ ఆర్థికవనరులపై తగిన సిఫారసులు కూడాచేయాలని కోరుతుంది. ప్రస్తుతం కేంద్రానికి పన్నుల్లో 42శాతం వాటాలున్నాయి. కమిషన్ తన నివేదికను 2025 అక్టోబరు 31వ తేదీలోగా అందచేస్తే రానున్న ఐదేళ్లకాలానికి మొత్తం సిఫారసులు అందిస్తుంది. తదుపరి సంవత్సరం 2026 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ప్రారంభం అవుతుంది.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:31/12/23

DAY - SINGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 146966
2nd Prize Rs.7000/- 58228
3rd Prize Rs.3500/-
23221 30983 39816 45613 48924
60838 77035 84674 96835 99436
4th Prize Rs.200/-
0216 1161 3087 6208 6334 7956 8036
8734 8866 9330
5th Prize Rs.100/-
0109 1882 2116 2164 3213 3675 3692
7200 7960 9695
6th Prize Rs.50/-
0096 1141 2552 4324 6315 7967 9503
0107 1197 2609 4432 6330 8272 9559
0178 1224 2744 4439 6620 8294 9596
0255 1234 2756 4469 6646 8474 9736
0386 1349 2764 4580 6849 8482 9763
0393 1749 3118 4754 6998 8554 9829
0414 1768 3206 4940 7105 8617 9866
0487 1815 3224 5023 7133 8649 9867
0490 1955 3490 5063 7176 9014 9892
0580 1959 3672 5332 7284 9093 9900
0614 2118 3764 5510 7302 9112
0807 2132 3826 5513 7552 9140
0861 2196 3961 5601 7610 9221
1081 2299 4181 6104 7611 9431
1113 2491 4286 6253 7942 9472

DAY - KUIL SERIES Dr No:219
1st Prize Rs.100000/- 761807
2nd Prize Rs.7000/- 96604
3rd Prize Rs.3500/-
10264 31017 32814 40057 79122
82151 87781 91376 97972 98056
4th Prize Rs.200/-
0776 0961 1345 2909 3313 5875 5974
5992 7741 9286
5th Prize Rs.100/-
0814 1673 1675 1803 2307 3190 4336
4428 7936 8241
6th Prize Rs.50/-
0275 1373 2449 3624 5339 7057 8722
0345 1426 2589 3659 5482 7076 9061
0400 1490 2600 4131 5516 7250 9099
0408 1551 2616 4192 5877 7440 9172
0417 1709 2642 4284 5948 7503 9198
0439 1979 2657 4318 5966 7729 9243
0547 2114 2722 4517 5998 8039 9403
0921 2148 2735 4554 6049 8103 9507
1067 2181 2751 4569 6144 8135 9529
1089 2190 2953 4672 6243 8181 9602
1113 2217 3029 4739 6257 8325
1122 2245 3234 4949 6474 8449
1126 2302 3424 4964 6535 8542
1127 2306 3463 4990 6677 8623
1354 2399 3490 5322 6726 8718

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:31/12/23

DAY - ROSA SERIES Dr No:219
1st Prize Rs.100000/- 924600
2nd Prize Rs.7000/- 85857
3rd Prize Rs.3500/-
02118 08353 13970 26844 41151
47958 57277 70733 71835 98528
4th Prize Rs.200/-
0692 1701 1989 3244 6487 6598 7131
9236 9320 9777
5th Prize Rs.100/-
1616 2283 2466 3825 4028 5908 5980
8376 8762 9080
6th Prize Rs.50/-
0047 1502 3160 4985 6076 7545 8715
0327 1822 3265 5005 6101 7742 9099
0370 1831 3476 5208 6119 7788 9164
0407 1985 3511 5237 6137 7935 9212
0408 2268 3527 5283 6289 7993 9418
0699 2295 3655 5305 6303 8048 9592
0711 2449 3739 5390 6305 8180 9657
0719 2460 3749 5395 6498 8181 9733
0743 2576 4064 5427 6839 8218 9779
0977 2702 4279 5439 6854 8254 9890
1142 2710 4401 5462 7135 8318
1149 2726 4535 5514 7247 8444
1231 2833 4580 5565 7357 8477
1354 3017 4646 5682 7434 8510
1470 3117 4740 5785 7483 8590

DAY - DEAR SERIES Dr No:219
1st Prize Rs.100000/- 463124
2nd Prize Rs.7000/- 67323
3rd Prize Rs.3500/-
10604 16673 26060 34024 63572
66041 74068 80157 84764 86442
4th Prize Rs.200/-
0148 1096 2964 5286 5315 5594 8515
8583 9848 9992
5th Prize Rs.100/-
1855 2670 4073 4433 4958 5317 5601
5698 6587 9663
6th Prize Rs.50/-
0219 2336 3141 4338 5966 7385 9270
0409 2435 3204 4437 5968 7767 9355
0468 2551 3226 4475 6109 7806 9423
0536 2595 3382 4578 6281 7940 9480
0724 2597 3410 4612 6359 8032 9543
0751 2701 3568 4839 6615 8143 9555
0851 2719 3577 4929 6816 8189 9623
0873 2831 3606 5122 6843 8276 9640
0955 2877 3654 5200 6942 8384 9843
0979 2894 3726 5455 6957 8593 9948
1130 2935 3780 5463 6980 8676
1330 3047 3797 5605 7013 8816
1379 3057 4006 5621 7121 9096
1585 3065 4205 5679 7172 9119
1862 3098 4234 5722 7360 9202

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:31/12/23

DAY - THANGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 818999
2nd Prize Rs.7000/- 45031
3rd Prize Rs.3500/-
04526 42402 46398 50418 52813
62010 77300 80655 92917 96403
4th Prize Rs.200/-
0558 2130 4501 5545 5945 6022 6056
6577 6920 7839
5th Prize Rs.100/-
1677 1804 2282 2558 2836 4476 5952
7608 8764 9941
6th Prize Rs.50/-
0013 1836 3094 4654 6139 7487 8883
0048 1843 3195 4719 6216 7755 8917
0134 1916 3280 4750 6267 7759 8925
0549 2016 3440 4852 6313 7811 9123
0658 2050 3468 4942 6357 8095 9160
0739 2080 3772 4972 6427 8196 9294
0855 2218 4187 5140 6713 8204 9371
0932 2342 4195 5459 6722 8238 9514
1117 2387 4227 5614 6787 8243 9758
1260 2393 4382 5767 6846 8290 9997
1600 2490 4391 5873 6866 8346
1636 2687 4409 5927 6880 8406
1660 2731 4586 6034 7204 8582
1715 2903 4613 6040 7222 8619
1823 2924 4643 6127 7268 8639

DAY - VAIRAM SERIES Dr No:78
1st Prize Rs.50000/- 386773
2nd Prize Rs.7000/- 09836
3rd Prize Rs.3500/-
05139 06191 16562 19404 28770
32129 34290 49580 51935 58451
4th Prize Rs.200/-
0356 1287 2989 4996 5053 5368 6170
6503 9029 9878
5th Prize Rs.100/-
1122 1253 2870 3531 4113 4520 4997
6995 7623 7737
6th Prize Rs.50/-
0050 1183 2199 3571 5211 6914 8292
0139 1212 2225 3648 5223 7115 8344
0161 1213 2407 3681 5744 7258 8428
0360 1217 2529 3940 5957 7345 8592
0630 1352 2566 3963 5995 7465 8889
0631 1360 2583 4030 6089 7502 9170
0756 1422 2729 4130 6162 7534 9269
0764 1512 3042 4298 6194 7547 9548
0788 1526 3063 4390 6489 7756 9584
0794 1737 3098 4808 6571 7809 9616
0821 1749 3116 4838 6608 7839
0828 1947 3354 4899 6665 7858
0963 2004 3372 4936 6774 7885
0978 2096 3387 4953 6822 8178
0996 2159 3517 5070 6886 8179

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:31/12/23

DAY - NALLANERAM SERIES Dr No:219
1st Prize Rs.50000/- 449702
2nd Prize Rs.7000/- 98414
3rd Prize Rs.3500/-
18679 20161 25626 36282 39494
48663 48788 56407 85216 89784
4th Prize Rs.200/-
1072 1563 3849 4018 4282 6971 8206
9236 9391 9622
5th Prize Rs.100/-
1458 1620 2056 2344 2458 3007 4176
4849 5523 7967
6th Prize Rs.50/-
0131 1521 2567 3932 5397 7373 8982
0521 1531 2741 3975 5475 7395 9066
0595 1598 2900 3995 5482 7427 9143
0836 1640 2984 4081 5638 7753 9320
0940 1660 3152 4210 5767 7758 9392
0967 1710 3156 4415 5876 7760 9432
0985 1808 3441 4637 6103 7937 9625
1054 1841 3451 4739 6365 8010 9802
1129 1955 3486 4772 6367 8018 9806
1167 1983 3523 4798 6562 8272 9914
1227 2006 3581 4943 6619 8337
1233 2063 3661 5034 6750 8517
1250 2255 3702 5131 7034 8597
1295 2311 3725 5201 7327 8647
1461 2373 3929 5355 7359 8660

DAY - MANI SERIES Dr No:78
1st Prize Rs.50000/- 218595
2nd Prize Rs.7000/- 65191
3rd Prize Rs.3500/-
02671 05319 06198 16748 28306
46409 46481 51360 70581 93292
4th Prize Rs.200/-
0253 1740 1744 2301 3948 4433 7429
7892 8869 9994
5th Prize Rs.100/-
1965 2690 4250 4623 4744 5380 6517
6838 7635 8725
6th Prize Rs.50/-
0066 1194 3066 3879 5740 8196 9382
0182 1299 3162 4166 5944 8232 9397
0421 1327 3243 4382 6037 8293 9577
0476 1727 3264 4421 6106 8348 9597
0481 1755 3294 4501 6320 8649 9699
0573 1907 3344 4540 6451 8651 9719
0580 2205 3348 4621 6753 8821 9787
0583 2228 3529 4874 6935 8847 9886
0668 2230 3539 5041 7011 8955 9899
0676 2430 3626 5256 7513 9060 9970
0712 2432 3670 5298 7552 9064
0764 2721 3671 5333 7749 9199
1048 2725 3745 5499 7784 9232
1091 2760 3789 5571 7911 9334
1155 3031 3824 5713 7997 9377

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:31/12/23

DAY - KUMARAN SERIES Dr No:219
1st Prize Rs.50000/- 564825
2nd Prize Rs.7000/- 53760
3rd Prize Rs.3500/-
00874 09457 27756 31484 38967
56850 60966 65414 80172 84592
4th Prize Rs.200/-
0411 1744 2144 2199 2591 2816 5514
6104 6242 6834
5th Prize Rs.100/-
0360 1210 1413 2275 2560 6433 6559
6594 6895 7409
6th Prize Rs.50/-
0021 2715 3695 5143 6716 7830 9330
0073 2740 3777 5194 6764 7891 9426
0156 2878 3857 5236 6877 7919 9533
0158 2914 3934 5254 7006 7923 9643
0339 3066 3963 5427 7144 8101 9717
0557 3175 4091 5550 7225 8553 9768
0742 3177 4167 5591 7252 8678 9817
0744 3243 4227 5595 7382 8807 9845
0924 3279 4345 5726 7500 8973 9918
1122 3289 4508 5816 7525 9040 9956
1167 3326 4624 5838 7528 9161
1376 3336 4799 5937 7686 9196
1618 3359 4933 6060 7748 9224
1815 3401 4976 6281 7750 9240
2574 3574 5089 6297 7787 9255

DAY - VISHNU SERIES Dr No:219
1st Prize Rs.50000/- 635560
2nd Prize Rs.7000/- 32125
3rd Prize Rs.3500/-
00656 03474 17042 30863 46134
47043 50761 55508 57145 58664
4th Prize Rs.200/-
0777 0969 2089 2867 3560 4013 4591
7923 8141 9928
5th Prize Rs.100/-
2771 3897 4065 4607 5233 5626 7053
8111 9744 9827
6th Prize Rs.50/-
0029 1772 3538 4781 6309 7660 9290
0126 1839 3579 4791 6422 7889 9340
0196 1972 3580 4896 6619 8030 9381
0239 2005 3635 4904 6658 8086 9463
0579 2018 3947 5052 6709 8448 9523
0660 2161 3952 5059 6732 8465 9559
0731 2344 4011 5122 6737 8519 9591
0739 2581 4039 5169 6760 8533 9825
0861 2591 4057 5520 6972 8618 9878
0873 2957 4092 5835 7105 8837 9910
0902 3086 4093 5843 7246 8848
0912 3280 4172 5962 7364 8890
1049 3310 4643 6019 7434 8987
1285 3331 4687 6219 7452 8992
1498 3473 4761 6257 7592 9079

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:31/12/23

SWARNALAXMI SERIES Dr No:219
1st Prize Rs.50000/- 843954
2nd Prize Rs.7000/- 87127
3rd Prize Rs.3500/-
19675 21449 32473 43406 54752
65561 76389 87419 98543 98823
4th Prize Rs.200/-
0085 2896 3129 4149 5867 6519 6827
8355 8413 8493
5th Prize Rs.100/-
0166 0322 1669 3589 6760 6850 7997
8592 9056 9578
6th Prize Rs.50/-
0147 0982 2167 3630 5405 7178 8637
0149 1002 2258 3658 5648 7220 8784
0218 1014 2404 3672 5739 7248 8820
0260 1088 2481 4029 5849 7331 8875
0271 1102 2506 4039 5936 7797 9057
0285 1131 2729 4153 6109 7799 9078
0293 1533 2740 4246 6192 7867 9237
0331 1565 2761 4328 6230 7972 9605
0343 1567 2902 4391 6311 8278 9677
0387 1580 2910 4555 6496 8330 9729
0609 1730 3111 4670 6505 8359
0665 1780 3162 4683 6509 8376
0684 1852 3223 4920 6644 8391
0737 1855 3448 5135 6656 8477
0927 2068 3616 5299 7059 8527

DAY - LION SERIES Dr No:78
1st Prize Rs.50000/- 742124
2nd Prize Rs.7000/- 64205
3rd Prize Rs.3500/-
18143 29208 31834 42935 53578
64948 75928 86296 86843 97672
4th Prize Rs.200/-
0264 0972 1468 3770 4786 6643 7322
7388 8828 9169
5th Prize Rs.100/-
0662 1892 2207 4464 4655 6769 7766
7854 8054 8763
6th Prize Rs.50/-
0022 2074 3570 5030 6737 7930 8935
0082 2216 3584 5044 6901 7945 9030
0134 2254 3595 5329 6919 8284 9380
0184 2297 3637 5370 7147 8312 9429
0301 2558 3681 5438 7286 8324 9493
0325 2582 3741 5501 7319 8338 9508
0381 2584 3761 5542 7356 8359 9658
0689 2591 3846 5874 7534 8409 9770
0751 3075 3875 5995 7570 8468 9807
0757 3236 4071 6094 7596 8486 9964
0816 3325 4155 6189 7659 8515
0874 3401 4208 6191 7703 8540
1618 3419 4507 6349 7733 8568
1836 3428 4710 6375 7875 8641
1937 3541 4830 6614 7917 8765

# ఆశల పల్లకిలో పార్టీల నేతలు

వెంకటశివుడు యాదవ్, పెరుమాళ్ల జీవానందరెడ్డి, సిని నటుడు రాజ్‌కుమార్ పేర్లు కూడా వినిపిస్తున్నారు. శింగనమల అసెంబ్లీ స్థానానికి ఎవరి పేరు ఇంకా ఖరారు కాలేదు. పార్టీ పరిశీలనలో ఎంఎస్.రాజు, బండారు శ్రావణిశ్రీ, మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్, రిటైర్డ్ జడ్జి పేరులు ప్రముఖంగా వినిపిస్తోంది. అనంతపురం అర్బన్‌స్థానానికి టిడిపి తరుపున నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ప్రముఖంగా వినిపిస్తోంది. ఈ స్థానంలో టిడిపి తరుపున అనంతపురం అర్బన్ బ్యాంకు అధ్యక్షులు జెఎల్.మురళీ, మాజీ రాజ్యసభ సభ్యుడు సైఫుల్లా కుమారుడు కెఎం జకీవుల్లా, టిడిపి మైనార్టీ సెల్ నాయకులు సాలర్‌బాషా, అడ్వకేట్ ఆదెప్ప తదితర పేర్లు ప్రచారంలో ఉన్నాయి. ఉరవకొండ స్థానానికి టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పేరు ఖరారైనట్లే. ఇక్కడ ఆయనే ఎన్నికల గోదాములోకి దిగనున్నారు. రాయదుర్గం అసెంబ్లీ స్థానానికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేరు ఖరారైనట్లే. ఇక్కడ మరో ఇద్దరి పేర్లు వినిపిస్తున్నప్పటికీ కాలవ శ్రీనివాసులు పేరే అధిష్టాన వర్గం ప్రకటించే ఛాన్స్ ఉంది. ఆ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు టిడిపి నాయకులు ఆశల పల్లకిలో ఉంటూ వారి ప్రయత్నాలు వీడటం లేదు. కళ్యాణదుర్గం శాసనసభ స్థానానికి టిడిపి టికెట్ ఎవరికి ఇస్తారన్నది సస్పెన్స్‌గా ఉంది. పార్టీ కోసం పని చేసిన వారికి ఇస్తారా.. ఇతరులు వచ్చి గద్దలా తన్నుకుపోతారా అన్నది చర్చనీయాంశంగా మారింది. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వర్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి కుటుంబం ఈ స్థానం టికెట్టు కోసం నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడుతున్నారు. ఇద్దరు జనం వద్దకెళ్తున్నారు. ఈ స్థానంలో మరో ఇద్దరు కొత్తవారి పేర్లు వినిపిస్తున్నాయి. ఆర్థికంగా బలమున్న ఓ కన్‌స్ట్రక్షన్ అధినేత పేరు కూడా ఇక్కడ వినిపిస్తోంది. కదిరి శాసనసభ స్థానంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పేరు దాదాపు ఖరారైనట్లే. టికెట్లు ప్రకటించడమే ఆలస్యం. పుట్టపర్తి శాసనసభ స్థానంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేరు దాదాపు ఖరారైట్లే. ఇక్కడ ఇద్దరు ముగ్గురు టీడీపీ బీసి నాయకులు ముఖ్యంగా వడ్డెర్ల సామాజిక వర్గం వారు టికెట్లు ఆశిస్తున్నారు. మడకశిర శాసన సభ స్థానానికి ముగ్గురు నలుగురు పేర్లు పరిశీలనలో ఉన్నప్పటటికీ టికెట్లు ఎవరికి ఇస్తారన్నది సస్పెన్స్‌గా ఉంది. మాజీ ఎమ్మెల్సీ మడకశిర టిడిపి నాయకుడు గుండుమల తిప్పేస్వామి ప్రతిపాదించిన వారికి అక్కడ టిడిపి టికెట్టు దక్కే అవకాశం ఉంది. పెనుకొండ శాసనసభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథి టిడిపి మహిళా నాయకురాలు సబితమ్మ నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడుతున్నారు. నిత్యం జనంలో ఉంటూ టికెట్టు కోసం పోరాడుతున్నారు. ఈ ఇద్దరిలో ఒకరికి అసెంబ్లీ టికెట్టు ఇస్తే మరొకరిని హిందూపురం ఎంపి స్థానానికి పంపే అవకాశం కూడా ఉంది. ధర్మవరం స్థానానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ గంపెడు ఆశ పెట్టుకున్నారు. అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కూడా టిడిపి టికెట్టు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. పరిటాల శ్రీరామ్ టికెట్టు తమకే అని చెప్పారని అందువల్లనే పార్టీ కార్యక్రమాలు చేస్తున్నానని తన సన్నిహితులతో చెబుతున్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని, తమకే టికెట్టు దక్కుతుందని గోనుగుంట్ల కూడా తన సన్నిహితుల వద్ద చెబుతూ వెయిట్ అండ్‌సి అంటూ దాటవేస్తున్నారు. హిందూపురం శాసనసభ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే బాలకృష్ణపేరు దాదాపు ఖరారైట్లే. రాప్తాడు శాసనసభ స్థానానికి మాజీ మంత్రి పరిటాల సునీత పేరు దాదాపు ఖరారైట్లే. ఇప్పటికే నియోజకవర్గంలో పరిటాల సునీత చురుగ్గా పర్యటిస్తున్నారు.

అధికార వైఎస్ఆర్‌సిపిలో రాబోయే ఎన్నికల్లో తలపడేందుకు పలువురు అభ్యర్థులు పోటాపోటీగా సన్నాహాలు చేస్తున్నారు. తాడిపత్రి శాసనసభ స్థానానికి వైసీపీ తరుపున సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేరు దాదాపు ఖరారైనట్లే. ఒక్కడ ఒకరిద్దరు టికెట్లు ఆశిస్తున్నప్పటికీ పెద్దారెడ్డి వైపే పార్టీ అధిష్టాన వర్గం మొగ్గు చూపుతోంది. గుంతకల్లు శాసనసభ స్థానానికి సిటి ంగ్ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేరు దాదాపు ఖరారైట్లే.

# వెలుగులు చిమ్ముతూ నవోదయం

≫ మరికొన్ని ప్రపంచదేశాల్లో ముందుగానే కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభం అవుతున్నాయంటే ఆశ్చర్యం కలుగకమానదు. ప్రపంచంలో భారత్‌కంటేముందుగానే కొన్ని దేశాల్లో కొన్ని గంటల తేడాతోముందుగానే కొత్తసంవత్సర వేడుకలు ప్రారంభం అవుతాయి. పసిఫిక్ ద్వీపకల్పదేశాలయిన టోంగా, సమోవా, కిరిబాటి, న్యూజిలాండ్, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు భారత కాలమానంప్రకారం తెల్లవారుఝామున 3.30 గంటలకే వేడుకలు ప్రారంభం అవుతాయి. ఇక న్యూజిలాండ్‌లో ఆదివారం సాయంత్రంనుంచే కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభం అవుతాయి. ఇదే సమయానికి దక్షిణకొరియా, ఉత్తరకొరియా దేశాలు కొత్తసంవత్సరంలోకి అడుగుపెడతాయి. ఇక భూటాన్,నేపాల్, బంగ్లాదేశ్‌లు మనకంటే 30 నిమిషాలముందు కొత్తసంవత్సరంలోకి ప్రవేశిస్తాయి. ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో సిడ్నీ హార్బర్ వద్ద లేజర్‌షోలు జిగేల్‌మనిపించాయి.సూర్యోదయ భూమిగాపేరున్న జపాన్‌లో మనకంటే మూడున్నరగంటల ముందే కొత్తసంవత్సరంలోకి ప్రవేశించింది. 2024 సంవత్సరం భారత్‌దేశంలోకి అడుగుడిన సమయం తర్వాత సుమారు 43 దేశాలు ఒకేసారి కొత్త సంవత్సరంలోకి వస్తున్నాయి. భారత్‌లో జనవరి ఒకటి ఉదయం 10.30 గంటల తర్వాత అమెరికాలోనిన్యూయార్క్ నగరంకొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. భారత్‌లోకూడా చిన్న పెద్ద మహానగరాల్లో కొత్త సంవత్సర జోష్‌లో యువతరెచ్చిపోయారు. బైకులపై ర్యాలీలు తీస్తూ హ్యాపీ న్యూయిర్ అంటూ పెద్దపెట్టున నినాదాలుచేస్తూ హడావుడి సృష్టించారు. ఢిల్లీ,ముంబయి, కోల్‌కత్తా,చెన్నై హైదరాబాద్,లక్నో, పాట్నా, అహ్మదాబాద్, ప్రముఖ పర్యాటకప్రాంతం అయిన హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లా, జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్, జమ్ములోని వైష్ణోదేవి ఆలయం వద్దకు కొత్తసంవత్సర వేడుకల్లో పాల్గొనేందుకు వేలాదిగా పర్యాటకులు తరలివచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 01-01-2024, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.పంచమి మ.2.29, మఖ ఉ.8.35,
వ.సా.5.37-7.26,దు.మ.12.40-1.24
(2) మ.2.53-3.37, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం ఉ.6.00-7.00
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** శాస్త్ర సాంకేతిక విషయాలలో ఆసక్తి చూపుతారు. ఆర్థికంగా బలం చేకూరుతుంది.

**వృషభం :** ఉద్యోగులు ఊహించని ప్రమోషన్లు పొందుతారు. బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మిథునం :** సంఘంలో గౌరవం పొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగిస్తారు.

**కర్కాటకం :** ఆరోగ్యం మెరుగుపడుతుంది. మానసిక ప్రశాంతత పొందుతారు.

**సింహం :** మీ మాటల చాతుర్యంతో వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కన్య :** కాంట్రాక్టులు చేపట్టే వీలుంది. ప్రముఖుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది.

**తుల :** పారిశ్రామిక, సాంకేతిక, కళారంగాల వారికి యోగదాయకంగా ఉంటుంది.

**వృశ్చికం :** పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు.

**ధనుస్సు :** ఉద్యోగులకు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. దైవదర్శనం.

**మకరం :** రుణాలు తీరు ఊరట చెందుతారు. భూమి వివాదాలు తీరు నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం :** ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు. రెండు, మూడు విధాలుగా ఆర్థిక లాభాలు పొందుతారు.

**మీనం :** ఇంటా, బయటా ప్రోత్సాహం లభిస్తుంది. రాజకీయ రంగాల వారికి పదవియోగం. వాహన యోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 'కెప్టెన్ మిల్లర్' సెన్సార్ కంప్లీట్

నేషనల్ అవార్డు విన్నింగ్ సూపర్‌స్టార్ ధనుష్ తాజా పాన్‌ఇండియా మూవీ కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం సెన్సార్ పూర్తిచేసుకుంది.. సెన్సార్ బోర్డు యుబైఎ సర్టిఫికెట్ అందించింది.. జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా ఈచిత్రానిన విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు.. సంక్రాంతి శెలవులు ఈచిత్రానికి కలసిరా



నున్నాయి.. కెప్టెన్ మిల్లర్ అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే పీరియాడిక్ యాక్షన్ డ్రామా.. ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను టిజిత్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్ దిల్ త్యాగరార్జున్ త్యాగరాజన్ నిర్మించారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమా టీజర్ సంచలనం రేపింది.. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించింది.. సందీప్ కిషన్, డాక్టర్ శివరాజ్‌కుమార్ పవర్‌ఫుల్ పాత్రల్లో కన్పించనున్నారు. ఈచిత్రం తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

# ఘనంగా విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ వెండితెర అవార్డులు

విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ వెండితెర అవార్డులు–2023ను ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా సీనియర్ నటుడు మురళీమోహన్‌ను ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడారు.. సినీపెద్ద మురళీమోహన్‌గారు సినీ రంగంలో 50ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ సత్కారం జరగటం ఆనందంగా ఉందన్నారు. మురళీమోహన్‌గారి కోసం ఈ

### మురళీమోహన్‌కు ఘనసత్కారం

ఈవెంట్‌కు రావటం జరిగిందన్నారు. ఒక మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి మురళీమోహన్ గారని అన్నారు. ఆయన్ని సన్మా నించుకోవటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆయన ఒక సినీ యాక్టర్‌గా చూశాను రాజకీయనాయకుడిగా చూశానన్నా రు. బయట మంచి వ్యక్తిగా కూడ చూడటం జరిగిందన్నారు విష్ణు బొప్పన గారు విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ వెండితెర అవార్డుల ను క్రమం తప్పకుండా నిర్వహించటం అభినందనీయమని అన్నా రు. మురళీమోహన్ మాట్లాడుతూ, ఈ సన్మానం అందుకోవటం ఆనందంగా ఉందన్నారు.. విష్ణు బొప్పన గారు ఇలాగే అవార్డుల వేడుకలను కంటిన్యూట చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. తన 50 ఏళ్ల సినీకెరీర్ పూర్తయిన సందర్భంగా నటసింహ చక్రవర్తి బిరుదుతో సత్కరించటం చాలా ఆనందాన్ని కల్గిస్తోందన్నారు. విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత విష్ణు మాట్లాడుతూ, ఈ వేడుక ఇంత ఘనంగా జరగటం ఆనందంగా ఉందన్నారు. ఏటా పేద కళాకారులకు స్కూల్ ఫీజపులు లేదా ఆర్థికసాయం అందించటం జరుగుతోందన్నారు. ఈసారి వికాలంగులకు సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారి చే చెక్కులు అందజేయటం జరిగిందన్నారు.. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా మరెన్నో చేయాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో సీతారామం దర్శకువు హను రాఘవపూడి, తెలుగుచలనచిత్ర నిర్మాతల మండలి గౌరవ కార్యదర్శి టి. ప్రసన్నకుమార్, బింబిసార దర్శకుడు వశిష్ట, కమెడియన్ శ్రీనివాస్‌రెడ్డి, హీరోయిన్ ఎస్తేర్, గాయని హారిక నారాయణ, గాయకుడు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



## 90స్... చాలా అందమైన కథ తప్పకుండా అలరిస్తుంది: హీరో శివాజీ

హీరో శివాజీ, వాసుకి ఆనంద్ సాయి ప్రధాన పాత్రల్లో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రూపొందిన వెబ్‌సిరీస్ 90స్.. ప్రతి మధ్యతరగతి కుటుంబాన్ని ప్రతిబింబించే ఈ వెబ్‌సిరీస్‌ను ఎంఎన్‌ఓపీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజశేఖర్ మేడారం నిర్మిస్తున్నారు. నవీనన మేడారం సమర్పిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి స్పందన రాబట్టుకుంది..తాజాగా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. శివాజీ గురించి అతడి కొడుకు తన క్లాస్‌మేట్‌కు వివరించే సీన్‌తో ఆరంభైన ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పూరయింది.. శివాజీ లెక్కల మాస్టార్ చంద్రశేఖర్‌గా అలరించారు..



శివాజీ కుటుంబంబ, ఇల్లు , స్కూల్‌లో పిల్లల అల్లరి. ఇవన్నీ చాలా ఆహ్లాదకరంగా ఉన్నాయి.. అలనాటి అందమ్మైన జ్ఞాపకాలతో పాటు మధ్యతరగతి కుటుంబాల ఆనందాలు, సరదాలు సంఘర్షణలను ఎంతో అందంగా మనసుని హత్తుకునేలా ట్రైలర్‌లో చూపించారు. 90వ దశకం నాటి పరిస్థితులను ప్రతిబింబించేలా సినిమాటోగ్రఫీ, సెట్స్‌ను తీర్చిదిద్దారు.. సురేష్ బొబ్బిలి సంగీతం అందించారు. శివాజీ మాట్లాడుతూ, 90స్ చాలా అందమైన కథ అని అన్నారు. విన్న వంఎటనే చేయాలని అన్పించిందన్నారు. ఇది సెట్స్‌పైకి వెళ్తుందనగా నాకు బిగ్‌బాబస్ అవకాశం వచ్చిందన్నారు.ఆ అవకాశం గురించి టీంతో చెప్పానని, నా కోసం ముందుగఆనే షూటింగ్‌ను మొదలు పెట్టారన్నారు. కార్యక్రమంలో వాసుకి, దర్శకుడు ఆదిత్య హాసన్, నితిన్ చక్రవర్తి, మౌళి తదితరులు మాట్లాడారు.. ఈసిరీస్ తెలుగు ఓటిటి ఈటివి విన్ వేదికగా 2024 జనవరి 5వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.

## జనవరి 5న రానున్న'14డేస్ లవ్'



సుప్రియ ఎంటర్‌టైనింగ్స్ పతాకంపై హరిబాబు దాసరి నిరానమతగా అఖిల్ అండ్ నిఖిల్ సమర్పణలో నాగ రాజు బోదెం దర్శకత్వంలో నిర్మించిన యూత్ ఫుల్ అండ్ కుటుంబ కథా చిత్రం 14డేస్ లవ్... మనోజ్ పుట్టూర్ చాందిని భాగవని హీరోహీరోయిన్లుగా నటించారు. ఈచిత్రం లో రాజీ రవీంద్ర సనా సునూర్ కీలకపాత్రల్లో నటిం చారు.. అంజలి ఐడ్రీమ్ రాజా శ్రీధర్ తదితరులు నటించారు. కుటుంబ విలువలను కాపాడే యత్నంలో ఆ ఇంటి వారసులు ఎదుర్కొన్న సమస్యలు ఏంటి వారి మధ్య చిగురించిన ప్రేమకు ఎలాంటి ముగింపు దొరికింది.. అన్న కోణంలో దర్శకుడు నాగ రాజు బోదెం అత్యంత ఆసక్తికరంగా చిత్రీకరిం చారు.. సంప్రదాయ విలువలున్న ఈచిత్రం జనవరి5న విడుదలకు సిద్ధంగా ఉంది.




లేటెస్ట్ ఫొటో షూట్: కియారా అద్వానీ

## ఒక మంచి సినిమాగా ప్రేక్షకుల ఆదరణ

ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయం అవుతున్నసినిమా సర్కారు నౌకరి.. ఈచిత్రంలోభావన హీరోయిన్‌గా నటించింది.. సర్కారు నౌకరి చిత్రానిన ఆర్కే టెలీషో బ్యానర్‌పై దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరరావు నిర్మించారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. సర్కారు నౌకరి సినిమా న్యూఇయర్ సందర్భంగా జనవరి 1న విడుదల కానుంది.. ఈసందర్భంగా ఆదివారం మీడియాకు ప్రదర్శన చేశారు..హీరోర ఆకాష్ మాట్లాడుతూ, ఈచిత్రం



మా కెరీర్‌కు ఫస్ట్‌స్టెప్ అన్నారు. కొత్త ఏడాదిలో మొదటిరోజు మీ ముందుకు రాబోతోందని అన్నారు.. ఈ మొదటి అడుగులోనే ప్రేక్షకులు విజయాన్నిఅందించి బ్లెస్ చేస్తారని ఆశిస్తున్నామన్నారు. సర్కారు నౌకరిలో ప్రభుత్వ ఉద్యోగి పాత్రలో మీకు కన్పిస్తానని, సొసైటీకి మంచి చేయాలనే తాపత్రయం ఒకవైపు,కుటుంబం, స్నేహితుల నుంచి ఎదుర్కొనే సంఘర్షణ మరోవైపు నా క్యారెక్టర్‌కు అన్ని ఎమోషన్స్ తీసుకొస్తాయన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు గంగనమోని శేఖర్, హీరోయిన్ భావన మాట్లాడారు.

## 'బబుల్‌గమ్'కు గొప్ప విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు

టాలెంటెడ్ డైరెక్టర్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయమైన చిత్రం బబుల్ గమ్.. ఘన విజయాన్ని అందుకుంది... మానస చౌదరి హీరోయిన్‌గా నటించిన ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేవ్వరి మూవీస్ నిర్మించింది.. డిసెంబర్ 29న విడుదలన ఈచిత్రం అద్భుతమైన స్పందనతో బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ను అందుకుంది.. ఈ



నేపథ్యంలో యూనిట్ పోస్ట్‌రిలీజ్ సెలబ్రేషన్స్‌ను గ్రాండ్‌గా నిర్వహించింది.. హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ, ప్రేక్షకులకు ధన్యవాదాలు అనాననరు. ఇది ప్రేమ, ఆత్మగౌరవానికి సంబంధించిన కథ అన్నారు. ప్రతిఒక్కరి జీవితంలో కచ్చితంగా జరుగుతూ ఉంటుందన్నారు. అందుకే ఈచిత్రానికి అందరూ కనెక్ట్ అవుతున్నారని అన్నారు.. స్పందన బాగా క్రేజీగాఉందన్నారు. దర్శకుడు రవికాంత్ మాట్లాడుతూ ఈచిత్రానికి అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. రేపటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లకు టూర్ చేస్తున్నామని తెలిపారు. ఇంత గొప్ప సక్సెస్‌ను అందించిన ఆడియెనన్స్‌కు కృతజ్ఞతలు అని తెలిపారు. కార్యక్రమంలో రైతు జొన్నలగడ్డ, శ్రీచరణ్ పాకాల తదితరులు

## 2023 నా కెరీర్‌లో మర్చిపోలేనిది: నటుడు శ్రీతేజ్



2023 కూడ తన నట జీవితంలో మర్చిపోలేని విధంగా అభివర్ణించారు నటుడు శ్రీతేజ్. ప్రస్తుతం పలు చిత్రాల్లో బిజీగా నటిస్తున్నారు. అందులో పుష్ప2 కూడ ఉంది.. తాజాగా తన కెరీర్ గురించి మీడియాతో మాటాడ్లడారు.. ఇటీవల విడుదలైన మంగళవారం ఘన విజయం సాధించిందన్నారు.. తనకు మంచి పేరు తెచ్చిందన్నారు. ఈచిత్రంలో గురజ రోల్‌కు నన్ను ఎంపిక చేసినందుకు దర్శకుడు అజయ్ భూపతిగారికి థాంక్స్ అన్నారు.. అలాగే నిర్మాత సురేష్‌గారు, స్వాతిగార్లకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈరోల్ గురించి చెప్పినపుడు డిఫరెంట్ వేరియేషన్స్ అనుకున్నామన్నారు. ఈ పాత్ర గురించి విజువల్‌గానే నేను చాలాథ్రిల్ అయ్యానని అన్నారు.. మరో కొత్త రకం పాత్రను చేసే అవకాశం దొరికింది అని హ్యాపీగా ఫీలయ్యాయనని అన్నారు. ఇపుడు సినిమా సూపర్ హిట్ కావటంతో ఆ సంతోషం డబుల్ అయ్యిందన్నారు.. రవితేజ గారి రావణాసురలో దేవరాజ్ రోల్ చేశానని, మంచి రోల్ ఇచ్చినందుకు మేకర్స్‌కు ధన్యవాదాలు అని తెలిపారు. నిర్మాత అభిషేక్‌గారికి తనను ఎంతగానో ప్రోత్సహించిన హీరో రవితేజగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఇదే ఏడాది నటించిన దళారి సినిమా కూడ రిలీజ్ అయ్యిందన్నారు.. నిర్మాత వెంకట్‌గారికి దర్శకుడు గోపాల్ గారికి థాంక్స్ అన్నారు. 2023 నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. 2024లో హీరోగా నటిస్తున్న బహిష్కరణ వెబ్‌సిరీస్ జీ5లో స్ట్రీమింఫ్ కాబోతోందని అన్నారు. ర్యాంబో చిత్రం అన్నారు. నా రాబోయే చిత్రాలను కూడ ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు..

## కల్ట్.. హిలేరియస్‌గా ఉంటుంది: విశ్వక్‌సేన్



మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ మల్టీ ట్యాలెంటెడ్ హీరోగా వైవిధ్యమైన పాత్రలతో మెప్పిస్తున్నారు. యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించటానికి తన హోం బ్యానర్ వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్‌లో చిత్రాలను తీయాలని నిర్ణయించుకున్నారు. 25 మంది కొత్త యాక్టర్స్‌ను పరిచయంచేస్తున్నారు.. తన కొత్త ప్రొడక్షన్ వెంచర్ 3ను తాజాగా అనౌన్స్‌చేశారు.. ఈచిత్రానికి కల్ట్ అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. కామెడీథ్రిల్లర్‌గా తెరకెక్కుతునన ఈ చిత్రానికి కథను అందించిన విశ్వక్‌సేన్, తాజుద్దీన్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. ప్రొడక్షన్ లాంచ్ ఈవెంట్‌లో విశ్వక్‌సేన్ మాట్లాడారు.. యదార్థంగా జరిగిన సంఘటన నుంచి స్ఫూర్తి పొంది ఈచిత్రాన్ని రాశానని అన్నారు. ఈచిత్రంతో తాజుద్దీన్ గారిని దర్శకుడిగా పరిచయం చేస్తున్నానని తెలిపారు. ఇందులోముగ్గురు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు లీడ్ పాత్రల్లో ఉంటారన్నారు..ఈచిత్రం ద్వారా 25 మంది కొత్త నటులు పరిచయంఅవుతున్నారని తెలిపారు. ఈచిత్రం చాలా హిలేరియస్‌గా ఉంటుందని, ఒక మంచి సందేశం కూడ ఉంటుందన్నారు.. దర్శకుడు తాజుద్దీన్ మాట్లాడుతూ, ఇది నాకు మొదటి చిత్రమన్నారు. విశ్వక్‌గారు ఈసినిమా కథ చెప్పినపుడు చాలా థ్రిల్లింగ్ అన్పించిందన్నారు. త్వరలో ఈచిత్రం ప్రారంభం కానుంది..



## కీలక షెడ్యూల్ కంప్లీట్

ప్రామిసింగ్ యంగ్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, దర్శకుడు సాగర్ చంద్ర, ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ నిర్మిస్తున్న యూనిక్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ బిఎస్ఎస్10 కోసం కలిసి పనిచేస్తున్నారు. రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు.. హరీష్ కట్టా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌న...ఈ హైబడ్జెట్ చిత్రం టాప్ ప్రొడక్షన్ వాల్యూస్, రిచ్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో కీలకమైన షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా మేకర్స్ కొన్ని వర్కింగ్ స్టిల్స్‌ను విడుదలచేశారు.. మేకర్స్,ఆసిక్తకరమైన అప్‌డేట్ ఇచ్చారు.. టైటిల్ ఫస్ట్‌లుక్ జనవరి 3న శ్రీనివాస్ బెల్లంకొండ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నారు.. బెల్లంకొండను పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేయటానికి సాగర్ కె.చంద్ర పవర్‌ఫుల్ స్క్రిప్టును రాసుకున్నారు. ఈచిత్రంలో కొంతమంది ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.

# సీఎం సభకు ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు


సభా స్థలాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ నాగ నరసింహారావు

## కమిషనర్ నాగ నరసింహారావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాల్గొనే బహిరంగ సభా వేదిక వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని కాకినాడ నగరపాలక సంస్థ కమీషనర్ సిహెచ్ నాగ నరసింహారావు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన సీఎం సభ జరగనున్న ఆర్ఎంసి గ్రౌండ్ ఆవరణను వివిధ విభాగాల అధికారులతో కలిసి సందర్శించారు. చేపట్టాల్సిన ఏర్పాటుపై సూచనలు ఇచ్చారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాధిపతులు, స్పెషలాఫీసర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సభా వేదిక వద్ద పారిశుద్ధ్యం, బహిరంగ సభకు హాజరయ్యే ఫించన్ దారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. పింఛన్ సొమ్మును రూ.2750 నుంచి రూ.3000కు పెంపుదల చేసి కార్యక్రమాన్ని సీఎం కాకినాడ నుంచి ప్రారంభిస్తారన్నారు. ముత్తా గోపాలకృష్ణ వారధి, రాగిరెడ్డి కళాక్షేత్రం, స్కేటింగ్ రింక్‌లను కూడా సీఎం ప్రారంభిస్తారన్నారు. సీఎం సభ జరిగే ప్రాంగణం వద్ద ఆయా విభాగాధిపతులకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేలా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్య కుమారి, కార్యదర్శి ఎం. ఏసుబాబు, డిప్యూటీ కమీషనర్ కోన శ్రీనివాస్, డిసిపి హరిదాస్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ క్రరి సత్యనారాయణ, ఉద్యాన సహాయ సంచాలకులు టివీ శిరిల్, ఈఈలు వెంకటరావు, మాధవి, ఏఓ శిరీష్, టిడిఆర్ఓ మానే కృష్ణమోహన్, సిటీ మిషన్ మేనేజర్ దేగలవెంకటరాజు, శానిటరీ సూపర్వైజర్లు జిలానీ, రాంబాబు, స్పెషల్‌ఆఫీసర్లు పాల్గొన్నారు.



# ఎందుకు పార్టీ పెద్దలు సిఎం జగన్‌ను కలువనివ్వడంలేదు: మాజీ మంత్రి డొక్కా

**విజయవాడ,డిసెంబరు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం జగన్మోహన్‌రెడ్డి మాట తాము జవదాటేది లేదని స్పష్టంచేసారు.ఒక మాజీ మంత్రిగా, ఎంఎల్‌సీగా తనకు సీఎం జగన్‌ను కలిసే అవకాశం లేదన్నారు.ఇందుకు కొందరు అనుసరిస్తున్న విధానం అన్నారు.నాయకుని నిర్ణయాలకు వ్యతిరేకులం కాని,తమను ఎందుకు వీరు సీఎం జగన్‌ను కలువనివ్వరని ప్రశ్నించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ పెద్దలు కలుగజేసుకుని ఒక్కసారి సీఎంను కలిసే అవకాశం కల్పించాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. తనను సంప్రదించకుండానే తాడికొండకు సమన్వయకర్తగా నియమించారన్నారు. ఎవ్వరు ఎన్ని విమర్శలు చేసినా తాను అక్కడ పనిచేసానన్నారు. నియామకం తర్వాత వారం రోజులకే సర్వేలు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఆగిపొమ్మని చెప్పారని తెలిపారు. మళ్లీ కొద్ది రోజులకు తాడికొండ నుంచి తానే పోటీ చేయాలని చెప్పారని వెల్లడించారు. తర్వాత తనను తొలగించి కత్తెర సురేశ్ కుమార్‌కు సమన్వయ కర్తగా బాధ్యతలు అప్పగించారన్నారు. ఇప్పుడు సుచరితను నియమించారన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు సుచరిత గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. పార్టీ తనకు ఎంతో విలువనిచ్చిందన్నారు.సీఎం జగన్‌కు తనపై నమ్మకం ఉందన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో పార్టీ పెద్దలు ఎందుకు అడ్డుకుంటున్నారో అర్థం కాదన్నారు.

# కవి, రచయిత డాక్టర్ భాస్కర యోగికి సత్కారం

**జగ్గయ్యపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో కవి, రచయిత డాక్టర్ భాస్కర యోగిని ఆధ్యాత్మికవేత్త, శ్రీగాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకులు చిట్టా లక్ష్మీనరసింహాశాస్త్రి ఘనంగా సన్మానించారు. రాజకీయ విశ్లేషకులుగా, విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్ భావాలు కలిగి ధర్మప్రచారం చేస్తున్న డాక్టర్ భాస్కరయోగి ధన్యులని ఈసందర్భంగా లక్ష్మీ నరసింహాశాస్త్రి కొనియాడారు. సమగ్ర మానవ వికాసమే వేద విద్య అంటూ మానవసేవే మాధవ సేవ అనేది ప్రతి ఒక్కరికి శిరోధార్యం కావాలని, ఇందుకు డాక్టర్ భాస్కరయోగి స్ఫూర్తిని పాదుకొల్పారని లక్ష్మీనరసింహాశాస్త్రి అభినందించారు.


భాస్కర యోగిని సత్కరిస్తున్న చిట్టా లక్ష్మీనరసింహాశాస్త్రి

# ఆదిత్యునికి వేదోక్తంగా పూజాదికాలు


భవానీ మాల దీక్ష విరమణల సందర్భంగా ఆలయంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇఓ, చైర్మన్‌లు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా నిర్వహించే సూర్యోపాసనను అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. నాలుగు వేదాల పండితులు మంత్రోచ్చారణలు పఠిస్తుండగా అర్చకస్వాములు సూర్యనమస్కారాలు, షోడశోపచార పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.

**భక్తులతో దుర్గమ్మ ఆలయం కిటకిట:** దుర్గమ్మ ఆలయం ఆదివారం భక్తజనంతో కిటకిటలాడింది. ఆదివారం సందర్భంగా పెద్ద ఎత్తున నగరంతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాలనుండే కాక రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు. నిత్య ఆర్జితసేవలైన శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవర్ణార్చన, శాంతికళ్యాణం, ఇతర పూజాధికాలను వేదోక్తంగా నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్ని సౌకర్యాలు అందేలా, దుర్గమ్మ దర్శనం త్వరగా అయ్యేలా ఇఓ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు.

**దుర్గమ్మ చెంత విదేశీ వనతి ఆనంద తాండవం:** దుర్గమ్మను అర్చించే క్రమంలో దుర్గమ్మ ఆలయంలో నిత్యం నిర్వహించే ధర్మపథం కార్యక్రమంలో భాగంగా విదేశీ వనిత సమర్పించిన నృత్య నీరాజనం భక్తులను ఆసాంతం భక్తి పారవశ్యంలో ముంచెత్తింది. అమెరికాకు చెందిన అపూర్వ శ్రీవిద్య తన అద్భుతమైన కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. ఆమె చూపిన నృత్య విన్యాసం అపర దుర్గమ్మలా భక్తులను మైమరపించింది. విజయవాడలోని కంచి కామకోటి పీఠానికి చెందిన పలువురు కళాకారులు గాత్ర సంగీతాన్ని ఆలపిస్తూ దుర్గమ్మకు నీరాజనాలు పలికారు. కార్యక్రమం అనంతరం ఇఓ కెఎస్ రామారావు, స్థానాచార్యులు విష్ణుభొట్ల శివప్రసాద శర్మలు వారికి జ్ఞాపికలు అందించారు.

**భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లు పరిశీలించిన ఇఓ:** జనవరి 3 నుండి జరగబోయే భవానీ మాల దీక్ష విరమణల సందర్భంగా ఆలయంలో ఏర్పాట్లును ఇఓ కెఎస్ రామారావు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన పలు సూచనలు చేశారు. అధికారులు వాటిని నోట్ చేసుకుని త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయనున్నారు. కార్యక్రమంలో చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్య నిర్వహక ఇంజనీర్ లింగం రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.


అమెరికా కళాకారిణి నృత్యనీరాజనం వీక్షిస్తున్న భక్తజనం

# తిరుమల సమాచారం

### అంచనాలకు తగ్గని వెంకన్న హుండీ ఆదాయం !

## డిసెంబర్‌నెల కానుకల రాబడి రూ.116కోట్లు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని సంతృప్తికరంగా దర్శించుకుంటున్న భక్తుల సంఖ్యకు రెట్టింపుగా,స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. డిసెంబర్‌నెలలో తిరుమలకు చేరుకున్న భక్తులు మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించిన కానుకలు 116కోట్లు రూపాయలుగా నమోదైంది. 2023 వ సంవత్సరం ఆరంభం నుండి టిటిడి చరిత్రలో నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే నమోదుకాని హుండీ ఆదాయం గడచిన ఆరునెలలుగా అత్యధికంగా రెట్టింపవుతోంది. ఈ ఏడాది మార్చినెలనుంచి ఆగస్టు వరకు వడ్డీకాసులవెంకన్నకు చేకూరిన ఆదాయం వరుసగా పరిశీలిస్తే కోట్లాదిమంది హిందు భక్తులు దేశవిదేశాల్లో స్థిరపడి వున్నవాళ్ళంతా ఏడుకొండలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని, కులదైవాన్ని దర్శించుకోవడం అర్థమవు తుంది. వరుసగా 22వ నెల కూడా వందకోట్లు దాటడం విశేషం. 2023వ సంవత్సరంలో ఏడుకొండల స్వామిని 2.52కోట్ల మంది భక్తులు దర్శించుకున్నారు. ఈ భక్తులు తమ మొక్కుబడుల రూపంలో కానుకలుగా హుండీకి సమర్పించిన ఆదాయం 1,398 కోట్లుగా చేకూరింది. జులైనెలలో 129కోట్లు రూపాయలు ఆదాయం రాగా, నవంబర్‌లో అత్యల్పంగా 108కోట్లు రూపాయలు హుండీ ఆదాయం వచ్చింది. కాగా డిసెంబర్‌నెలలో 116కోట్లు రాబడితో వందకోట్లు మార్కు దాటింది. 2024-25 వార్షిక బడ్జెట్‌లోనూ ఒక్క హుండీద్వారానే ఆదాయం 1600కోట్లు రూపాయలు పైమాటే దాటే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు.

# నూతన ఆంగ్ల సంవత్సరాదికి శ్రీవారి ఆలయం ముస్తాబు

### వెంకన్న ఆశీస్సులకు విచ్చేసిన ప్రముఖులు

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్లసంవత్సరం 2024 కు స్వాగతం పలుకుతూ, కొన్నిగంటల్లో రానున్న నూతన సంవత్సరంలో అందరికీ అంతా శుభాలు కలగాలని ఆకాంక్షిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. ఇప్పటికే నూతన ఆంగ్ల సంవత్సరం జనవరి 1వతేదీ ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకునేందుకు భారీగా ప్రముఖులు తిరుమలకు చేరుకున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులతో బాటు తెలంగాణారాష్ట్ర గవర్నర్ తమిళిసై, పలువురు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు విచ్చేశారు. వీరందరికీ టిటిడి అధికారులు వసతి,దర్శనం సదుపాయాలు కల్పించారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో పెద్దసంఖ్యలో ప్రముఖులు ఆలయంలోనికి చేరుకోనున్నారు. కొన్నిగంటల్లో ప్రారంభమయ్యే నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా తిరుమలలో భారీగా ఏర్పాట్లుచేశారు. స్వాగత ఆర్చిలు,తోరణాలు, ఆలయంలోపల బంగారు వాకిలి, ధ్వజస్తంభం, వెండివాకిలి, మహద్వారం ప్రత్యేకంగా పలు రకాల సువాసనల కట్‌ఫ్లవర్స్‌తో సర్వాంగసుందరంగా అలంకరించారు. భక్తులను ఆకట్టుకునేలా ఈ ఏర్పాట్లు ఉన్నాయి.





## తిరుమలలో విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానంద సరస్వతి

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకు విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానంద సరస్వతి విచ్చేశారు. ఆదివారం సాయంత్రం తిరుమలలోని గోగర్భమ్ డ్యామ్ ప్రాంతంలో ఉన్న విశాఖ శారదమఠంకు చేరుకున్న స్వాత్మానందసరస్వతిని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి ,పండ్లను అందజేశారు. 2024 ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా స్వామివారు మఠంకు చేరుకుని భక్తులను ఆశీర్వదించనున్నారు.



## భక్తులకు మరింత మెరుగైన లడ్డూవితరణ

### తిరుమలలో ఎస్‌బిఐ ఐదు కౌంటర్లు

**తిరుమల,డిసెంబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తులకు లడ్డూప్రసాదాలను మరింత సాఫీగా విక్రయించేందుకు భారతీయ స్టేట్ బ్యాంకు ముందుకు వచ్చింది. ఇందు కోసం లడ్డూవితరణ శాలలో ఐదు కౌంటర్లను ఆదివారం టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డితో కలసి ఎస్‌బిఐ ఎండి శ్రీనివాసశెట్టి ప్రత్యేక పూజలు చేసి కౌంటర్లను ప్రారంభించారు. ఈ ఐదు కౌంటర్లద్వారా భక్తులకు మరింతగా లడ్డూప్రసాదాలను విక్రయించనున్నారు. తొలిలడ్డూలను ఎస్‌బిఐ ఎండి శ్రీనివాసశెట్టి కొనుగోలుచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, పోటు పేష్కార్ శ్రీనివాసులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



## నర్సరీలలో నూతన సంవత్సర వేడుకల సందడి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు ప్రపంచ వ్యాప్తంగా అనేక ఏర్పాట్లు చేస్తూ ఉంటారు. అయితే తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీ రైతులు ఈ స్వాగతి ఏర్పాట్లులో ప్రతీ ఏటా పై చేయి నిలుపుకుంటారు. ఈ ఏడాది యువ నర్సరీ రైతులు వినూత్న రీతిలో ఏర్పాటు చేసిన అద్భుత కూర్పులు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వేలాది స్వదేశీ, విదేశీ మొక్కలతో పదుల సంఖ్యలో కూలీలు గత వారం రోజులుగా శ్రమించి వీటిని తీర్చిదిద్దారు. కడియపులంక పుల్లా ఆంజనేయులుకు చెందిన శ్రీ సత్యదేవ నర్సరీలో అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా మొక్కలతో ఈ అయోధ్య రామాలయాన్ని, అదేవిధంగా పల్ల వెంకన్న నర్సరీలో అనేక రకాల మొక్కలతో నూతన సంవత్సరానికి శుభాకాంక్షలు తెలపడమే గాక అయోధ్య రామ మందిరం ప్రాధాన్యతను చాటి చెప్పే విధంగా ఈ కూర్పును ఆ నర్సరీ యువ రైతులు పల్ల వెంకటేష్, వినయ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అలాగే పుల్లా చంటియ్యకు చెందిన సత్యదేవ నర్సరీలో కూడా వేలాది మొక్కలతో రూపొందించిన ఈ నూతన సంవత్సర స్వాగత కూర్పు సందర్శకులను రా.. రమ్మని ఆహ్వానిస్తున్నాయి. అలాగే జాతీయ రహదారి పక్కనున్న పుల్లా చిన సత్యనారాయణ నర్సరీలో కూడా నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటు చేసిన కూర్పులు అద్భుతంగా ఉన్నాయి. మొత్తానికి ఈ 2024 సంవత్సరానికి స్వాగతం పలకడంలో కడియం నర్సరీ రైతులు తమ మార్కును ప్రదర్శించారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# స్త్రీ విద్యా వ్యవస్థాపకురాలు, దేశ మొదటి ఉపాధ్యాయురాలు

## 3న సావిత్రిబాయి పూలే జయంతి



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** సావిత్రి బాయి పూలే భారతీయ సంఘసంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే భార్య, కుల మత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రి బాయి పూలే జనవరి 3,1831 మహారాష్ట్రలోని సతారా జిల్లా నయాగావ్ అనే గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించింది. 1840లో తన 9వ సంవత్సరంలోనే 12సంవత్సరాలు ఉన్న జ్యోతిరావు పూలేను వివాహం చేసుకుంది. నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు. జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. అహ్మద్ నగర్‌లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 1848లో భర్త జ్యోతిరావుతో కలసి క్రింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి పాఠశాలను ప్రారంభించింది. ఈ పాఠశాల నడపడం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదు. దీంతో ఆమెపై వేధింపులకు, బౌతికదాడులకు పూనుకున్నారు. ఎవరైనా అడిగినపుడు ధైర్యంగా 'నా విధిని నేను నిర్వహిస్తున్నాను' అని చెప్పేది. పట్టు విడువక వారు సాగించిన విద్యా ఉద్యమానికి తక్కువ కాలంలోనే సహకారం గుర్తింపు లభించాయి. ఒక ముస్లిం వ్యక్తి తన ఇంటిని బడికి కేటాయించాడు. కొంతమంది పుస్తకాలు సేకరించారు. దీంతో 1851లో మరల పాఠశాల ప్రారంభించారు. బాలికల చదువుకోసం, విద్యాభివృద్ధి కోసం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేసింది. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లకు, బ్రాహ్మణవాద సంప్రదాయాలకు, ఆదిపత్య వర్గాలకు దిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించి మే 12, 1848న దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమతిప్పని దీశాలి ఆమె. కేవలం 4సంవత్సరాల కాలంలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యను అందించారు. 1848లో దేశంలోవిద్యా ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు. ఈనేపథ్యంలోనే 1849లో పూలే, సావిత్రిబాయి దంపతులను గృహ బహిష్కారానికి గురిచేశారు.

**సామాజిక విప్లవకారిణిగా మార్పు:** మానవహక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీల చైతన్యపరచడానికి 1852లో మహిళా సేవామండల్ అనే మహిళా సంఘాన్ని కూడా స్థాపించింది. మహిళా హక్కులే మానవహక్కులని తొలిసారిగా నినదించిన సావిత్రిబాయి పూలే అసత్యాలతో, అగ్రవర్ణ దురంహకారపు నిచ్చెన మెట్ల కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించడానికి 1873లో భర్త మహాత్మా పూలేతో కలసి ' సత్యశోధక్ సమాజ్' ను ప్రారంభించి బాల్యవివాహాలకు, మూడనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా మరియు వితంతువు పునర్వివాహాల కోసం అసమాన బ్రాహ్మనిజ వ్యవస్థకు వ్యతిరేఖంగా బలమైన ఉద్యమం నడిపారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అను భవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. క్షురకులను చైతన్య పరచి, వితంతువులకు శిరోముండపం చేయబోమంటూ క్షురకులచేత 1860లో సమ్మె చేయించారు. సత్యసోధక్ సమాజం ద్వారా వివాహాలు వంటి శుభకార్యాలను పురోహితులు లేకుండా వివాహాలు నిర్వహించే విధానాన్ని ప్రారంభించింది. 1873డిసెంబర్ 25న భార్యను కోల్పోయిన ఒక యువకునికి తన స్నేహితురాలి కుమార్తెతో సత్యశోధక్ సమాజ్ ఆధ్వర్యంలో వివాహం జరిపించారు. 1868 నుంచి సావిత్రిబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870, 1896లో దేశంలో తీవ్ర కరువు ఏర్పడినపుడు పూలే దంపతులు చేసి సేవలు అనన్య సామాన్యం. ఈ వాతావరణంలో సుమారు 2వేల మందిని అక్కున చేర్చుకున్నారు. తమ పాఠశాలల్లో విద్యార్థులను మద్యాహ్న భోజనం ప్రారంభించారు. సావిత్రిబాయి సంఘ సంస్కర్తగానే గాదు, రచయిత్రిగా కూడా వేగుచుక్కగా నిలిచారు. 1854లోనే అమె తన కవితా సంపుతి "కావ్యపూలే"ను ప్రచురించింది. మరో కవితా సంపుటి "పావన కాశీ సుభోద్ రత్నాకర్' ను 1891లో ప్రచురించింది. 1892లో ఆమె ఉపన్యాసాల్లో కొన్ని పుస్తక రూపంలో వచ్చాయి. 1890 నవంబర్ 28న జ్యోతిరావు పూలే మరణించడంతో దుఖఃసాగరంలో మునిగిపోయారు. ఇక్కడి నుంచే భర్తపూలే చితికి తానే స్వయంగా నిప్పుపెట్టి కొత్త సంప్రదాయానికి తెరతీసింది. 1896-97లో సంభవించిన తీవ్ర కరువు, ప్లేగువ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఈపరిస్థితుల్లో కరువు ప్రాంతాల్లో దళితులు పేదలకు జోలెపట్టి విరాళాలు సేకరించారు. ప్లేగువ్యాధి సోకిన పేదలకు దగ్గరుండి సేవలందించారు. ఈ పరిస్థితుల్లో రోజుకు 2వేలమందికి భోజనాలు పెట్టించింది. చివరికి ప్లేగువ్యాధికి గురై మార్చి 10, 1897లో మరణించింది. సావిత్రిబాయి జయంతిని భారతదేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నాము. 1997లో భారత ప్రభుత్వం సావిత్రిబాయి జ్ఞాపకార్థం తపాలా స్టాంపును విడుదలచేసింది. పూణే విశ్వవిద్యాలాయినికి సావిత్రిబాయి పేరు పెట్టారు.

## కొలికపూడి శ్రీనివాసరావుపై ఏపీ సీఐడీ కేసు నమోదు,నోటీసులు జారీ

**విజయవాడ,డిసెంబరు 31, ప్రభాతవార్తప్రతినిధి:** దర్శకుడు రామ్ గోపాల్ వర్మపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కొలికపూడి శ్రీనివాసరావుపై సీఐడీ కేసు నమోదు చేసింది. ఓ తెలుగు టీవీ న్యూస్ చానెల్ ప్రతినిధులతో పాటు సోషల్ మీడియాలో పోస్టు పెట్టిని మరో ఇద్దరిని నిందితులుగా చేర్చింది. ఐపీసీలోని 153(ఏ), 505(2), 506(2), రెడ్ విత్ 115, 109, 120(బి) సెక్షన్లు నమోదు చేసిన సీఐడీ అధికారులు కొలికపూడిని అరెస్టు చేసేందుకు హైదరాబాద్‌లో ఉంటున్న ఆయన ఇంటికి శనివారం వెళ్లారు. ఆ సమయానికి శ్రీనివాసరావు ఇంట్లో లేక పోవడంతో జనవరి 3న గుంటూరు సీఐడీ కార్యాలయంలో విచారణకు రావాలంటూ భార్య మాధవికి నోటీసు అందజేశారు. ప్రాణభయంతో ఆర్జీవీ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐడీ పోలీసులు తనకు చెప్పినట్లు మాధవి తెలిపారు. కొద్ది రోజుల క్రితం ఒక టీవీ చర్చలో పాల్గొన్న కొలికపూడి యాంకర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ రామ్‌గోపాల్ వర్మ తలనరికి తెస్తే కోటి రూపాయలు ఇస్తామంటూ వ్యాఖ్యానించారు. అలా మాట్లాడొద్దు. చట్ట ప్రకారమే వ్యాఖ్యలు చేయాలంటూ యాంకర్ వారించగా నాకు సమాజం కన్నా ఏదీ ముఖ్యంకాదు. ఐ రిపీట్ అంటూ మరో సారి అన్నారు. ఈ వ్యాఖ్యలపై దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మంగళగిరిలో డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు.

కొలికపూడితోపాటు చర్చ నిర్వహించిన టీవీ న్యూస్ యాంకర్, ఆ సంస్థ యజమాని, షేక్ ఫిరోజ్ అనే మరో వ్యక్తి కుట్ర చేశారంటూ అందులో పేర్కొన్నారు. ఈ కేసును ఏపీ సీఐడీ సీరియస్ తీసుకుంది.ఈ కేసులో కొలికపూడి శ్రీనివాసరావు నేరుగా హైకోర్టులో లొంగిపోవడం, బెయిల్‌కు అర్జి దాఖలుకు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

## పోలీసుల అదుపులో ఒంగోలు పిల్లలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 31 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పోలీసుల పరిధిలో ఒంగోలుకు చెందిన ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సిఐ వివరించారు. శ్రీకాళహస్తి ఆర్‌టిసి బస్టాండు సమీపంలో ఆటో స్టాండ్ సమీపంలో ఇద్దరు పిల్లలు ఉన్నారని ఆటో డ్రైవర్లు ఇద్దరిని తమకు అందించినట్లు సిఐ వివరించారు. ఆ పిల్లల పేర్లు వారు వివరించిన మేరకు రాణి,సాయి అని ఇద్దరు గుండ్లు కొట్టుకొని ఉన్నారని వారు ఎర్ర స్వెటర్, మరో బాబు బ్లూ స్వెటర్ ధరించి ఉన్నారని వారిది ఒంగోలు అని చెబుతున్నారని సిఐ వివరించారు. తల్లిదండ్రుల నుంచి తప్పిపోయినట్లు చిన్నారులు వివరించారు. అయితే టుటౌన్ పోలీసులు వాట్సాప్‌లో చిన్నారులు ఫోటోలు షేర్ చేయడంతో వారి కుటుంబసభ్యుల చెంతకు చిన్నారులను చేర్చినట్లు సిఐ మల్లిఖార్జున తెలిపారు.



## కొత్త యేడాదిలో ఫుల్‌జోష్‌తో టీమిండియా!



**ముంబయి:** మిశ్రమఫలితాలనుమూటగట్టుకున్న టీమిండియా కొత్తసంవత్సరంలో పూర్తి బిజీ షెడ్యూలుతోముందుకు పోతోంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో ఉన్న టీమిండియా అక్కడే కొత్త సంవత్సర వేడుకలు జరుపుకుంటుంది.ఆ మూడునుంచి రెండోటెస్టుతో ఈ ఏడాది ఆటను ప్రారంభిస్తుంది. తర్వాత అఫ్ఘనిస్థాన్‌తో సొంతగడ్డపై మూడు టి20ల సిరీస్ ఆడనుంది. తర్వాత డబ్ల్యుటీసీలో భాగంగా ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై టెస్టుసిరీస్ ఆడుతుంది. ఆ తర్వాత రెండునెలలపాటు ఐపిఎల్ జరుగుతుండగా క్యాష్‌రిచ్‌లీగ్‌ముగిసిన వెంటనే టి20 ప్రపంచకప్ మొదలవుతుంది. మెగా టోర్నీ అనంతరం శ్రీలంకపర్యటనకుటీమిండియా వెళ్లి అక్కడ మూడు వన్డేలు మూడు టి20లు ఆడుతుంది. తర్వాత డబ్ల్యుటీసిలోభాగంగా బంగ్లాదేశ్‌తో సొంతగడ్డపై రెండుటెస్టులసిరీస్ న్యూజిలాండ్‌తోమూడు టెస్టుల సిరీస్‌లో తలపడనుంది. కొత్త ఏడాదిచివరిలో ఆసీస్‌పర్యటనకువెళ్లనుంది.అక్కడ ఐదు టెస్టుల సిరీస్‌లో తలపడనుంది. మొత్తంగాచూస్తే టీమిండియా కొత్త ఏడాదిలో తన సిరీస్‌తో పూర్తిగా బిజీ అవుతుంది.

ఆట

## పేసర్ శార్దూల్‌కు గాయాలు

### రెండో టెస్టుకు డౌటే..!

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో రెండో టెస్టుకుముందు టీమిండియాకు షాక్ తగిలింది. పేసర్ శార్దూల్‌ఠాకూర్ గాయపడ్డాడు. రెండో టెస్టు సన్నద్ధత కోసం టీమిండియా తీవ్రంగా నెట్స్‌లో సాధనచేస్తోంది. ఈక్రమంలో నెట్స్‌లో బ్యాటింగ్‌ప్రాక్టీస్ చేస్తుండగా శార్దూల్‌ఠాకూర్ ఎడమ భుజానికి బంతి బలంగా తాకింది దీనితో శార్దూల్‌ఠాకూర్ అసౌకర్యానికి గురయ్యాడు. తర్వాత బౌలింగ్‌కూడా చేయలేదు. చేతికి పట్టీకట్టుకుని కనిపించాడు. దీనితో ఆతడు రెండో టెస్టులో ఆడటం సందేహంగానే ఉంది. తొలిటెస్టులో 24పరుగులుచేసి పర్వాలేదనిపించాడు. బౌలింగ్‌లోమాత్రం తేలిపోయాడు. 19 ఓవర్లలో 101 పరుగులు ఇచ్చుకున్నాడు. కేవలం ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లోనూ విఫలం అయ్యాడు. కేవలం రెండు పరుగులు మాత్రమేచేసి ఔట్ అయ్యాడు.



## దక్షిణాఫ్రికా బోర్డుపై నెటిజన్ల ఫైర్!

**కేప్‌టౌన్:** టీమిండియాను తొలి టెస్టులోమూడురోజుల్లోనే ఓడించిన సఫారీ తమను ఓడించడం అంత సులువేమీ కాదని సంకేతాలిచ్చినది. సెంచూరియన్‌వేదికగాజరిగిన టెస్టులో 32 పరుగులతేడాతో భారత్ ఓటమి చవిచూసింది. అయితే తర్వాత దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డు నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. దేశగౌరవం కంటే డబ్బుగురించి నీచమైన నిర్ణయాలు తీసుకున్నారంటూ దక్షిణాఫ్రికాబోర్డుపై నిప్పులు చెరుగుతున్నారు. న్యూజిలాండ్‌పర్యటనకుటెస్టు సెలక్టర్లు సఫారీ జట్టునుప్రకటించారు. ఫిబ్రవరి నాలుగునుంచి కివీస్‌తో రెండు టెస్టులసిరీస్ ఆడుతుంది. అయితే ఎంపికచేసిన 14 మంది జట్టులోసగానికిపైగా అన్‌క్యాప్‌డ్‌ప్లేయర్లే ఉన్నారు. కెప్టెన్‌గా ఉన్న నీల్‌బ్రాండ్‌కూడా అరంగేట్రంచేయని ఆటగాడే కావడం గమనార్హం. సెలక్టర్లు ఈనిర్ణయం తీసుకోడానికికారణం సౌతాఫ్రికా 20 లీగ్. ఈ లీగ్ జనవరి 10నుంచి ఫిబ్రవరి 10వరకూ జరుగుతుంది. ఈ లీగ్‌లోప్రధానప్లేయర్లను ఆడించాలనే లక్ష్యంతోకివీస్‌కు జూనియర్లను పంపనున్నది. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డుకుఎస్ఎ టి20 లీగ్‌భరోసా ఇచ్చింది. 2023లో జరిగిన తొలిసీజన్‌లో లాభాలు తెచ్చిపెట్టింది. దీనికితోడు ఎస్ఎ20కి సఫారిక్రికెట్‌బోర్డుకుమధ్య ఆటగాళ్లు తప్పక ఉండాలన్న ఒప్పందం ఉంది. అందువల్లనే ఇప్పుడు కివీస్ గడ్డపైకి యూత్‌ను పంపిస్తోంది. కాసులకోసం సఫారీక్రికెట్‌బోర్డు కక్కుర్తిపడుతోందంటూ ఇప్పుడు బోర్డుపై విమర్శలు గుప్పిస్తున్నారు.



## సన్‌రైజర్స్‌కు ముగ్గురు కెప్టెన్సీ చేసిన క్రికెటర్లు!



**చెన్నై:** ఐపిఎల్ మినీవేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణయాలపై మిశ్రమ స్పందన వస్తోంది. జట్టుసిఇఒ. కావ్యమారన్ వేలంలో మంచి నిర్ణయాలు తీసుకున్నారని కొందరు ప్రశంసిస్తే విదేశీప్లేయర్లపైనే ఎక్కువ ఫోకస్‌పెట్టారని కొందరు విమర్శిస్తున్నారు.అయితే కావ్య నిర్ణయాలు గొప్పవని చెప్పడానికి కొంత స్పష్టత కూడా ఉంది. టి20 జట్టుకు కెప్టెన్‌గా ఉన్న శ్రీలంక క్రికెటర్ వానిందు హసరంగను అక్కడిబోర్డు నియమించుకుంది. ఇటీవలి వేలంలో హసరంగను ఎస్ఆర్‌హెచ్ 1.50 కోట్లకే కొనుగోలుచేసింది. ఈ స్టార్ స్పిన్నర్‌కు వేలంలో భారీ డిమాండ్ ఉంటుందని అందరూ అంచనావేసారు. కానీ ఆరెంజ్ ఆర్మీ తక్కువధరకే సొంతంచేసుకుంది. శ్రీలంకలో హసరంగ కెప్టెన్‌గా ఎంపికకావడంతోసన్‌రైజర్స్ హైదరాబాద్‌జట్టులోకెప్టెన్సీ అనుభవం ఉన్న ప్లేయర్లసంఖ్య మూడుకు చేరింది. ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ మార్క్రమ్‌తోపాటు ప్యాట్‌కమిన్స్, హసరంగలున్నారు. ఇక వేలంలో కమిన్స్‌కోసం హైదరాబాద్ రూ.20.50 కోట్లుచెల్లించిన సంగతి తెలిసిందే. అంతభారీ ధరతో కొనుగోలుచేయడం ఆయన్ను కెప్టెన్‌చేయడానికేనని అందరూ భావించారు. ఇక ట్రావిస్‌హెడ్‌ను 6.80 కోట్లు, జైదేవ్ ఉనద్కత్ రూ.1.60 కోట్లు, హసరంగ 1.50 కోట్లు, జాతవేద్ సుబ్రహ్మణ్యన్ రూ.20 లక్షలు, ఆకాశ్‌సింగ్‌లను 20 లక్షలకు కొనుగోలుచేసింది.

## మెస్సీని వెనక్కి నెట్టేసిన కోహ్లీ!



**న్యూఢిల్లీ:** క్రికెట్ కింగ్ విరాట్‌కోహ్లీ ప్రతిష్టాత్మక ఫ్యాబి టీ అథ్లెట్ ఆఫ్‌ది ఇయర్ 2023 అవార్డు సాధించాడు. ఫ్యాబిటీ అనేదిప్రపంచంలోని అతిపెద్ద ఇన్‌స్టాగ్రామ్‌పేజీల్లో ఒకటి. 35 మిలియన్లమంది ఫాలోవర్లు ఉంటారు. ఈ అవార్డుకోసం హోరాహోరీగా సాగినపోరులో కోహ్లీ ఫుట్‌బాల్ లెజెండ్ లియోనల్‌మెస్సీని 78.22శాతం ఓటర్లతో ఓడించాడు. మెస్సీకి ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ ఉన్నప్పటికీ కోహ్లీ క్రేజ్‌ముందు ఆతడు నిలబడలేకపోయాడు. ప్రపంచం మొత్తంమెస్సీ మేనియా ఉనప్పటికీ క్రికెట్ అభిమానులు ఏకపక్షంగా కోహ్లీకి ఓట్లువేసి గెలిపించారు. ఈ అవార్డుకోసం కోహ్లీ మెస్సీతోపాటు నోవాక్ జకోవిచ్, పాట్‌కమిన్స్, లెబ్రాన్‌జేమ్స్, ఎర్లింగ్ హాలాండ్, క్రిస్టియానో రొనాల్డో, మాక్స్ వెర్స్టాపెన్, మైఖైల్ జోర్డాన్ తదితరులు పోటీపడ్డారు. 2023లో వివిధక్రీడల్లో మంచి ప్రతిభ చూపించిన ఆటగాళ్లమధ్య పోటీని నిర్వహించగా ఫైనల్‌రౌండ్‌లోకోహ్లీ, మెస్సీమధ్యనే పోరునడిచింది. కోహ్లీ ఏడాది పొడవునా పరుగులతో ర్యాలీతీసి ప్రపంచరికార్డులు బ్రేక్‌చేస్తేమెస్సీ ఏడాదిపొడవునా గోల్స్ వర్షం కురిపించడంతోపాటు తన జట్టుకు పలు అపురూపమైన విజయాలు తెచ్చాడు.

## శక్తిమంతమైన ఐపిఎల్ టీమ్‌గా సీఎస్కే!

**చెన్నై:** ఐపిఎల్ మినీ వేలం తర్వాత చెన్నై సూపర్‌కింగ్స్‌జట్టు మరింత శక్తివంతగా మారుతోంది. టీమ్ బలహీనతలపై ఫోకస్‌పెట్టి ఎలాంటి పొరపాట్లు లేకుండా తమకు కావాల్సిన ఆటగాళ్లను మాత్రమే కొనుగోలుచేసింది. 31.40 కోట్ల మనీపర్స్‌తో వేలానికి వచ్చిన సిఎస్కే ఎంతమాత్రం దబారాచేయకుండాప్రతి పైసా జట్టుమేలుకోసమే ఖర్చుచేసింది. కివీస్ స్టార్ బ్యాటర్లు రచన్‌రవీంద్రకు 1.8 కోట్లు, డారిల్‌మిచెల్‌కు 14 కోట్లుతోపాటు యువకెరటం సమీర్ రిజ్వీని 8.40 కోట్లభారీ ధరకు కొనుగోలుచేసింది. అంబటిరాయుడు, బెన్‌స్టోక్స్‌లేని లోటును భర్తీచేసింది. సురేశ్‌రైనా తరహాలో ఆడే సమీర్ రిజ్వీపై సిఎస్కే కోట్లు కుమ్మరించింది. పేస్ ఆల్‌రౌండర్‌ను నాలుగుకోట్లకే తిరిగిజట్టులోకి తీసుకుంది. ఓవర్సీస్‌పేసర్‌గా బంగ్లా బౌలర్



ముస్తాఫిజుర్‌రెహ్మాన్‌ను చెన్నై కొనుగోలుచేసింది. రెండుకోట్లకే సొంతంచేసుకుంది. యువవికెట్‌కీపర్ అవనీష్ అరవెల్లిని 20 లక్షల కనీసధరకు కొనుగోలుచేసింది. సిఎస్కే ఈసారి చాలా బలంగా తయారయిందనడానికి ఈకూర్పు ఒక ఉదాహరణ. ఓపెనర్లుగా రుతురాజ్, డెవాన్‌కాన్వేలువస్తే ఫస్ట్‌డౌన్‌లో డారిల్‌మిచెల్‌రచిన్‌రవీంద్రలో ఒకరు వస్తారు. నాలుగోస్థానంలో అజింక్యా రహానె, ఐదోస్థానంలో శివమ్ దూబె బ్యాటింగ్‌చేసానతరు. స్పిన్ ఆల్‌రౌండర్‌గా రవీంద్రజడేజా వికెట్‌కీపర్‌గా దోనీ బరిలోకి వస్తాడు.పేసర్లుగా మిచెల్ సాంట్నర్, దీపక్‌చాహర్, శార్దూల్‌ఠాకూర్, ముస్తాఫిజుర్‌రెహ్మాన్‌లు ఉంటారు.

## కొత్త యేడాదిలో అంతుచిక్కని రూపాయి !

**ముంబై, డిసెంబరు 31:** ఇండియన్ రూపాయి సుమారు పదేళ్లపాటు అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రజలను, పాలకులను ఇబ్బందులకు గురిచేస్తూ వచ్చింది. గ్లోబల్, దేశీయ పరిస్థితులు 2013లో రూపాయి పతనానికి దారితీశాయి. నాటి నుంచి ఇంచుమించు స్థిరంగా కొనసాగిన భారత కరెన్సీ,



ఈ సారి అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా తీవ్ర ఆటుపోట్లకు గురైంది. 2021 నుంచి దాదాపు 12శాతం నష్టపోయింది. అయితే 2023లో దాదాపు కన్సాలిడేషన్‌లో ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో భారత రూపాయి కొంతకాలంగా పతనమవుతూ వచ్చింది. డాలరు బలపడడం, ముడిచమురు ధరలు విపరీతంగా పెరగడం, విదేశీ పెట్టుబడులు వెనక్కి తరలిపోవడమే ఇందుకు ప్రధాన కారణాలుగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ 2023లో వడ్డీరేట్లను మొదట్లో కొంతమేర పెంచినా తదుపరి వడ్డీరేట్లను తగ్గించే అవకాశం ఉందని సానుకూలంగా స్పందించింది. భారత దిగుమతుల్లో అత్యధికం ముడిచమురే కావడంతో, పెరిగిన ధరల కారణంగా వాణిజ్యలోటు ఏర్పడింది. ఇన్వెస్టర్లు ఈక్విటీ, రుణాల రూపంలో ఉన్న విదేశీ ప్రైవేట్ పెట్టుబడులను డాలర్లలోకి మార్చుకోవడంతో రూపాయి విలువ పడిపోయింది. దాంతో తీవ్ర ఒత్తిడికి గురైంది. నవంబరు చివరి నుంచి డిసెంబర్ నెలలో మార్కెట్లు జీవితకాల గరిష్టాల్లోకి చేరుకోవడంతో తిరిగి ఎఫ్ఐఐలు మార్కెట్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. ఫలితంగా నెల రోజుల నుంచి రూపాయి కన్సాలిడేషన్‌లో ఉంది. రూపాయి పతనానికి ఈ యేడాదిలో కొంత విరామం లభిస్తుందన్నది ఆర్థిక నిపుణుల అంచనా. గతంలో మనకరెన్సీ పతనానికి దారితీసిన పరిస్థితుల తీవ్రత 2024లో అంతగా ఉండకపోవచ్చు. భారత్ తన చమురు అవసరాలకు సుమారు 85 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. నిజానికి ముడిచమురు వినియోగం దేశ ఆర్థికప్రగతికి చిహ్నం. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు ఇటీవల తగ్గుముఖం పట్టడం దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. మన చమురుదిగుమతులు దేశ మొత్తం దిగుమతుల్లో 30 శాతం వరకు ఉన్నాయి. భారత కరెంటు ఖాతాలో సింహభాగం సాఫ్ట్‌వేర్ ఎగుమతులు, ప్రైవేట్ బదలాయింపులదే. భవిష్యత్తులో ఈ రెండింటి వాటా ఇంకా పెరుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. దిగివస్తున్న ముడిచమురు ధరలతో వస్తువాణిజ్య లోటు తగ్గుముఖం పట్టడం, సాఫ్ట్‌వేర్, ప్రైవేట్ బదలాయింపులు పెరగడం, కరెంటు ఖాతా లోటును కొంతవరకు పరిష్కరించగలుగుతాయి. కొత్త యేడాదిలో ముఖ్యంగా ముడిచమురు వాణిజ్యలోటు తగ్గడం, కరెంటు ఖాతా లోటు సన్నగిల్లడం, విదేశీ పెట్టుబడుల రాక వంటి బలమైన ఆర్థిక పరిస్థితులు రూపాయిని బలోపేతం చేస్తాయని చెప్పవచ్చు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న మాంద్యం పరిస్థితులతో కొన్ని దేశాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ యేడాదిలో మాంద్యం మరింత తీవ్రంగా మారవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2023లో ప్రపంచ వృద్ధిరేటు 3శాతం. 2024లో ఇది 2.9 శాతానికి పడిపోతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) గతంలో వెల్లడించింది. ఈ లోగా డాలరు సాధారణంగానే బలపడుతుంది. 2001 మాంద్యం సమయంలో డాలరు సూచి ఆ యేడాది జనవరిలో 108గా ఉండగా, జులై నాటికి 121కు పెరిగి, ఆ తర్వాత తగ్గింది. అలాగే 2008-09 మాంద్యం కాలంలో డాలరు సూచి 71 నుంచి 89కు ఎగబాకి ఆ తర్వాత కిందికి వచ్చింది.

## విదేశీ ప్రయాణాలకు క్రెడిట్ కార్డులే బెటర్!

**ముంబై, డిసెంబరు 31:** తరచుగా విదేశాలకు వెళ్లే వ్యక్తుల అధిక ఖర్చును తగ్గించడానికి డెబిట్ కార్డు లేదా క్రెడిట్ కార్డును ఉపయోగించాలా అని అనుమానపడతారు. అధికంగా ఖర్చు చేయకుండా ఉండేందుకు డెబిట్‌కార్డుని ఉపయోగించడం సరైనదా? లేక క్రెడిట్ కార్డుని ఉపయోగించాలా? టాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (టిసిఎస్)ను నివారించడంలో క్రెడిట్ కార్డు సహాయపడుతుంది. మీరు విదేశాలలో డెబిట్ లేదా క్రెడిట్‌కార్డుని ఉపయోగించినప్పుడు మీకు ఎలాంటి ఛార్జీలు విధిస్తారు అనే ప్రశ్న కూడా తలెత్తుతుంది. విదేశాలకు ట్రిప్ ప్లాన్ చేస్తున్నప్పుడు ఇలాంటి ప్రశ్నలు మీ మదిలో మెదులుతాయి. గుర్తుంచుకోవాల్సిన మొదటి విషయం ఏమిటంటే, డెబిట్ కార్డుతో ఖర్చు చేయడం అంటే మీ బ్యాంకు ఖాతా నుంచి డబ్బు వెంటనే డెబిట్ అవుతుంది. మీరు విదేశాల్లో చేసే ఖర్చులకు చెక్ పెట్టాలనుకుంటే, డెబిట్ కార్డు సరైన ఎంపిక. మరోవైపు మీ అంతర్జాతీయ ప్రయాణాల సమయంలో మీ చేతిలో తక్కువ నగదు లేదా మీ ఖాతాలో నిధులు తక్కువగా ఉన్నప్పుడు క్రెడిట్ కార్డు చాలా సహాయపడుతుంది. దీనితో పాటు క్రెడిట్ కార్డు 45 నుంచి 50 రోజుల వడ్డీ రహిత వ్యవధిని అందిస్తుంది. దీని వల్ల మీరు బిల్లును తర్వాత చెల్లించవచ్చు. అదేవిధంగా డెబిట్ కార్డు ద్వారా ఎటిఎంల నుంచి డబ్బు విత్‌డ్రా చేస్తే ఫ్లాట్ విత్‌డ్రా ఫీజు పడుతుంది. ఇది సాధారణంగా క్రెడిట్ కార్డులపై వసూలు చేసే నగదు ఉపసంహరణ రుసుము కంటే చాలా తక్కువ. ప్రతి లావాదేవీలపై సాధారణంగా 125 నుంచి 150 రూపాయల ఫ్లాట్ ఉపసంహరణ ఫీజును విధిస్తారు. అందువల్ల మీకు వెంటనే నగదు అవసరమైతే ఫీజులు ఎలా ఉంటాయో అర్థమైంది కదా. మీ బ్యాంకు ఖాతాలో నిధులు ఉంటే, మీరు ఎటిఎంల నుంచి ఉపసంహరణ కోసం డెబిట్ కార్డుని ఉపయోగించాలి. నగదు ఉపసంహరణ కోసం క్రెడిట్ కార్డుని ఉపయోగంచడం మానుకుంటేనే మంచిది. టిసిఎస్ పరంగా, అక్టోబరు 2023 నుంచి కొత్త నియమం అమల్లోకి వచ్చింది. వ్యక్తిగతంగా ఎవరైనా ఒక ఆర్థిక సంవత్సరంలో 7 లక్షల రూపాయల కంటే ఎక్కువ ఖర్చు చేస్తే టిసిఎస్ చెల్లించాలి. ఒకే ఆర్థిక సంవత్సరంలో డెబిట్ కార్డుని ఉపయోగించి 7 లక్షల రూపాయల వరకు ఖర్చు చేస్తే మాత్రం టిసిఎస్‌ను విధించరు. దీంతో పాటు అంతర్జాతీయ క్రెడిట్ కార్డులపై టిసిఎస్ లేదు. ఇది లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్(ఎల్ఆర్ఎస్)కు వెలుపల ఉంటుంది. విదేశాల్లో ఖర్చు చేస్తున్నప్పుడు, మీ డెబిట్ లేదా క్రెడిట్ కార్డుకు అదనపు ఛార్జీలను లెక్కించి, చెక్ చేయండి. ఆ తర్వాత మాత్రమే మీరు మీ కార్డుని ఉపయోగించాలో, లేదో నిర్ణయించుకోవాలి.

## వాణిజ్యం

## కొత్త యేడాదిలో ఓవర్ ట్రేడింగ్ వద్దేవద్దు: ఎన్ఎస్ఇ సిఇఒ

**ముంబై, డిసెంబరు 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు 2023 చివర్లో భారీ ర్యాలీతో తమ ప్రయాణాన్ని ముగించాయి. ఈ క్రమంలో సెన్సెక్స్, నిఫ్టీలు తమ జీవితకాల గరిష్టాలకు చేరుకున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే అనేక మంది ఇన్వెస్టర్లలో ఆందోళనలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఉన్న పెట్టుబడులను కొనసాగించాలా లేక లాభాలు స్వీకరించాలా అనే డైలామాలో చాలా మంది ఉన్నారు. మరోపక్క ఇలాంటి పరిస్థితులో ట్రేడింగ్ చేయాలా వద్దా అనే సంకోచంలో మరికొందరు ఇన్వెస్టర్లు సతమతమవుతున్నారు. కొత్త యేడాదిని పురస్కరించుకుని ఎన్ఎస్ఇ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ఆశిష్‌కుమార్ చౌహాన్ దేశీయ ఇన్వెస్టర్లకు కీలక సూచన చేశారు. స్టాక్ మార్కెట్ దీర్ఘకాలిక సంపద సృష్టి కోసం ఉద్దేశించబడిందని గుర్తు చేశారు. ప్రమాదకరమైన ట్రేడ్‌లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఇందులో భాగంగా పెట్టుబడి దారులు ఓవర్ ట్రేడింగ్, డెరివేటివ్ ట్రేడింగ్‌లకు దూరంగా ఉండాలని చౌహాన్ సూచించారు. నూతన యేడాదిలో ఎన్ఎస్ఇలో ఇన్వెస్టర్లను వివేకం, శ్రద్ధతో ఆర్థిక వృద్ధికి సంబంధించిన ప్రయాణాన్ని ప్రారంభించమని ప్రోత్సహిస్తుందన్నారు. అధికలాభాల కోసం చేసే ప్రయత్నాల్లో గుర్తింపు లేని మధ్యవర్తుల మాయలో పడొద్దని ఆశిష్ హెచ్చరించారు. అలాగే క్రమబద్ధీకరించబడిన ఆర్థిక ఉత్పత్తుల్లో మాత్రమే పెట్టుబడులుపెట్టాలని ఆయన సూచించారు. దీర్ఘకాలిక పెట్టుబడులు సాధారణంగా గత అనుభవాల ఆధారంగా మెరుగైన ఫలితాలను ఇస్తాయని, భారత దేశ వృద్ధి కథనంలో నిబద్ధతతో భాగస్వాములు కావడానికి పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తారని చౌహాన్ అన్నారు.



## ఈ వారం మార్కెట్ తీరుతెన్నులు

**ముంబై, డిసెంబరు 31:** మార్కెట్ ఆల్‌టైమ్ హైకి చేరింది. దాంతో కొత్తగా మార్కెట్లోకి వచ్చిన ఇన్వెస్టర్లు కొంత ఆందోళన చెందుతారు. కానీ చాలా కాలంగా మార్కెట్‌లో ఉంటున్నవారు అంతగా కంగారుపడి ఇక్కడి నుంచి మార్కెట్ తగ్గుతుందే మోనని స్టాక్‌లను విక్రయించే ప్రయత్నం చేయరు. అయితే నిజంగా మార్కెట్ ఇంతలా పెరిగినప్పుడు కొంత కరెక్షన్ రావొచ్చు. కానీ గతంలో లాగా చాలా తగ్గిపోతుందనే సంకేతాలు మాత్రం ప్రస్తుతానికిలేవు. నిజంగా మార్కెట్లు తగ్గుతాయనే లాజిక్ ఉంటే కొనుగోలు, విక్రయంపై నిర్ణయం తీసుకోవాలి. కానీ ఎలాంటి అవగాహన లేకుండా, సరైన కారణం లేకుండా మార్కెట్‌లో పొజిషన్ తీసుకోవడంతో నష్టపోవాల్సి ఉంటుంది. ఈ యేడాది మార్కెట్లు భారీగా పెరిగాయి. నిఫ్టీ దాదాపు 18శాతం పుంజుకుందని నిపుణులు చెబుతున్నారు. కానీ 2024లో మార్కెట్లు కొంత కన్సాలిడేషన్‌లో ఉండే అవకాశం ఉందని సమాచారం. అయితే గత కొన్నేళ్లుగా జనవరిలో మార్కెట్లు నష్టాల్లోనే ఉన్నాయి. ఈ సారి నష్టాల్లో కాకుండా లాభాల్లోకి మారుతాయనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. అంతర్జాతీయంగా మార్కెట్‌లో తీవ్ర అనిశ్చితులు లేకపోవడం, దేశీయ మార్కెట్‌లో సానుకూలత వంటి అంశాలు ఇందుకు దోహదం చేస్తాయని తెలుస్తోంది. ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు కీలక వడ్డీరేట్లు తగ్గిస్తుందనే సంకేతాలు ప్రధానంగా ఐటి కంపెనీలకు బలం చేకూర్చాయి. దాంతో ఐటి స్టాక్‌ల్లో భారీగా ర్యాలీ కనిపిస్తోంది. ఇది మరిన్ని రోజులు కొనసాగే అవకాశంఉంది. అయితే క్రితం త్రైమాసికంతో పోలిస్తే ఈసారి కూడా కొన్ని దిగ్గజ ఐటి కంపెనీలు ఊహించినఫలితాలు ప్రకటించకపోవచ్చు. దాంతో కంగారుపడి మంచి కంపెనీ స్టాక్‌లు అమ్మేయకుండా పడిన ప్రతిసారి ఎస్ఐపి విధానంలో కొంతమేర కొనుగోలు చేయాలి. కంపెనీలు ఐపిఒల ద్వారా నిధుల సమీకరణకు సిద్ధమవుతున్న తరుణంలో మార్కెట్ వర్గాలు పబ్లిక్ ఇష్యూలపై కన్నేయొచ్చు. ఆర్థిక అగ్రరాజ్యాలు అమెరికా, చైనాలు వెల్లడించే స్థూల ఆర్థిక గణాంకాలు ఈక్విటీ మార్కెట్ల దిశను ప్రభావితం చేసే వీలుంది. వీటితో పాటు సాధారణ అంశాలైన క్రూడాయిల్ ధరలు, రూపాయి కదలికలపై మార్కెట్ వర్గాలు దృష్టిసారించవచ్చు. అధిక వాల్యుయేషన్లు, ఎల్‌నినో ఆందోళనలు, ప్రపంచ ఆర్థిక మందగమనం పరిణామాల నేపథ్యంలో స్వల్పకాలం పాటు స్టాక్ సూచీలు రికార్డు స్థాయిల వద్ద స్థిరీకరణకు లోనవచ్చు.



## యేడాదంతా వణికిపోయిన ఉద్యోగులు..

**ముంబై, డిసెంబరు 31:** గత రెండేళ్లుగా ఐటితో పాటు వివిధ రంగాలను కుదిపేస్తున్న పేరు లేఆఫ్స్. ఏ రోజు, ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఓ పక్కన పూర్తిస్థాయిలో నైపుణ్యాలు లేక ఉద్యోగార్థులు, మరోపక్క ఖర్చులు తగ్గించుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్న కంపెనీల మధ్య పోటీ ఏర్పడింది. అంతర్జాతీయంగా అలుముకున్న ఆర్థిక అనిశ్చితికి ఉత్పాదక ఏఐ కూడా తోడు కావడంతో జాబ్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడింది. సెలవుల సీజన్, కొత్త యేడాది తేడా లేకుండా ఆయా కంపెనీలు తమ సిబ్బందికి ఉద్వాసన పలుకుతున్నాయి. కాగా గత రెండేళ్లలో ఉద్యోగాలు కోల్పోయిన వారి సంఖ్య ఎంతో తెలిస్తే ఆశ్చర్యపోవడం ఖాయం. ప్రపంచవ్యాప్తంగా స్టార్టప్‌లతో సహా టెక్ కంపెనీలు గత రెండేళ్లలో 4 లక్షల 25వేల కంటే ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించాయి. ఇక దేశంలో 36వేల కంటే ఎక్కువమందిపై కంపెనీలు వేటువేశాయి. అయితే అవి ఇక్కడితో ఆగలేదు. ఈ యేడాది 1,178 కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా 2,60,771 మంది సిబ్బందిని తొలగించినట్లు నివేదిక వెల్లడించింది. టెక్ సెక్టార్ ఉద్యోగాల కోతలను ట్రాక్ చేసే ఈ వెబ్‌సైట్ డేటా ప్రకారం 2022లో 1,061 టెక్ కంపెనీలు 1,64,769 మంది సిబ్బందిని ఇంటికి పంపించాయి. అంటే గత రెండేళ్లలో దాదాపు రోజుకి 582 మంది, గంటకు 24 మంది కొలువు కోల్పోయారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.